*Issued on 29-10-60*

**Volume. IV**

**No. 1**

7th March, 1960
(Monday)

17th Phalguna 1881 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Announcement re: Election of a member on the Zonal Railway Users' Consultative Committee of the Central Railway ... | 1 |
| Paper laid on the Table of the House: Annual Financial Statement for 1960-61 and Supplementary Financial Statement for 1959-60 of the Andhra Pradesh State Electricity Board ... | 1–2 |
| Privilege Motions—Presentation of Reports ... | 2–4 |
| Budget for the year 1960–61–Voting of Demands for Grants<br>Demand No. I — Land Revenue—Rs. 3,29,69,000<br>Demand No. XII — District Administration and Miscellaneous —Rs. 4,16,33,000<br>Demand No. XXXVII — Compensation to Zamindars —Rs. 1,29,86,000<br>— Passed ... | 4–74 |
| Business of the House ... | 75 |
| Budget for the year 1960-61—Voting of Demands for grants<br>Demand No. IV — Forest Department—Rs. 1,22,56,600<br>Demand No. XXI — Fisheries—Rs. 35,90,900<br>Demand No. XXII — Animal Husbandry —Rs. 1,43,30,000<br>Demand No. XXXVIII — Capital Outlay on Forests —Rs. 12,06,000<br>—Discussion not concluded ... | 75–108 |

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II–Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT

---

*Forty-eighth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 7th March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

### QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### ANNOUNCEMENT

*Re: Election of a member on the Zonal Railway Users' Consultative Committee of the Central Railway*

మిస్టర్ స్పీకర్ : సెంట్రల్ రైల్వే జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా ఎన్నుకోబడానికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు వేసారు. వారిలో శ్రీ డి. కె. సత్యనారాయణరెడ్డి విత్‌డ్రా చేసుకుంటున్నారు.

Sri K. Satyanarayana is duly elected to be a member on the Zonal Railway Users' Consultative Committee of the Central Railway.

### PAPER LAID ON THE TABLE OF THE HOUSE

*Annual Financial Statement for 1960-61 and Supplementary Financial Statement for 1959-60 of the Andhra Pradesh State Electricity Board.*

**The Minister for Planning (Sri P. Ranga Reddy)* (Deputizing for the Minister for Public Works): Sir, I lay on the Table under sub-section (3) of Section 61 of the Electricity (Supply) Act, 1948 (Central Act No. 54 of 1948), a copy of the Annual Financial Statement for 1960-61 and Supplementary Financial Statement for 1959-60 of the Andhra Pradesh State Electricity Board.

*Mr. Speaker:* Paper laid on the Table.

## PRIVILEGE MOTIONS

### *Presentation of Report*

**Sri S. V. K. Krishnavatharam (Tadepalligudem General):*

Sir, I move that the Third Report of the Committee of Privileges (Vani Ramana Rao case) may be taken into consideration.

I move, Sir, that the 4th Report of the Committee of Privileges (the S. V. K. Prasad and G. Gopalareddi case) may be taken into consideration.

I move, Sir, that the 5th Report of the Committee of Privileges (The Deccan Chronicle case) may be taken into consideration.

*Mr. Speaker:* Motions moved.

మొట్టమొదట శ్రీమతి వాణీరమణరావుగారి కేసుతో సాక్ష్యము లేదని కొట్టేశారు. సభవారు ఏమి చెబుతారు ? ఒప్పుకోవచ్చు ననుకుంటా.

*శ్రీ జి. యెల్లమందారెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, తమరు ఆ మూడింటిని కలిపి వాయిదా వేయండని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ; సాక్ష్యమే లేనిది ఎందుకు వేయడం ?

*శ్రీ టి. వి. రాఘవులు (కొవ్వూరు - రిజర్వుడు) : అధ్యక్షా, ఈ రిపోర్టును చదివాను. కలెక్టరుగారి, సబ్ కలెక్టరుగారి statements జాగ్రత్తగా చదివాను. అవి evasive గా ఉన్నాయని రిపోర్టు వ్రాశారు. ఆఫీసర్సు అట్లా మాట్లాడడం బాగులేదు. Madcap అనేది వాడారా లేదా అనేది, తరువాత "peon అయినా సరే statement యిస్తే నువ్వు తీసుకొని publish చేస్తావా irresponsible గా" అని ఆయనను అడగడంలో కొంత excited గా మాట లాడారని కొందరు, angry mood లో ఉన్నారని కొందరు—ఇవన్నీ చూస్తే అనలేదు అన్నదానికి conclusion మనం positive గా చేయలేకపోయినా జరిగిందని అనుకోడానికి వీలుంది. అది మాత్రం feel అయినానని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఏది ఎట్లా ఉన్నా ఋజువుకానడం వేరు, సందేహం ఉండడం వేరు. రుజువు కాలేదు ; సందేహం ఉండవచ్చు, తప్పుచేశారని. అదంతా పెద్ద ప్రశ్న కాదు, రుజువు కాలేదనే తీర్మానానికి వచ్చారు. వేరే చెప్పుకో తగిన సాక్ష్యం ఏమీ లేదు. లేనప్పుడు ఆ తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నారని నేను భావిస్తున్నాను.

The question is :

That the Third Report of the Privileges Committee (The Vani Ramana Rao's case) be adopted.

The motion was adopted.

Privilege motion is dropped in this case.

మిస్టర్ స్పీకర్ : రెండవదాంట్లో అసలువారే వచ్చి మాకెందుకులే అన్నట్లు ఉంటే అది కూడా drop చేశారు.

The question is :

That the Fourth Report of the Committee of Privileges (The S. V. K. Prasad and G. Gopala Reddi case) be adopted :

The motion is adopted.

Privilege motion is dropped in this case.

*శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్ (తణుకు): ఒకసారి Privilege Motionను move చేయడం మళ్ళా మాకెందుకు అని కాదనడం సభకు గౌరవంకాదు. సభ్యులు move చేసి ఊరుకోడం సబబుకాదు. మళ్ళా ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : దానికేం చేస్తాం ? Circumstances ని బట్టి అది legal అవునా, కాదా అని చూసి పంపిస్తాం. తరువాత విచారణ జరుగుతుంది.

*శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్) : అధ్యక్షా, ఎవరిమీద నైతే చార్జి పెట్టినామో వారి జవాబులు చూసుకున్న తరువాత ఉపసంహరించుకోవలసినదిగా Privileges Committee చెప్పడంవల్ల ఉపసంహరించుకోవడం జరిగింది. కాని గాలికి petition యివ్వడం ఉపసంహరించుకోవడం జరగలేదని గౌరవసభ్యులు అర్థంచేసుకోవలెనని చెబుతున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : దాంట్లో వారు మమ్ములను obstruct చేశారంటే మేము obstruction చేయలేదని వారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : అదంతా ఇప్పుడు అక్కరలేదు. Circumstances ను బట్టి ఉంటుందని చెప్పాను. అయిపోయింది. మూడవ రిపోర్టు విషయంలో ఒక సవరణ వచ్చింది.

'and that the Editor of the Deccan Chronicle may be called upon to express unconditional regret for having published the statement in question and that if he does not express such regret, he may be brought before the House and admonished.'

దీనివిషయంలో గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులుకూడా ఉండాలి ఎందుకంటే దీనిలో question of law ఉంది. స్పీకరుగారు తన నియోజకవర్గమునకు ఏమి సంబంధం పెట్టుకోవాలి. స్పీకరు తన నియోజకవర్గమునకు పోయినప్పుడు వట్టి మెంబరుగా వెళ్ళినట్లా? వట్టి మెంబరుగా అయితే Deccan Chronicle వ్రాసినదానిలో ఏమీలేదు. మామూలుగా అన్నారు. "Speaker as Speaker" గా ఉంటే వారు వ్రాసినది తప్పు. శ్రీ సుందరయ్యగారు దానిని వాయిదా వేస్తే discuss చేస్తాం అన్నారు. Leader of the House కూడా ఉంటారు. Leader of the House, Leader of the Opposition ఉండి దీనివిషయమై constitutional position తేల్చుకోవాలి. వాళ్ళమీద ప్రత్యేకంగా చర్చ తీసుకుందామని కాదు. Constitutional position మీద తేల్చుకోవాలి. శ్రీ సుందరయ్యగారు వచ్చినతరువాత 17 వ తారీఖుతరువాత చర్చ కావాలన్నారు.

కుటీర లఘుపరిశ్రమల శాఖామంత్రి (శ్రీ కె. లక్ష్మణబాపూజీ): 22 వ తేదీన బాగుంటుంది.

*Mr. Speaker:* We shall take up the last report for consideration after the question hour on 22-3-1960. Now, Hon. the Deputy Chief Minister will reply.

## BUDGET FOR THE YEAR 1960-61
## VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. I—Land Revenue Rs. 3,29,69,000*

### *DEMAND No. XII—District Administration and Miscellaneous Rs. 4,16,33,000*

### *DEMAND No. XXXVII—Compensation to Zamindars Rs. 1,29,86,000*

ఉపముఖ్యమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి): అధ్యక్షా, అనంతపురం జిల్లాలో అనావృష్టి గురించి యీ దిగువ రిపోర్టును చదువుతున్నాను. గత రెండు ఫసలీల నుంచి అనావృష్టివలన అనంతపురములో పంటలు దెబ్బతిన్నవి. 1367 ఫసలీలో 386 గ్రామాలకు నష్టం సంభవించినది. 1368 వ ఫసలీలో 520 గ్రామాలు నష్టించినవి. ఈ ఫసలీ అనగా 1369 ఫసలీలో 684 గ్రామాలు దెబ్బతిన్నవి. వాటి వివరములు ఇవి :

| | | | | |
|---|---|---|---|---|
| అనంతపురములో | 1367 వ | ఫసలీలో | 6 | గ్రామాలు |
| | 1368 వ | ,, | 108 | ,, |
| | 1369 వ | ,, | 108 | ,, |
| తాడిపత్రి | 1367 వ | ,, | 48 | ,, |
| | 1368 వ | ,, | | ఏమీలేదు |
| | 1369 వ | ,, | 52 | గ్రామాలు |
| గుత్తి | 1367 వ | ,, | | లేవు |
| | 1368 వ | ,, | 86 | గ్రామాలు |
| | 1369 వ | ,, | 67 | ,, |
| ఉరవకొండ | 1367 వ | ,, | 26 | ,, |
| | 1368 వ | ,, | 47 | ,, |
| | 1369 వ | ,, | 42 | ,, |
| ధర్మవరం | 1367 వ | ,, | 57 | ,, |
| | 1368 వ | ,, | 60 | ,, |
| | 1369 వ | ,, | 60 | ,, |
| కళ్యాణదుర్గం | 1367 వ | ,, | 67 | ,, |
| | 1368 వ | ,, | 66 | ,, |
| | 1369 వ | ,, | 70 | ,, |
| రాయదుర్గం | 1367 వ | ,, | 11 | ,, |
| | 1368 వ | ,, | 68 | ,, |
| | 1369 వ | ,, | 81 | ,, |
| పెనుగొండ | 1367 వ | ,, | 78 | ,, |
| | 1368 వ | ,, | 59 | ,, |
| | 1369 వ | ,, | 93 | ,, |
| హిందూపురం | 1367 వ | ,, | | ఏమీలేదు |
| | 1368 వ | ,, | | ఏమీలేదు |
| | 1369 వ | ,, | 72 | గ్రామాలు |
| మడకశిర | 1367 వ | ,, | | ఏమీలేదు |
| | 1368 వ | ,, | 26 | గ్రామాలు |
| | 1369 వ | ,, | 39 | ,, |

శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్ : ఆ వివరాలు ఏమిటో ఏ సందర్భములో చెబుతున్నారో సరిగ్గా తెలియడంలేదు.

మిస్టర్ స్పీకర్ : రివిన్యూ డిమాండుమీద ఇదివరకు జరిగిన యావత్తు చర్చకు గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రిగారు జవాబు చెబుతున్నారు. అందువల్ల ఆ సందర్భములోనని తెలుసుకోవలెను.

శ్రీ కె. వి. రంగారెడ్డి: పంట నష్టపడిన గ్రామాలలో జనవరి, ఫిబ్రవరి కిస్తీలు నిలుపుదల చేసినట్లు కలెక్టర్లవద్దనుంచి రిపోర్టు వచ్చింది. జిల్లా కలెక్టరువారు ఈ క్రింది కనుపరచబడిన సహాయములు మంజూరుచేయమని proposals పంపారు. 6 అణాల పంటవరకు శిస్తు మాఫీచేయమని, వాణిజ్య పంటలపైన అధికపన్నులు మాఫీ చేయమని, land revenue, తక్కావీ ఋణాలు ఒక సంవత్సరము కాలం నిలుపుదల చేయమని proposals పంపారు. అవి ప్రభుత్వము యొక్క పరిశీలనలో వున్నవి. త్వరలోనే ఉత్తర్వులు పంపబడును. పంటలు దెబ్బతిన్న గ్రామాలలో కరువు పనులు ఏర్పాటుచేసే పరిస్థితులు ఏర్పడలేదని జిల్లా కలెక్టరువారు సిఫార్సుచేశారు. పోయిన సంవత్సరము ఉరవకొండ, రాయదుర్గము, కల్యాణ దుర్గము తాలూకాలలో 6 రోడ్ల పనులు sanction కాబడినవి. ఆ పనులు ఇప్పటికి జరుగుతున్నవి. పైగా ఈ ప్రాంతాల్లో ఇతర పనులు కూడ జరుగు చున్నవి. కాంటూరు బండింగు పనులు, భైరవానితిప్ప, పెన్నార్ ప్రాజక్టు పనులు, పెద్దతరహా, చిన్నతరహా పనులు, ఇరిగేషన్ పనులు, జిల్లా బోర్డు రోడ్ల పనులు, Local Development Works మొదలైనవన్నీ ఇప్పుడు జరుగు చున్నవి. కొత్తపనులు మంజూరుచేయవలసిన అవసరములేదని జిల్లా కలెక్టరు వారు రిపోర్టు చేసివున్నారు.

శ్రీ జి. ఎలమందారెడ్డి : అధ్యక్షా, మేము అనేక విషయాలను గూర్చి మాట్లాడాము. బంజరు భూముల విషయంలోను, వాటి G. O. ల విషయము లోను మంత్రిగారేమీ సెలవివ్వలేదు.

మిస్టర్ స్పీకర్ : సభ్యులు చెప్పిన విషయాలపైన ఇంకేమైనా చెపుతారా? ఇంకా అనేక విషయాలనుగూర్చి చెప్పినట్లు సభ్యులు అంటున్నారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి: ఇది అనావృష్టివల్ల దెబ్బతిన్న ప్రాంతాల స్టేటు మెంటు. రెవెన్యూ డిమాండుకు సమాధానము చెప్పవలసియున్నది.

మిస్టర్ స్పీకర్ : '74' ను ఇవాళకు post చేసినమాట నిజమే. పిలవ లేదు. పిలిచాను అనుకొని మంత్రిగారు జవాబు చెప్పారు. రేపటికి వాయిదా వేస్తాను. సభ్యుల attention ను draw చేస్తాను. సభ్యులు 2, 3 నిమిషాలు చెప్పడము, తరువాత మంత్రిగారు సమాధానము చెప్పడము జరుగుతుంది. రేపటికి వాయిదా వేశాము. ఇప్పుడు యావత్తు డిమాండుమీద జవాబు చెపుతారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి : అధ్యక్షా, మొత్తము రెవెన్యూడిమాండుమీద ఇరవై అయిదుగురు సభ్యులు ఉపన్యాసము చేశారు వారు అనేక విషయాల పైన సలహాలిచ్చారు కొన్ని ఆక్షేపణలుకూడ చేసివున్నారు. వాటన్నింటికి ప్రత్యుత్తరము మనవి చేస్తున్నాను. రు. 12 కోట్ల వరకు లాండు రెవెన్యూ పెంచారనియు, అది చాల ఎక్కువ అయినదనియు మొట్టమొదట అన్నారు. పన్నులు వేసే ప్రభుత్వ మయినదని ఆక్షేపించారు గౌరవసభ్యులు ఎలమందా రెడ్డిగారు. లాండు రెవెన్యూను హెచ్చించకుండా వుంటే వారు కోరిన పనులు ఏవిధముగా అవుతవో నా కర్థము కావడములేదు. మన రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే, ప్రజలకు సౌకర్యములు కలగాలంటే దానికి ఆదాయ మెక్కువ అవసరము కనుక లాండురెవెన్యూ, తదితర టాక్సులు వేయడము తప్పనిసరిగా ఉంటుంది. ఏ సందర్భములో ఏ టాక్సు వేసినప్పటికి అందరి అనుమతితోనే ఆ చట్టాలు చేయబడ్డవి. ఆ చట్టాల ప్రకారమే రెవెన్యూ పెంచబడింది. దానికి వ్యతిరేకముగా ఆక్షేపణ తెలియచేయడమంటే తమను తామే ఆక్షేపించు కొన్నట్లు అని మనవి చేస్తున్నాను. **Betterment tax** వేసిన తరువాత ఆదాయము ఇంకా పెరిగినదని అన్నారు. దీని విషయముకూడ నేను ముందిచ్చిన ప్రత్యుత్తరములోనే చేరుతుంది. **Betterment levy** గాని, స్పెషలు ధారాతే గాని, సర్చార్జిలే గాని, కాప్రాప్పుమీద టాక్సులు గాని ఇవన్నీకూడ లాండు రెవెన్యూలోనే చేరుతవి. వాటియొక్క ఉద్దేశము ఒక్కటే అని మనవి చేస్తున్నాను. జాగీరు బకాయీలు వసూలు చేస్తున్నారని ఆక్షేపణ చేయబడింది. జాగీరుకాలము ఎవ్వరు ఎంత ఇవ్వాలనే లెక్కల సంజాయిషీ సరిగా లేకుంటే ఆ బాకీ లన్నిటిని రద్దు చేయాలని ప్రభుత్వము తీర్మానించింది. అక్రమ పన్ను లన్నిటినికూడ రద్దు చేయాలని ప్రభుత్వము తీర్మానించింది. సిల్వర్ జూబిలీ కాలమువరకు ఉన్న శిస్తులను రద్దు చేయాలని అప్పటి ప్రభుత్వము ఆజ్ఞ ఇచ్చి వుండె. కాని జాగీర్దార్లు మాఫీ చేయలేదు. ఆ బకాయీలు ఎన్ని వున్నప్పటికి వాటన్నిటిని రద్దు చేయాలని ప్రభుత్వము తీర్మానించినది. జేరెబావులీ అంటే బావులక్రింద ఉన్న భూములకు **wet rate** వుండె. దానికి శాసనసభలో ఒక చిత్తు శాసనము ప్రవేశపెట్టబడింది. రాజుగారి ఆజ్ఞ లేనిదే శాసనసభలో ఏ శాసనము చర్చించడానికి వీలులేకుండె. దీనిని శాసనసభలో చర్చించే అవసరము లేదని రాజుగారు అన్నారు. అప్పుడు 'వెక్టేట్ కమిటీ' అని కమిటీని పెట్టారు. ఆ కమిటీ దీనిని విచారించి తీర్మానించవలసి యున్నది. తీర్మానము అయ్యే వరకు మూడింట రెండు భాగాలకు మాఫీ ఇస్తూ ఒక భాగముమాత్రమే తీసుకో వలసినదిగా రాజుగారు ఆజ్ఞ ఇచ్చారు. దాని ప్రకారము సర్కారీగ్రామా లన్నింటిలో అమలయినది. జాగీర్ గ్రామాలలో ఆ విధముగా అమలుజరుగ లేదు. అటువంటి బాకీలన్నీకూడ రద్దు చేయాలని ప్రభుత్వము తీర్మానించింది.

ఆ విధముగా ఆక్షేపణీయమైన బకాయీ లన్నిటిని మాఫీ చేయమని ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం మున్న ప్రభుత్వమే తీర్మానించినది. ఆంధ్రలో కూడ అక్రమబకాయీలు వసూలుచేస్తున్నట్లు ఎటువంటి సమాచారములేదు. అక్కడ సక్రమమైన బకాయీలు వసూలుచేస్తున్నట్లుగాచెప్పబడింది. ప్రభుత్వము తీసుకొన్న estates తోనే ప్రభుత్వానికి సంబంధ ముంటుంది. ప్రభుత్వము తీసుకొన్న estates లోని రైతులు రెండుసంవత్సరాల rent కట్టినట్లయితే, ఎన్ని సంవత్సరముల బకాయీలువున్నా రద్దు చేయబడునని తీర్మానము చేయబడింది. అదే విధముగా ఆంధ్రలోకూడ ఎంత బకాయీ వున్నా 2 సంవత్సరాల rent ఇస్తే మిగతాది తీసివేయాలని ఇటీవలనే తీర్మానమయినది ఆ ప్రకారము తీసివేస్తారు. కనుక జాగీరుకాలములో వున్న బకాయీలు వసూలు చేస్తున్నారనే ఆక్షేపణ నిరాధారమైనదని మనవిచేస్తున్నాను.

*శ్రీ బసవ మానయ్య (ఆందోల్)· అధ్యక్షా, కొంచెము దయ చేసి మైక్ లో మాట్లాడితే వినబడుతుంది. కొంచెము వినరావడములేదు.

శ్రీ కె వి. రంగారెడ్డి: నేను మైక్ లోనే మాట్లాడుతున్నాను మైక్ లో ఏదయినా పొరపాటు వుందేమో కాని నేను మైక్ లోనే మాట్లాడుతున్నాను. లంకభూములలో తావానులు వేసి ప్రభుత్వము వసూలు చేస్తున్నదని చెప్పారు. అట్లు జరగడములేదు. లంకభూములలోగాని, ఇతరచోట్లగాని అక్రమపన్నులు వేస్తే వారికి మునాఫాచేసే హక్కువుంది. మునాఫాలో అది అక్రమమని తేలితే తక్షణమే రద్దుచేయబడుతుంది. దానికి ఇక్కడ శాసనము చేయవలసిన పనిలేదు. ఎక్కడయినా ఆ విధముగా జరగలేదని ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తే తప్పకుండా ప్రభుత్వము ఆ తావానును తీసివేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వి యస్. సుబ్బరాజు: భూములపై అక్రమపన్నులు వేశారని కాదు నేను కోరినది. లంకభూములలో సాగుకు అవకాశము లేక, నదీ గర్భములో కలిసిపోయి, ఇసుకమేట వేసినవానికికూడ పన్నులు వసూలు చేస్తున్నారు. వ్యవసాయముచేయడానికి అవకాశములేని భూముల మీద పన్ను వసూలు చేయడము న్యాయముకాదు. సాగుకు లాయికీ అయ్యేపరిస్థితులు కల్పించేంతవరకు దానిమీద nominal rent ను వసూలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి: ఆ ఆక్షేపణకూడ సరైనది కాదు. అటువంటి సందర్భంలో మాఫీ చేస్తున్నాము. పంటలు దెబ్బతిన్నా, వ్యవసాయానికి యోగ్యం కాకుండాపోయినా మాఫీ చేస్తున్నాము. ఎక్కడయినా అలా జరుగకుండా వుంటే ప్రభుత్వదృష్టికి తేకుండావుంటే ఆదోషం వారిదేకాని ప్రభుత్వానిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. వి. సుబ్బరాజు : రెమిషన్ ఇవ్వటంలేదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి : అటువంటి కేసులు వుంటే ఇప్పటికైనా ప్రభుత్వ దృష్టికి తెస్తే చేయవలసిన సహాయం ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను.

కొత్తప్రాజెక్టులమీద బెటర్ మెంటు లెవి ఎక్కువవేశారని ఆక్షేపించారు. పెద్దపెద్ద కొత్త ప్రాజెక్టులను కట్టటానికి ప్రభుత్వం చాల పెద్ద మొత్తంగా డబ్బును ఖర్చుపెట్టింది. పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టటంవల్ల 100 రూపాయలు గల ఎకరంభూమి 3,000, 4,000 రూపాయల ఖరీదైనది. అందువల్ల దానిపై బెటర్ మెంట్ లెవి వేయటం అక్రమంకాదని, దానిలో ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేయటం అనేదిలేదని, వున్న చట్టాన్ని అనుసరించే వేస్తున్నామని, మనవి చేస్తున్నాను.

ఒకవేళ ఎచ్చటైనా చట్టానికి వ్యతిరేకంగా వసూలు చేస్తుంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే తప్పకుండా ప్రభుత్వం సవరిస్తుందని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను. Agricultural Income tax వేయాలనిఎల్లమందారెడ్డిగారుచెప్పారు. వారికి అనుభవం లేనందువల్ల ఆ విధంగాచెప్పారు. ఆ అనుభవంతెలంగాణా వారికి ఉంది. తెలంగాణాలో Agricultural Income tax Act ఉంది దానివల్ల రైతులకు ఎంతనష్టం కలిగెది అనుభవం గలవారే చెప్పగలరుకాని, అనుభవం లేనివారు చెప్పలేరు. సామాన్యంగా వ్యవసాయం చేసేవారికి లెఖ్ఖపెట్టే అలవాటు లేదు. వారు ఆ స్థితిలో లేరు. దానికి కారణం వారిలో చదువుకొన్నవారు ఎక్కువ మంది లేకపోవటమే. లెక్కలు మాడటానికి ఒక గుమాస్తాను పెట్టుకొంటే అతను పండించే పంట అంతా గుమాస్తాకు ఇవ్వటానికే సరిపోతుంది. రైతులు లెక్క చూపించలేకపోతే ఎకరానికి 2 వేల రూపాయలవరకు పండుతుందని అంచనా వేసి ఆఫీసర్లు నోటీసు ఇస్తారు. ఆ నోటీసు అక్రమంగా ఉందని అంటే 2 వేల రూపాయల పంట పండదని రుజువుచేసుకోండి అని వారు సమాధానం చెబుతారు. అలా రుజువు చేసుకొనే శక్తి రైతులకు ఉన్నదా అని నేను అడుగుతున్నాను. అందుచేత Agricultural Income tax Act ను రద్దు చేయటానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన పిదపకూడ నేను ప్రయత్నించాను. ఆంధ్ర మంత్రులతో "ఈ Agricultural Income tax వేయటంలో చాలా చిక్కులు ఉన్నాయి. కనుక దానిని రద్దు చేయండి. కావాలంటే మీ ఆంధ్రప్రాంతాలలో వేసుకోండి కాని దానివల్ల చాలాచిక్కులు ఉంటాయి" అని చెప్పి పోరాడాను. వారు దానిని రద్దు చేయడానికే అంగీకరించి తెలంగాణాలో రద్దుచేశారు. గౌరవసభ్యులు అవసరం అనుకొంటే Agricultural Income tax బదులు వున్న పన్నునే 1 రు. కి 0-1-0, 0-2-0 గాని పెంచితే రైతులు చెల్లించగల్గుతారు కాని Agricultural Income tax వేయటంవల్ల వారిని చిక్కులలో పెట్టిన

వారం అవుతామని మనవి చేస్తున్నాను. అది వారిని సర్వనాశనం చేస్తుందని చెబుతున్నాను. ఈ Agricultural Income tax ధనవంతుల పైననే పడుతుంది. కదా అని వారు చెప్పారు. ఈ Agricultural Income tax ను రద్దుచేయటం వల్లనే సర్చార్జిని పెట్టారనే విషయం గౌరవసభ్యులు గమనించాలని కోరుతున్నాను. Agricultural Income tax రద్దుచేసి ఇంకో tax ను వేయండని నేను పట్టుపట్టినందువల్ల దానిని రద్దుచేసి సర్చార్జి వేయటం జరిగింది సర్చార్జి కూడ ఎక్కువ భూమి ఉన్నవారిపైననే పడుతుంది.

మిస్టర్ స్పీకర్ : సర్చార్జికి కొంతవరకు మినహాయింపు వున్నదా ?

శ్రీ కె వి. రంగారెడ్డి : మినహాయింపు స్కేలు వున్నది. ఎక్కువభూమి ఉన్నవారికి 1 రూపాయికి 8 అణాలు, తక్కువభూమి ఉన్నవారికి 1 రూపాయికి 17 నయాపైసలవరకు పడుతుంది. భూస్వామిమీదనే ఎక్కువ పడుతుంది. తెలంగాణాలో ధారాలు ఎక్కువగా వున్నాయి. వాటిని తీసివేయమని సభ్యులు చెప్పారు. అది నిజమే. ఇదేవిషయం కమిటీలో కూడ వచ్చింది. ప్రభుత్వానికి డబ్బు కావాలి. Wet land మీద 1 రూపాయికి 8 అణాలు పెంచాలనే సమస్య వచ్చింది. తెలంగాణాలో average wet rate 22 రూపాయలు వుంది. ఆంధ్రలో 10 రూపాయలు వుంది. 1 రూపాయికి 8 అణాలు పెంచితే తెలంగాణాలో 33 రూపాయలు అవుతుంది. ఆంధ్రలో 15 రూపాయలు అవుతుంది. కనుక ఇదెక్కడి న్యాయం అని నేను అన్నాను. అప్పుడు తెలంగాణాలో wet rate పెంచే అవసరంలేదు, ఆంధ్రలో పెంచాలి అని తీర్మానించినప్పటికి రెండు ప్రాంతాల్లో సమానం చేయాలనే ఉద్దేశం వుంది. అసలు ప్రభుత్వానికి ఎంత డబ్బు కావాలనే విషయం ఆలోచించినపుడు 2 కోట్లు కావాలని తెలిసింది. ఆ 2 కోట్లు కావాలంటే ఆంధ్రలో తెలంగాణాలో ఎలా వేయాలి ? ఆంధ్రలోకంటే తెలంగాణాలో ధారాలు తక్కువగా వుండే level లో తీసుకురావాలనే ఉద్దేశ్యం వున్నప్పటికీ, ఎక్కువకాకుండా ఆంధ్రలో తెలంగాణాలో సమానంగా వేయాలనే అభిప్రాయంతో అనంతరామన్ కమిటీని వేయటం జరిగింది. ఈ విషయాలను పరిశీలించి అనంతరామన్ కమిటీ ఒక రిపోర్టునుసమర్పించింది. దానినిబోర్డువారుపరిశీలించి ఒకరిపోర్టు పంపారు. దానిని సెక్రటేరియట్ వారు పరిశీలించి తెలంగాణాలో ఆదాయం తగ్గిపోతున్నదని ఫైనాన్స్‌డిపార్టుమెంటుకు పంపారు. అక్కడనుండి అది యింకా తిరిగిరాలేదు. తిరిగి రాగానే, ఆ రిపోర్టు ప్రకారం ఆంధ్రలో, తెలంగాణాలో సమానం చేసే ప్రయత్నం జరుగుతుందని, అంతవరకు గౌరవసభ్యులు ఓపిక పట్టాలని మనవి చేస్తున్నాను.

తరువాత బంజరు భూములను గురించి చర్చ జరిగింది. ఆంధ్ర తెలంగాణాలో 40, 50 లక్షల ఎకరాలదాకా ఉంటే ఆంధ్రలో 9 లక్షల ఎకరాలు మాత్రమే పంపిణీ జరిగిందని ఇంకా ఎన్నో ఎకరాలు మిగిలివున్నవని సభ్యులు ఆక్షేపించారు. (Interruption) ప్రభుత్వము భూముల పంపిణీ విషయములో చాలా ఆలస్యము చేస్తున్నదని సభ్యులు అంటున్నారు

శ్రీ జి. ఎలమందారెడ్డి : అది కాదండి. Board of Revenue వారి లెక్కల ప్రకారము 7 లక్షల ఎకరాల పైచిల్లర మాత్రమే ఇప్పటివరకు భూపంపకము జరిగిందని ఉన్నది. Statistical Bureau వారి లెక్కల ప్రకారము 44 లక్షల ఎకరాలు ఖాయమైన బంజరు ఉన్నదని, ఇది గాక ఇంకా ఇతర భూమి కూడ ఉన్నదని తెలుస్తున్నది.

శ్రీ కె. వి. రంగారెడ్డి. నిజమే. 7 లక్షలు కాదు. నేను 9 లక్షలు అనుకొని పొరబాటున చెప్పాను. ఆరు లక్షలే అంగీకరిస్తాను. చాలా తక్కువ భూమిని పంపకముచేసినమాట నిజమే. పంపకము చేయడములో కూడ చాలా చిక్కులు ఉన్నమాట కూడ నిజమే. ఆంధ్రలో అంతకు పూర్వము ఏమి ఉన్నదో నాకు తెలియదు. తెలంగాణాలో మాత్రము ఎన్నో లక్షల ఎకరాలు vacant గా పడిఉంటే, రెవిన్యూమంత్రిగా ఉన్నప్పుడు ఇందులో ఎలాంటి ఆదాయము రావడములేదు పంపకముచేస్తేనైనా పేదవాళ్ళు దున్నుకొని జీవిస్తారు అని నేనే చాలాభాగము వేలకొలది ఎకరములు పంపిణీచేశాను. కన్నడ, తెలంగాణా మహారాష్ట్రం, మూడు కలసి ఉన్నప్పుడు ప్రతితాలూకా కేంద్రానికి ఒక్కొక్క కమిటీ అని ఒక్కొక్కదానికి ముగ్గురు సభ్యులతో రాష్ట్రము అంతటా 600 కమిటీలను ఏర్పాటుచేశాను. ఈ కమిటీలు అన్నీ రెండు మాసములలో భూములులేని పేదవారికి భూములు పంచి రిపోర్టు పంపమని చెబితే, అది ఆ కాల పరిమితిలోగా చేయలేకపోయింది. తరువాత కాలపరిమితిని మరి మూడు మాసాలకు పొడిగించాను. ఈ విధముగ ఒక సంవత్సరమువరకు టైము ఇచ్చినను ఆ పని పూర్తి చేయలేకపోయినవి. ఇంతలో అక్కడ ఏవో తగాదాలు రావడంవల్ల ఆ కమిటీలు అన్నీ రద్దుచేశాము. ప్రజలు కూడ కొంత అపోహపడి నేను ఏదో కీర్తిని సంపాదించుకోటానికి ఈ భూములను పంచుతున్నానని కొన్ని గ్రూపులలోనివారు ప్రజలలో అపోహలు కల్పించి ఆందోళన ప్రారంభించారు. అటు పిమ్మట ఆ కమిటీలను తీసివేసి, ఆ పనిని తహశ్శీలుదార్లకు అప్పగించాను. తప్తాలు తహశ్శీలుదార్ల ద్వారా కొన్ని నియమములకు లోబడి భూములను పంచడము జరిగింది. తరువాత ఆ పంపిణీలు అన్నీ రద్దుచేయబడినవి. ఆగస్తి నిశాన్ 14 అనే దాని ద్వారా ఇది అంతా జరిగింది. ఇంతలో ఆంధ్ర తెలంగాణాలో ఒకే రకమైన విధానము ఉండాలని ప్రభుత్వము పాలసీగా ఏర్పాటు

చేసుకోవడమువల్ల ఇవి అన్నీ రద్దు అయిపోతాయని 1426, 1427 నెంబర్లు గల G. O. లు జారీచేశాము. ఆ G. O. ల ప్రకారము కీ. శే. కళా వెంకటరావు గారు కొన్ని నియమములు పర్పాటుచేశారు. ఆ విధముగ చేయడమువల్ల పంపిణీచేసిన 4 లక్షల ఎకరములు పుచ్చుకున్నవారి నందరినీ తొలగించవలసి వచ్చింది. ఇది అన్యాయమని ప్రజల ఆందోళన నా దృష్టికిరాగా, నేను కళా వెంకట్రావుగారు రెవిన్యూ మంత్రిగా ఉన్నారు గనుక, వారితో పరిస్థితులన్నీ తెలియజేసి, ఆ విధముగ చేయకుండా ఆపుచేయించాను. దానికి వేరే సర్క్యులరు జారీచేయడము జరిగింది ఆ సర్క్యులరు మూలంగా నాలుగు లక్షల భూమిని పుచ్చుకున్నవారిని తొలగించకుండా ఉంచమని ఉత్తరువులు జారీచేసిన తరువాత ఆందోళన, గందరగోళము ప్రజలలో తగ్గింది. ఈ దినము నాకు అందిన రిపోర్టులో వచ్చే జమాబందిలో ఈ భూములకు పట్టాలు ఖాయము చేస్తామని వచ్చింది. ఇప్పుడు ఈ భూసమస్యను గురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నది ఏమిటంటే, తెలంగాణాలో ఏ విధముగనైతే కమిటీలద్వారా భూములు పంచియున్నామో, ఆంధ్రలోను తెలంగాణాలో మిగిలినచోట్లలోను భూములపంపిణి విషయములో drive చేయాలనా, అక్కరలేదా, దానివల్ల లాభము వుంటుందా లేదా అనేది ప్రభుత్వము పరిశీలిస్తున్నది. బహుశ కొద్దిరోజులలో తుది నిర్ణయం జరుగుతుంది. భూములు ఇచ్చే విషయములో మాత్రము భూములులేని వారికే ఇవ్వాలని ప్రభుత్వముయొక్క సంకల్పము. ఏమైనప్పటికినీ పేదవారికి మాత్రము భూముల పంపిణీ జరుగుతుందని చెబుతున్నాను. అందునుగురించి గౌ. సభ్యులు తొందరపడ నవసరములేదని మనవి చేస్తున్నాను. తరువాత కొంతమంది గౌ సభ్యులు మాట్లాడుతూ జి. ఓలు అనేక విధములుగ జారీచేస్తున్నారు. అజ్ఞలేకుండా కబ్జా పెట్టినవారినికూడ ఎందుకు తొలగిస్తున్నారని అన్నారు. అలాంటివారిని తొలగించవద్దని అంటున్నారు. బహుశ సభ్యుల యొక్క ఆ ఆక్షేపణ సరైనది కాదని అంటున్నాను. ప్రభుత్వము మంచి ఉద్దేశ్యముతోనే ఆ యా భూములను యిస్తున్నారు. భూములను స్వాధీనము చేసుకొని తమ జీవనోపాయము జరుపుకునేవాళ్ళ విషయములో ప్రభుత్వము అది ఆక్షేపణీయమైనదైతేకూడ, ప్రభుత్వము ఉపేక్షించి ఊరుకుని సేద్యము సాగనిచ్చుచుంటే అలాంటివారిని తొలగించవద్దు. పట్టాలు యివ్వమనే ఉత్తరువులు చేశాము. ఎందుకంటే ఆక్షేపణీయమైన భూములను దున్నుకుంటూంటే ఆక్షేపించకుండా ఉద్యోగస్థులు ఊరుకుంటే అది ప్రభుత్వముదే తప్పు అని భావించి పట్టాలు యివ్వమని అంటున్నాము.

తరువాత ఆంధ్రకు సంబంధించినంతవరకు చెప్పింది ఏమిటంటే, వారు ఆక్షేపణ ఉన్న భూములను ఆక్రమించుకొని ఉంటే, అది తప్పు. వారిని తొల

గించమని. తొలగకపోతే జుర్మానాలు, పెనాల్టీలు వేసి బలవంతముగ తొలగించమని చెప్పాను. తొలగించిన తరువాత కూడ ఉద్యోగస్థులు ఇవతలకు రాగానే మరల ఆక్రమించుకుని దున్నుకొంటూంటే, అలాంటివారు ప్రభుత్వము యొక్క ఆర్డర్లను ఉల్లఘించినవారు అవుతున్నారు గనుక, వారిని తప్పకుండా తొలగించమని చెప్పాము పోరంబోకు భూములు ఉంటే, వాటిని ఏదైనా public purposes కు అంటే హాస్పిటలుకుగాని, పాఠశాలకుగాని, మరొక పనికిగాని ఇవ్వాలని ప్రభుత్వము ఉద్దేశించి యున్నట్లయితే అలాంటి ప్రదేశములు ఆక్రమించుకుని ఉంటే, వారినికూడ తొలగించమని చెప్పాము. అందువల్ల ఈ భూములు ఇవ్వడములో ఎవ్వరికినీ అన్యాయము జరుగకుండా, న్యాయమైన ఉద్దేశ్యముతో ప్రభుత్వము యొక్క నియమములకు లోబడి పంపిణి చేయాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము. నియమములకు వ్యతిరేకముగ నడిచినవారిని ఈ ప్రభుత్వమే కాదు, ఏ ఇతర ప్రభుత్వము అయినా అట్టివారిని తప్పకుండా తొలగిస్తుంది తప్పదు. కాని తొలగించకూడదు అని ఒక general rule పెట్టేటట్లయితే, అందులో చిక్కులు వస్తాయిగనుక, అది తప్పు అని చెప్పగలను. పది ఎకరములకంటే తక్కువకబ్జా పెట్టుకున్నట్లయితే దానినుంచి వారిని తొలగించము, అని కళావెంకట్రావుగారు ఉత్తరువులు ఇచ్చారని అన్నారు. కాని అలాంటిది ప్రభుత్వము యొక్క రికార్డులో ఎక్కడను కన్పించలేదు. వారు ఆ విధముగ ఉత్తరువులు ఇచ్చి ఉండరని నా నమ్మకము. గౌ. సభ్యులు ఆ ఉత్తరువులను తప్పుగా అర్థము చేసుకున్నారనే చెప్పగలను. పాఠశాలకోసముగాని, హాస్పిటలు కోసముగాని, తదితర సంస్థకోసముగాని ప్రభుత్వము 10 ఎకరముల భూమిని ప్రత్యేకించి యుండినట్లైతే, దానికి ఎవరైనా ప్రభుత్వ ఉత్తరువులు ఉల్లంఘించి ఆక్రమించుకుంటే, తొలగించము అని చెప్పటానికి-కళా వెంకటరావుగారు అంతటి మేధావి, లా తెలిసినవారు, ప్రభుత్వాన్ని నడిపించే అనుభవము కలవారు- అలాంటివారు చెబుతారంటే నమ్మటానికి ఎవ్వరు ఒప్పుకోరు. పది ఎకరములకు తక్కువ భూమినైనా కూడ ఆక్రమించుకుని ఉంటే వారిని తొలగించము అని చెప్పారంటే నేనుమాత్రము నమ్మను. కాని ఎక్కడైనా ఆక్షేపణ లేనటువంటి భూములను ఆక్రమించుకుని ఉంటే, అలాంటివారిని తొలగించము అని చెప్పారంటే దానిని నమ్మవచ్చు. బహుశ అలాంటి కేసులలో చెప్పివున్నారేమో ననుకుంటాను. ఆక్షేపణ లేనివి తొలగించవద్దని మేముకూడ చెబుతాము. ఆ జి. ఓ లో ఆ విధముగనే వ్రాశాము. ఇనాములనుంచి వారిని ఆంధ్రలో తొలగిస్తున్నారని అన్నారు. అది ఇనాంభూములనుంచి తొలగించే సమస్య. కాని అలాంటిది తెలంగాణాలో లేదు. ఇంతవరకు ఏ యే చట్టముల ననుసరించి నియమములు ఉన్నవో, వాటి ప్రకారము తొలగించే అవకాశము లేదు. వారి మురాఫాలుకు అవకాశము ఉన్నది. ఏమైనను వారిని తొలగించే

అవకాశము లేదు. ఇప్పుడు కౌలుదార్లు తొలగింపు ఖాయము చేయడమువల్ల Andhra-Telangana Tenancy Act ను గురించిన కాలపరిమితిని పొడిగిస్తూ న్నాము. కొత్త Tenancy Act వచ్చేదాకా ఒక సంవత్సరము పడుతుంది గనుక అంతవరకు పొడిగిస్తున్నాము. అంతవరకు ఏ కౌలుదారుని కూడ తొలగిస్తారని భయపడనక్కరలేదు. ఎక్కడైనా తొలగిస్తే, ఆ విషయము ప్రభుత్వముదృష్టికి తెస్తే, దానికి మరల వారికి ఖబ్జా యిప్పిస్తారని నేను వారితో చెబుతున్నాను

తరువాత సీలింగు పరిమితి ఎక్కువగ ఉన్నదని ఆక్షేపణకూడ ఒకటి యున్నది. సీలింగు ఎక్కువా, తక్కువా అనేది ఇంకను పరిష్కారము కాలేదు. ఆ విషయములో ఇంకా తుది నిర్ణయము జరగలేదు. అది ఇప్పుడు సెలెక్టు కమిటీ ఎదుట ఉన్నది. నాకు తెలిసినంతవరకు సీలింగు పరిమితి ఎక్కువ కాదనే మనవి చేస్తున్నాను. Hyderabad Tenancy Act లో Ceiling పెట్టడములో దానిని గురించి సిద్ధాంతమైన తప్పులు జరిగాయి. రు. 3600 లు అన్నారు కాని, నిజానికి రు. 3600 లు వచ్చే భూములకు సీలింగు పెట్టారా, లేదా అని చూస్తే పెట్టలేదు. ఇది ఇంకా Joint Select Committee వారి ఎదుటకు నిర్ణయానికి పోలేదు.

మిస్టర్ స్పీకర్ : అది అంతా పెద్ద సమస్య. దానినిగురించి పెద్ద చర్చ జరగబోతున్నది. అందువల్ల ఇప్పుడు మీరు ఆ విషయాన్ని గురించి చెప్ప నక్కరలేదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి : అందువల్లనే నేను మనవి చేస్తున్నాను. అది Joint Select Committee వారే చర్చించి తీర్మానము చేస్తారు అని చెబు తున్నాను. వారు ఏ విధముగ తీర్మానము చేస్తే, ఆ ప్రకారము జరుగుతుంది. అంతేకాని ఎక్కువ, తక్కువ అనే సమస్యను గురించి ప్రస్తుతము ఆలోచించ నక్కరలేదు.

భూమి తొందరగా బీదవాళ్ళకు ఇచ్చివేయవలసిందనే విషయం నేను మనవిచేసినాను. Wet land అయితే 2½ ఎకరాలు, dry land అయితే 5 ఎక రాలు ఇవ్వవలెనని ఇప్పటికే G. O. ఉన్నది. ఎక్కడ ఎవరు applications పెట్టినా గాని, అతడు భూమిలేని బీదవాడా అనేది ఒక్కటే కలెక్టర్లు చూస్తారు. భూమిలేని బీదవాడు అయినట్లయితే అటువంటి వారికి 2½ ఎకరాలు wet land గాని, 5 ఎకరాలు dry land గాని వాళ్ళకు తప్పకుండా మంజూరు చేసే అధికారాలు కలెక్టర్లకు ఇవ్వబడినవి. జిల్లాకు ఒకరికంటె ఎక్కువ కలెక్ట ర్లను పెట్టవలెనని అన్నారు. అది ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఆ విధంగా కర్నూలు, మహబూబ్ నగర్ ఈ రెండు జిల్లాలలో పెట్టినారు. విశాఖపట్నం

జిల్లాలో కూడా ఇంకొక కలెక్టరును వేయవలెనని proposals వచ్చినాయి. ఇప్పుడు పెట్టిన రెండు జిల్లాలలో అనుభవము బాగా ఉంటే, మొత్తము 20 జిల్లాలకు పెట్టవలెననే సమస్య ప్రభుత్వములో ఉన్నది. అది జరుగుతుందని మనవిచేస్తున్నాను.

తరువాత village officers కు ప్రతిఫలం సరిగా దొరకడంలేదని, మాల్ గుజారీ రసీదులు సక్రమంగా ఇవ్వడంలేదని, నమోదులు మొదలైనవి ఇవ్వ లేదని అన్నారు. ఆ విషయం ప్రభుత్వం పరిశీలించి పరిష్కారం చేసింది మొన్ననే ఒక statement లో చెప్పినాను కూడా. కమిటీ సిఫార్సు ప్రకారంగా వారి వేతనాలు హెచ్చింపబడినాయి. గుంటూరు జిల్లాలో 15 వేల మంది పట్వారీలు సెలవు దరఖాస్తులు పెట్టినారు. తరువాత వారి ప్రతినిధులు నాతో వచ్చి మాట్లాడినారు. ఆవిషయం వారితో నచ్చచెప్పితే, వారు ఒప్పుకొన్నారు. N. G. O. లు కరువుబత్యము ఆరు రూపాయలు పదైతే హెచ్చుగా కోరినారో అది సరియైనది కాదని వాళ్లు అంగీకరించి ఉండిరి. కరువు భత్యము ఇప్పుడు లేకపోయినా, 1966 లో నైనా మీరు ఆలోచించండి అంటే, అప్పుడు ఎవరు ఉంటారో, పరిస్థితులు ఎట్లా ఉంటాయో అప్పుడు ఉన్నవారు తప్పకుండా ఆలోచిస్తారు, అని చెప్పితే వారు అంగీకరించి పోయినారు. వారి వేతనాలు తక్కువగా ఉన్నాయనే విషయం గౌరవసభ్యులకంటె వారికే బాగా తెలుసును. అనుభవించేవాళ్ళు అంగీకరించినప్పుడే, మనం ఆలోచన చేయ వలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. నిన్ననే నేను మదనూరు పటేలు, పట్వారీల conference opening ceremony చేసేందుకు పోయి ఉంటిని. వాళ్ళందరు కూడా నాతో ఒక విషయంలో అంగీకరించినారు. ఇప్పుడు ఉన్నంతమంది పటేలు, పట్వారీలు ఉండవలెను, వారి వేతనాలు పెరగవలెను అనేవి రెండు పరస్పర విరుద్ధమైనవి అనే విషయం వారు కూడా అంగీకరించి నారు. ఇప్పుడు ఉన్నంతమందికి వేతనాలు పెరగాలంటే, ఉన్న మాల్ గుజారీ అంతా వాళ్ళ వేతనాలకే సరిపోతుంది వారి వేతనాలు హెచ్చించాలంటే, వారి సంఖ్య తగ్గాలి. వారి సంఖ్య తగ్గితేగాని వేతనాలు పెరగడానికి వీలు లేదు. దీనికి చట్టము సిద్ధముగానే ఉన్నది. వారి సంఖ్య తగ్గించి, వేతనాలు పెంచాలని తెలంగాణా కొరకు బిల్లుచేసి ఆరు పళ్ళు అయింది. కాని వారిసంఖ్య తగ్గిస్తే వారందరికి అసంతృప్తి కలుగుతుందేమోననుకొంటాను. వతన్దారీ మేరూస్ సిస్టమును వదలుకొనేందుకు మీరుసిద్ధమై ఒక proposal ఇవ్వండని నేనువారికి చెప్పాను. నిన్నకూడా వారికి చెప్పాను. దానికి వారు ఈవిధంగా సమాధానం చెప్పారు. "మేము ఈనెల 26, 27 తేదీలలో మళ్ళీ సమావేశం అవుతున్నాం. ఆ policy కొరకే మేము అంగీకరించే, వేతనాలు ఎంతకావాలో మేమే ఆ

proposals పెడతామని" వారు ఒప్పుకొన్నారు. బిల్లు సిద్ధంగా ఉన్నప్పటికినీ, వారికి అసంతృప్తి కలుగకూడదనే దానిని pending లో పెట్టాము. కనుక, ఆ proposals వస్తూనే తెలంగాణాకు, ఆంధ్రప్రాంతానికి, అందరికీ ఒకే తీరుగా వేతనాలు నిర్ణయింపబడుతాయని నేను మనవిచేస్తున్నాను తరువాత, మాల్ గుజారీ రసీదులు ఇవ్వలేదని సెలవిచ్చినారు. అయితే, రసీదులు బొత్తిగా ఇవ్వలేదని కాదుకాని, తృప్తికరమైన రసీదులు ఇవ్వడం లేదనిమాత్రం నేనుకూడా అంగీకరిస్తున్నాను. ఇప్పుడు ఆ మాల్ గుజారీ రసీదులు ఇచ్చేకొరకు నియమాలుచేసే అధికారం తీసుకొన్నాము. అప్పుడు ఈ విషయం గురించి బాగా చర్చ జరిగింది. Pass book కావాలని అన్నారు. రెండవది, వివరాలు అన్నిటితో కూడిన రసీదు కావాలని అన్నారు. మేము అంగీకరించినాము. ఇదివరకు ఎంత బకాయీ ఉన్నది, ఇకముందు ఏ ఏ పన్నులు ఎంతెంత చెల్లించవలసియున్నది. అందులో చెల్లించింది ఎంత, చివరకు బాకీ ఎంత ఉన్నదీ, ఈ వివరాలన్నీ పటేలు పట్వారీలను అడగకుండా తామే ప్రభుత్వంవారికి కూడా నచ్చచెప్పేవిధముగా ఆ రసీదులు ఉంటాయి. ఆ నమూనా అంగీకరించబడింది. ఆ నమూనా ప్రకారం రశీదులు ఇవ్వబడుతాయి. Pass book కూడా ఇదివరకు అందరు అంగీకరించి నటువంటిదే ఇవ్వబడుతుంది. ఈ విధంగా నియమాలు సిద్ధమౌతున్నాయి. అవి మళ్ళీ వచ్చే session లో గౌరవసభ్యులందరికీ తెలియడానికి ఈ అసెంబ్లీ మేజాపై పెట్టబడుతాయి. తరువాత, అవి అమలులోకి వస్తాయని మనవి చేస్తున్నాను. తరువాత political sufferers కు ఇచ్చిన భూములమీద సేద్యం చేసుకోనేదానికి అవకాశాలు కలుగజేయడంలేదని చెప్పబడింది. వారికి, పట్టాలు ఇచ్చినతరువాత ప్రతి సామాన్య పట్టాదారువలెనే వారుకూడా ప్రభుత్వము నుంచి సహాయం పొందవచ్చు. ఇదివరకు ఏమైనా నిర్బంధనలు ఉండినాయేమో గాని, ఇప్పుడేమీ నిర్బంధనలు లేవు. ఇదివరకు, ప్రభుత్వము భూమి తీసుకొంటే దానికిగాను వారికి ప్రతిఫలం ఇవ్వకూడదని ఉండినది. కాని ఇప్పుడు ప్రతిఫలం ఇవ్వవలెనని అంగీకరించినారు. వారికి ఇచ్చిన భూమిని అమ్ముకోకూడదని ఉండినది. ఇప్పుడు దానిని అమ్ముకోవచ్చునని అంగీకరించినారు. ఆ భూమిని ఇదివరకు కౌలుకుకూడ ఇవ్వకూడదని ఉండినది. ఇప్పుడు కౌలుకు ఇచ్చే అవకాశం కూడా ఇచ్చినారు. సామాన్య పట్టాదార్లు ప్రభుత్వమునుండి ఏ విధముగా సహాయం పొందుతున్నారో, ఆవిధముగా వీరుకూడా పొందవచ్చు గనుక వీరి విషయంలో ప్రత్యేకంగా చేయవలసిన అవసరం లేదు. తరువాత joint పట్టావిధానము చాలా శ్రమతో కూడినదని చెప్పినారు. అయితే joint పట్టాలో గౌరవసభ్యులు అనుకొన్నంత శ్రమ ఉన్నదని నేను భావించకపోయి నప్పటికిని, కౌలుదారీచట్టము వస్తూనే, ఎవరికి ఎంతహక్కు ఉన్నదో ఆవిధంగా

వారికి వేరువేరుగా నమోదు చేయబడింది. కనుక joint అనే శబ్దమే నిర్మూలించ బడుతుంది. Joint పట్టావల్ల ఇప్పుడేమైనా చిక్కులుఉంటే, అవి స్వయముగా పోతాయని నేను మనవిచేస్తున్నాను. తరువాత, కృష్ణాజిల్లాలో Police Action అప్పుడు కొన్ని రోడ్లు వేయబడెను. ఆ రోడ్లకొరకు పోయిన భూమికి ఇప్పటివరకు compensation ఇవ్వలేదని, అంతేకాకుండా వాటి మాల్‌గుజారీ కూడా ఇంతవరకు తీసుకొంటున్నారని అన్నారు. ఆవిధముగా ఉన్నట్లయితే అది తప్పు. నేను information తెప్పించి వాటిమీద భూమి శిస్తు తీసుకొంటూ ఉన్నట్లైతే ఈ భూమిశిస్తు తీసుకోకుండా, ఆ భూములకు ప్రతిఫలం ఇచ్చే ఏర్పాట్లుచేసే ప్రయత్నంచేస్తానని నేను మనవిచేస్తున్నాను. ఇదివరకు ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందో, లేదో నాకు తెలియదు. నా దృష్టికి మాత్రం రాలేదని మనవిచేస్తున్నాను. జమీందారీ ఇలాకాలలోని అడవులలో పట్టాలు ఇస్తున్నారు. వీనివలన చాలా నష్టంకలుగుతుందని సెలవిచ్చినారు. నిజమే, ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఈ విధముగా నష్టంకలుగుతుందని ప్రభుత్వం గుర్తించింది. Private forests కు వర్తించే చట్టము ఏదైతే ఉన్నదో, అది ఈ భూములకు కూడా వర్తింపచేయవలెననే amendment మొన్ననే గౌరవసభ్యులు అంగీకరించారు దాని ప్రకారంగా ఈ అడవులు కొట్టకుండా చేయబడుతుంది. తెలంగాణాలో పేదలకు భూములు ఇవ్వబడినాయి కాని వాటిని పట్టాలు లావుని కమిటీల తక్తాల ప్రకారంగా ఇవ్వడం జరగలేదని గుండం వీరయ్యగారు సెలవిచ్చారు. అది నిజమే. దానికి కారణాలు నేను అనేకసార్లుచెప్పినాను. 14 వ గస్తి cancel చేయబడింది. మళ్ళీ దానిని అమలులో పెట్టేదానికి 1724 Circular జారీచేయబడింది. దాని ప్రకారం, సాధ్యమైనంత త్వరలో వాళ్ళకు పట్టాలుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తరువాత Inam Abolition చట్టము అంగీకరింపబడినప్పటికినీ, వాటికి ప్రతిఫలము ఇచ్చి భూములు స్వాధీనం చేసుకోలేదని కూడా గుండం వీరయ్యగారు అంటున్నారు. అది నిజమే. చట్టము అంగీకరింపబడినది. కాని దానికి ప్రెసిడెంటు అంగీకారము ఇవ్వలేదు, దీనిపైన కొన్ని ఆక్షేపణలు చేశారు. దానిపైన ప్రభుత్వము మరల ఆలోచించి ఆ చట్టము రద్దుచేసి, ఇప్పుడు ఆంధ్ర ప్రాంతము కూడా వచ్చినది గనుక. ఆంధ్ర, తెలంగాణాకు కలిసి ఒకే చట్టము చేయవలెననే ఉద్దేశంతో రెండింటికి ఒకే బిల్లు తయారుచేయబడింది. అది వచ్చే సమావేశంలో ప్రవేశ పెట్టబడుతుంది. దానివల్ల కొంత ఆలస్యం అయింది. అందులో ప్రభుత్వము యొక్క తప్పేమీ లేదు అని మనవిచేస్తున్నాను. అయినప్పటికీ, ఇనాందార్లకు ఏమీ నష్టం కలుగలేదు. వారికి ప్రతిఫలంగా ఇవ్వవలసిన డబ్బు ప్రభుత్వకోశములో జమాపెట్టవలెనని అనుకున్నాము. తరువాత, అనంతరామన్ కమిటీ వచ్చినప్పటికినీ, జాగీర్లలో చాలా ధారా ఉన్నదని, ధారా తక్కువకాలేదనే

ఆక్షేపణ చేయడం జరిగింది. అనంతరామన్ కమిటీవచ్చి సిఫార్సులు చేసినప్పటికి జాగీర్లలో మాత్రం ధారా తక్కువ కాలేదని ఆక్షేపణ చేశారు. కొద్ది రోజులలో అనంతరామన్ కమిటీ చెప్పిన ప్రకారం అమలు అవుతుంది. జాగీరు, ఖాల్సా, మఖ్తా మొదలైన విభేదాలు లేకుండ అంతటా ఒకేధారా ఉండగలదని మనవి చేస్తున్నాను

ఆబ్కారీ హక్కే మాలిఖానా మూడు సంవత్సరములనుంచి యివ్వలేదని ఆక్షేపించారు. అది నిజముకాదు. మూడవ సంవత్సరముది కొంత ఆలస్యంగా యిచ్చారు. రెండు సంవత్సరములది యింకా యివ్వలేదు. అది రైతులకు నష్టము కలిగించిన విషయం నిజమే. కాని అది యివ్వకపోవడానికి కారణము ఉన్నది. వెనకటి హైదరాబాదు ప్రభుత్వంలో హక్కే మాలికానా మనియార్డరు ద్వారా పంపాలని ఉత్తర్వులు యిచ్చారు. ఆ విధంగా పంపుతూ ఉంటే A. G. Office వారు ఆక్షేపించారు. ఆ డబ్బు ప్రభుత్వకోశములో అమానతు ఉంచి ఖర్చి జమకట్టే అవకాశము లేదన్నారు. అమానత్ ఉంచక దానిని ఆ విధంగా జమ కట్టుకున్నట్లయితే తక్తాలు మళ్ళీ తీసుకోనేందుకు అంగీకరించాలి ప్రభుత్వము అంగీకరించిన తరువాత ఇవ్వబడుతుందిగాని, అమానత్‌లో పెట్టితే తక్తా అవసరము లేదు. తరువాత ఇవ్వవచ్చును. కాని అది Constitution కు వ్యతిరేకమని ఆక్షేపించారు. నేను అబ్కారీ మంత్రిగా ఉన్నప్పుడు A. G. Office వారిని, Finance వారిని కూర్చొనబెట్టి మాట్లాడినాను. Constitution అభ్యంతరాలు ఉంటే రైతులకు సమయానికి డబ్బు దొరకవలెనుకదా - అంటే, ఒకటి రెండు సంవత్సరములు ఫైనాన్సువారు advance చేసి డబ్బు యిచ్చి తక్తాలు పంపి డబ్బు వచ్చినతరువాత, advance చేసినది వాపసు తీసుకొన్నారు. కాని ఇది తాత్కాలికముగా జరుగుతుందిగాని ప్రతి సంవత్సరము జరగదు. తరువాత ఆంధ్రప్రదేశ్ అయినది. ఆంధ్రప్రదేశ్ నియమము ప్రకారం ఈ విధముగా యిచ్చే అవకాశం ఉన్నదని ఆలోచించి ఆర్డర్సు ఇచ్చారు. ఇప్పటి ఆర్డరు ప్రకారము ఎప్పటికప్పుడు చెల్లించే అవకాశము కలదు. ఈ మధ్యనే ఆర్డరు యిచ్చినారు. ఇప్పటివరకు ఉన్న బకాయి, ఇకముందు యివ్వవలసినది, పూర్వము వలెనే మని ఆర్డరుద్వారా ముట్టుతుందని మనవి చేస్తున్నాను.

తాశిల్దారుల, కలెక్టరుల పని చాల సుస్తీగా జరుగుతోందని, సకాలములో జరుగుట లేదని అంటున్నారు. ప్రతి దినమూ వచ్చే కొత్తకొత్త రిఫారమ్సువల్లనూ, కొత్తకొత్తశాఖలు పెట్టడంవల్లనూ, పని పెరుగుతూ వస్తోంది. అందువల్ల పనులు అనుకున్నంత తొందరగా జరుగుటలేదు. ఉద్యోగులను పెంచుతున్నారు. అడిషనల్ కలెక్టర్లును వేస్తున్నారు. ఇక జాప్యం లేకుండ త్వరగా పనులు జరగగలవని మనవి చేస్తున్నాను.

తైబందీ సిస్టము చాల చెడ్డగా ఉన్నదని అన్నారు. ఇది నాకు చాల ఆశ్చర్యం కలిగించినది. పూర్వపు పద్ధతివల్ల కష్టముగా ఉన్నదని నేనుకూడ మంత్రి కాకముందునుంచి, గౌరవసభ్యులు ఆక్షేపించినట్లు ఆక్షేపించితిని. దానిలో మార్పులు చేసినారు గాని అంత తృప్తికరంగా లేవు తాశిల్దారు వచ్చి తైబంది చేయాలి. ఆ తైబంది పటేల్, పట్వారీలమీద ఆధారపడి ఉండేది. ఎవరు డబ్బు యిస్తే వారికి నీరు ఇచ్చేవారు. డబ్బు ఇవ్వనివారికి నీరు ఇవ్వడం అనేది లేదు. ఈ అవకతవకలు జరుగుతుండేవి దానిని మార్చి ఆ అధికారాన్ని ప్రజలకు స్వాధీనము చేసినాము. దానిలో గ్రామ సర్పంచ్ ఒకరు, పెద్ద రియాయా ఒకరు, చిన్న రియాయా ఒకరు, పటేల్-పట్వారీలు ఇంకొకరు— ఈ విధంగా అక్కడ ఉండే ప్రజాప్రతినిధులకు ఆపని స్వాధీనపరచినాము. వారు తైబందీ చేసి, నీరు యిచ్చుటకు నిర్ణయము చేయవలెనని అధికారము ఇచ్చినాము. సాధ్యమైనంతవరకు తక్కువ నీరు అవసరమైన భూములకు, చెఱువులకు దగ్గర ఉన్న భూములకు నీరు ఇవ్వమని చెప్పినాము. ఇప్పుడుకూడ ఇంక లంచము తీసుకొని చేస్తున్నారంటే, ప్రభుత్వ ఉద్యోగులు అయితే చెవులు పిండుతారు గాని, ప్రజాప్రతినిధులను ప్రభుత్వము ఏమీ చేయలేదు. ప్రజా ప్రతినిధులు తప్పుచేస్తే ప్రజలే సవరించాలి. అటువంటివారిని ఎన్నుకొనకూడదు. లంచం తినకుండ న్యాయంగా పనిచేసెడివారిని ఎన్నుకోనాలి. గౌరవసభ్యులే దానికి బాధ్యత వహించవలెనని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వీరయ్య (నరసాపూర్): అక్కడ తైబందీ చేసి, ఎల్లప్పటికీ ఆ నీటినిబట్టి ఎంత ఆయకట్టు కాష్ట్ అవుతుందో సర్వే నెంబర్లు నిర్ణయించి, ఆ ప్రకారం ఒక రిజిష్టరు ఉంచితే మంచిదికదా?

శ్రీ కె. వి. రంగారెడ్డి: హైదరాబాదుస్టేటుకు స్వతంత్రం లభించిన తరువాత, కాంగ్రెసుప్రభుత్వము ఏర్పడకముందు Interim Government ఉండెడిది. జె. యన్. చౌదరి, వెల్లోడి ఉండెడివారు. ఆ కాలములో ఇప్పుడు ఆ గౌరవసభ్యులు చెప్పినట్లు నేనుకూడ చెప్పినాను. ఒకేసారి ఏర్పాటు చేయాలని చెప్పాను. గజం నీరు ఉంటే ఫలాని నెంబర్లు, 2 గజాల నీరు ఉంటే ఫలాని నెంబర్లు, 3 గజాల నీరు ఉంటే ఫలాని నెంబర్లు అని ఈ విధంగా చేయాలని అప్పటి రెవిన్యూమంత్రిగారు ఆర్డర్లు వేశారు. సెటిల్మెంటువారు ప్రయత్నించారు. సాధ్యముకాలేదు. కొంతపని మిగిలిపోయినది. తరువాత కాంగ్రెసు ప్రభుత్వమువారు వచ్చి అది సాధ్యముకాదు అని గ్రహించి అమలులో పెట్టలేదు. సాధ్యము కాదని నా అభిప్రాయము కూడ. ఎంత నీరువస్తే, ఎన్ని ఎకరాలు పారుతుందో నిర్ణయించుట సులభముకాదు. చాల ఖర్చుతోకూడిన పని, కష్టమైన పని. అందువలన ప్రయత్నించలేదు. ఇప్పుడు అక్కడ ఉండే

ప్రజలకే అధికారము యిస్తే, వారు సరిగా చేయుటలేదంటే, మీ (ప్రజల) పనులు మీరే సక్రమంగా చేసుకోలేని స్థితిని తీసుకుపోతే, అది భగవంతుడే వచ్చి బాగుచేయవలెను గాని, ప్రభుత్వము ఏమియూ చేయలేదు. ప్రజా ప్రభుత్వములో మంచి నీతి కలగాలంటే ప్రజలలో నీతి ఉండాలి. నీతి లేనిదే మంచి ఫలితము కలుగదు. వారు నీతిగా ఉండేందుకు గౌరవసభ్యులు ప్రయత్నము చేయవలెనని కోరుతున్నాను.

తక్కావీలు యివ్వడం ఆలస్యం అవుతుందని ఆక్షేపించినారు. ఏ ఉద్యోగి ఆలస్యం చేస్తున్నాడో ప్రభుత్వదృష్టికి తెస్తే, ఆలస్యం జరగకుండా చేయుటకు ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను. తక్కావీలు 1½ కోట్లు మాఫీ చేశారు. 1952 సంవత్సరం వరకు యిచ్చిన తక్కావీలు, రు. 100 లకు తక్కువ పన్ను చెల్లించేవారికి మాఫీ చేశారు. అయితే దానివల్ల జాగీర్ లలో ఉన్న రియాయాలకు లాభము కలుగలేదని కొందరు చెప్పారు. నాకు తెలుసు. జాగీర్లలో ఉన్నవారికి తక్కావీలు యివ్వలేదు. తక్కావీలు యివ్వలేదుకనుక వారిమీద బాకీలేదు. బాకీ లేనప్పుడు, మాఫీ చేయకపోతే ఆ దోషము ఎవరిదో నాకు అర్థం కావడంలేదు. ప్రభుత్వానిది దోషములేదు. బాకీలేదు. మాఫీ లేదు

100 రూపాయలు, 100 రూపాయలకు తక్కువపన్ను ఉన్నవాళ్ళు ధనవంతులు అని అన్నారు. 100 రూపాయలు, 100 రూపాయలకంటె తక్కువ ఉన్నవాళ్ళు ధనవంతులా, లేదా అనే విషయంకూడ మాఫీ యిచ్చేటప్పుడు ఆలోచింపబడ్డది. 100 రూపాయలు పన్ను ఉన్నవాళ్ళు కొంతమంది ధనవంతులు అయి ఉండవచ్చు. 100 రూపాయలు ఉన్నవాళ్లు ధనవంతులలో ఉన్నారా, లేదా అని ప్రభుత్వం యిక్కడ నిర్ణయించలేదు సూత్రంమాత్రం చెప్పవచ్చు. "100 రూపాయలకన్న తక్కువపన్ను ఉన్నవాళ్ళు ధనవంతులు అయితే వాళ్ళకు మాఫీ యివ్వకూడదు" అని. అప్పుడు గౌరవసభ్యులు యింతకంటె ఎక్కువ వాదించేవారని నేను అనుకుంటాను. ధనవంతులా, కాదా అనే విచక్షణ చేయవలసిందని ఉద్యోగులపై విడువవలసి వస్తుంది. కలెక్టరు స్వయంగా చేసేవీలులేదు. ధనవంతులో, కాదో చిన్నఉద్యోగస్థులే నిర్ణయించవలసి వస్తుంది. అప్పుడు ధనవంతుల దగ్గర లంచంతిని ధనవంతుడుకాడని, వారికి మాఫీ యిచ్చినారని యింతకంటె ఎక్కువ గోలపెట్టే అవకాశం ఉంటుంది. ధనవంతులమీద యింకా ఎన్నో పన్నులు ఉన్నాయి. Income tax ఉన్నది. Surcharge ఉన్నది. సొమ్ముల మీద పన్ను ఉన్నది. చస్తే పన్ను ఉన్నది. ఇంకా ఎన్నో పన్నులు ఉన్నాయి. పూర్వం నేను practice చేసే కాలంలో నాకు ఎప్పుడైన కేసు వస్తే చాల విచారం కలిగేది. పన్నాలాల్ ఎన్ని కోట్లకు యజమానిగా ఉన్నాడు. కోటీశ్వరుడు, దమ్మిడీ కూడ ప్రభుత్వానికి చెల్లించడు. బీదరైతు

తిండికిలేనివాడు, 2 ఎకరాలు దున్నుకుంటే 50, 60 రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తున్నాడు. ఇది ఎక్కడి అక్రమమైన ప్రభుత్వం అని నాకు చాల బాధ కలుగుతూ ఉండేది. ఇప్పుడు ఆ బాధ పోయింది. వాళ్ళకు కూడ అనేక చిక్కులు కలిగించి, income tax అని, super tax అని, death tax అని అనేక tax లు వేసినారు. క్రమక్రమంగా ధనవంతులను రూపుమాపే tax లు కూడ వస్తున్నాయి. కనుక గౌరవసభ్యులు తొందరపడవలసిన అవసరంలేదు. ఆ మూర్గాన మనం పోతూనే ఉన్నాము. పోకపోతే విచారపడవలసిన అవసరం ఉండేది.

శ్రీ జి వీరయ్య : జాగీర్ రైతులు 100 రూపాయలు పన్ను చెల్లించే వారికి మాఫీ.........

మిస్టర్ స్పీకర్ : అడగడానికి వీలులేదు.

శ్రీ కె వి. రంగారెడ్డి : ఆ ఆక్షేపణలో పరస్పర విరుద్ధం ఉన్నది. జాగీర్ రైతులు తక్కావిలు ఏమి తీసుకోలేదు బాకీలేరు కనుక మాఫీ ప్రశ్నే వారికి వర్తించదు అని ఒక వైపున అంటున్నారు. రెండవ వైపున 50 వరకు మాఫీ చేయమంటున్నారు. ఇది పరస్పర విరుద్ధంగా ఉన్నది.

*(Sri G. Veerayya was seen standing)*

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. అడగనివ్వను. మధ్యలో disturbances ఎందుకు ? మీరు చెప్పినది వారు విన్నారు. ఏదైనా ఉంటే వారి notice కు తీసుకురండి. అర్జీ యివ్వండి.. కావలసినంత time ఉన్నది. మళ్ళీ వచ్చే ఏడాదిదాకా.

శ్రీ కె. వి. రంగారెడ్డి : నీళ్ళు యివ్వకుండానే పన్నులు తీసుకుంటున్నారని అప్పారావుగారు అన్నారు. అట్లా జరగదు. ఒకవేళ ఎక్కడైన అక్రమంగా ఉద్యోగులుచేస్తే చేసిఉండవచ్చు. దానికి నియమాలు ఉన్నాయి. Collector దగ్గర appeal చేయవలసి ఉన్నది. వాళ్ళు న్యాయం చేయకుంటే Board లో appeal చేసుకునే అవకాశం ఉన్నది. వాళ్ళు న్యాయం చేయకపోతే Minister దగ్గర revision కు కూడ అవకాశం ఉన్నది. ఇటువంటి ఆక్షేపణలు Demand అంగీకారం సందర్భంలో చేయడం సమంజసం కాదని మనవిచేస్తున్నాను. నియమాలు చక్కగా ఉన్నాయా, లేదా. ప్రభుత్వం వాటిని పాటిస్తున్నదా, లేదా అనేది చూడాలి గాని తప్పుగా అమలుజరిగినట్లయితే దానిని కారణంగా చూపించి Demand అంగీకరించకూడదని చెప్పడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను.

తొలుత భూస్వామికి తెలియకుండా చేసినారు కనుక అంతా రద్దుచేసి పునః భూములు కొలత చేయించవలసిందని అన్నారు. అది సరైన విషయం కాదు. ఫలానానాడు మేము వస్తున్నాం మీరంతా హైరు హాజరు ఉండండి. మీకు తెలియకుండా కొలత చేసుకుంటాము అని ప్రకటించి ఎవరూ లేకుండా చేయలేదనే విషయం గౌరవసభ్యులు నమ్ముతారని అనుకుంటాను. ఎవరికీ తెలియకుండా చేయలేదు. తెలిసిచేసినా, తెలియకచేసినా, 2 సంవత్సరాలలోగా తప్పు ఉంటే పై అధికారులకు "తప్పు ఉన్నది సరిచేయవలసిందని" application యివ్వవలె. Application యిస్తే తప్పుడు కొలత అయినప్పుడు దానిని సరిచేసే బాధ్యత అధికారులపైన ఉంటుంది. తెలియకనో, తీరకనో 2 సంవత్సరాలలోపల application పెట్టకపోతే తరువాతనైనా ఫలానా కారణాలవల్ల రెండు సంవత్సరాలలోపల తెలియపరచలేదని ప్రభుత్వానికి application పెట్టినవారిని కూడ విచారించమని order లు యిచ్చే అవకాశం ఉన్నది నా కాలంలో యిటువంటి application ఈవిధంగా వస్తే సకాలంలో పెట్టలేదని వదిలిపెట్టకుండా మళ్ళా కొలతలు వేయవలసిందని order లు యిస్తూనే ఉన్నాను. ఆ విధంగా సరిచేసుకోవచ్చుగాని మొదటినుంచి చివరివరకు రద్దు చేయమనడం సరియైన విషయం కాదు. దానివల్ల ప్రభుత్వం మీద ఎంతో ఖర్చుభారం పడుతుంది. ఆ విషయం కూడ దృష్టియందు ఉంచుకొనవలెనని గౌరవసభ్యులను కోరుతున్నాను. బందోబస్తు కాని స్థలాలలో సేద్యం చేసే వారికి అప్పు యివ్వడంలేదు అని ఆక్షేపణ చేసినారు. ఇది ఆక్షేపించదగిన విషయమే. ప్రభుత్వ దృష్టికి కూడ వచ్చినది. వారికి ఎందుకు అప్పులు లభించడంలేదో ప్రభుత్వం ఆలోచించి వారికి అప్పులు లభించే అవకాశం కలుగ చేయవలె. బందోబస్తు అయ్యేందుకు యింకా చాలా కాలం పడుతుంది. అంత కాలం వరకు వారు అభివృద్ధి చేసుకొనేదానికి ప్రభుత్వ సహాయం లభించక పోవడం తప్పు. తప్పకుండా లభించవలె. గౌరవసభ్యులు చెప్పకముందే ప్రభుత్వం ఈవిషయం గ్రహించి నియమాలను సవరిస్తేగాని వారికి అట్టి అవకాశం కలగదనే నిర్ణయానికి వచ్చి నియమాలను సవరణచేస్తూ ఉన్నది. అవి సవరణ కాగానే బందోబస్తు కాని స్థలాలలో సేద్యం చేసే వారందరికీ అప్పులు లభిస్తాయని మనవి చేస్తున్నాను.

అప్పారావుగారు కాంగ్రెసు అంటే జమీందారులు, ధనవంతులతో కూడిన సంస్థ అని అన్నారు. దానికి నేనేమి చెప్పదలచుకో లేదు. అది ఎవరితో కూడిన సంస్థో, కాంగ్రెసులో ధనవంతులు ఎంతమంది ఉన్నారో లెక్క పెట్టుకుంటే వారికే తెలుస్తుందని ఆశిస్తూ ఆ విషయమై నేను చెప్పకుండా వదలిపెడుతున్నాను. గ్రామాలలో regrouping చేస్తున్నారు. దానివల్ల వతందార్లు

కొంతమంది నిరుద్యోగులు అవుతున్నారని అన్నారు. తెలంగాణాగురించి నేను మనవి చేసినాను. గ్రామం ఎంతవరకు ఉంటే regrouping చేయవలె. ప్రత్యేక గ్రామం చేయవలె, రెండవ గ్రామంలో కలపవలెననే దానికి నియమాలు ఉన్నాయి. ఆ నియమాలప్రకారం చేయబడుతూ ఉన్నది. రెండూ కలిపి ఒకటే గ్రామం అయినసందర్భంలో యిద్దరు వతందారులు కావాలంటే వారికి దొరికే ప్రతిఫలం తక్కువ అనే ప్రశ్న మళ్ళీ ఉత్పన్నం అవుతుంది ప్రతిఫలం తక్కువ అయితే వారు సక్రమంగా పనులుచేసే దానికి అవకాశం లేకుండా పోతుంది. అక్కడ మోరుసీవతన్ లేదు. మోరుసీ వతన్ అయితే సాధ్యమైనంత వరకు తొలగించకుండా ఉండే ప్రయత్నం చేయబడుతున్నది. విధిలేనిచోట్ల మాత్రమే తొలగింపబడుతూ ఉన్నారు. Regrouping వల్ల ఎన్నిగ్రామాలు తక్కువ అయిన వని వారు లెక్క పెట్టినట్లయితే యిది చాల చిన్న సమస్య అని తేలుతుంది. ప్రభుత్వ పరిపాలన దృష్ట్యా అది అవసరమైనది గనుక ఆక్షేపణీయమైన విషయం కాదని మనవి చేస్తున్నాను.

Joint cultivation గురించి నియమాలు లేవు అన్నారు. నియమాలు యిప్పుడు చేస్తూ ఉన్నారు. Joint cultivation ఏవిధంగా చేయవలె, దాని విధానం ఏవిధంగా ఉండాలి ? అనేది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. వాటికి నియమాలు తయారవుతున్నాయి. ఆ నియమాల ప్రకారంగా cultivation జరుగుతుందని మనవి చేస్తున్నాను. రెమిషన్ యిస్తున్నారు. దానివల్ల లాభం కలగడం లేదు అని శెలవిచ్చారు. మాఫీలు యివ్వకూడదని వారు కోరినట్లయితే ప్రభుత్వం సంతోషంగా అంగీకరిస్తుంది. నష్టపడ్డవారికి మాఫీలు యిస్తే కొంత relief దొరుకుతుందనే ఉద్దేశ్యంతో యిస్తూ ఉన్నది. అనేకమంది గౌరవ సభ్యులు మాఫీలు యివ్వవలె, యివ్వవలె, ఇంతవరకు remission యివ్వలేదు అని ఎన్నోసార్లు ఆక్షేపించి ఉన్నారు మాఫీలు యిస్తే లాభం కలగడం లేదు అనే దాని అర్థం నేను గ్రహించలేదు. నష్టపడ్డవారికి మాఫీలు యివ్వడం అవ సరం అని, వారికి ప్రభుత్వం యిస్తుందని నేను మనవిచేస్తున్నాను.

మైనర్ ఇరిగేషన్ పనులకు సంబంధించి డబ్బును sanction చేసేందుకు గాను అధికారులకు చాలా తక్కువ అధికారము లున్నవని, అందువలన పనులు ఆలస్యంగా జరుగుతున్నవని చెప్పారు. అధికారులకు ఎక్కువ అధికారముల నొసగవలసిందిగా కోరారు. ఈ విషయమును వారు చెప్పకముందే ప్రభుత్వం గమనించిందని, వారికి ఎక్కువ అధికారముల నొసగినదని మనవి చేస్తున్నాను. బోర్డు ఎంతవరకైనా అంగీకరించవచ్చును, కలెక్టరు రు. 7,500 ల వరకు అంగీకరించవచ్చును; రెవిన్యూడివిజనల్ ఆఫీసర్ రు. 2,500 ల వరకు అంగీక రించవచ్చును; తహసిల్దారు ఒక వెయ్యి రూపాయిల వరకు అంగీకరించ

వచ్చును, B. D. O. రు. 2,500 ల వరకు అంగీకరించవచ్చును; టెక్నికల్ విషయాలకు సంబంధించి ఓవర్‌సీర్ ఒక వెయ్యి రూపాయిల వరకు అంగీకరించవచ్చు. ఈ విధంగా వారి అధికారములు పెంచబడినవి. కనుక గౌరవ సభ్యులు చెప్పినదానిప్రకారం పని ఇదివరకువలె అడ్డంకులు లేక, చురుకుగా జరుగుతుందని ఆశిస్తున్నాను.

శ్రీ పి. వి. రాజేశ్వరరావుగారు అనంతరామన్ కమిటీ శిఫార్సులపై ప్రభుత్వ మేమి ఆలోచిస్తున్నదని అడిగారు. అవి తొందరలోనే అమలులోకి వస్తాయని నేను మనవిచేశాను.

స్వాతంత్ర్యము పొందినతరువాత జాగీర్లు మొదలైనవి సమాప్తి చేశారు; కాని అన్నింటికి చెడు పునాది అయిన వతందారీ పద్ధతిని సమాప్తి చేయలేదేమని ఆక్షేపించినారు. దానినిగురించి నేను ఇంతకుముందే మనవిజేశాను. ఆంధ్రలో ఆ పద్ధతి రద్దు అయినది తెలంగాణాలోకూడ రద్దు చేయుటకుగాను బిల్లు సిద్ధమయినది. అది ఏ కారణమువలన యింతవరకు చట్టము కాలేదో మనవిజేశాను.

పటేల్, పట్వారీలకు stationery ఇవ్వలేమ అన్నారు. ఈ మధ్య కొంత ఆలస్యమైనది నిజమే. Paper దొరకకపోవడంవలన ఆ విధమైన పరిస్థితి పర్పడింది. ఇప్పుడు paper లభ్యమైనది. వారికి పంపడంకూడ జరిగింది. అందువలన గౌరవసభ్యుల ఆక్షేపణకు ఇప్పుడు అవకాశ ముండదనుకుంటాను.

తక్కావీలను ఇచ్చుటకుగాను ప్రస్తుతమున్న షరతులు చాల కఠినముగా నున్నవని Encumbrance Certificates రావడంలో చాలా కష్టములు సంభవిస్తున్నవని చెప్పారు. అవి సులభంగా దొరుకు పర్పాట్లు చేయవలసిందిగా కోరినారు. ఇంతకుముందుకూడ కొంతమంది సభ్యులు నాతో ఈ విషయమును చెప్పారు. దీనివిషయమై ఉన్న నిర్బంధములను తొలగించామని గౌరవసభ్యులకు తెలుపుతున్నాను. అసలు ఆ సర్టిఫికేట్సు తీసుకోకూడదని కొంతమంది సభ్యులు చెప్పారు. ఆ విధంగా జరగడం కష్టం. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుకు చాల నష్టము జరుగుతుంది. ఒకచోట గిరివిపెట్టినదానిపై ప్రభుత్వం గనుక డబ్బు యిచ్చినట్లయితే ప్రభుత్వానికి దానిపై హక్కు ఉండదు, అందువలన ప్రభుత్వం డబ్బు మరల వచ్చే అవకాశం ఉండదు. కనుక ఆ Certificates యొక్క అవసరం ఎంతయినా ఉన్నదని మనవిజేస్తున్నాను. మేము దానికొరకు ఏమి పరిష్కారము చేశామో చెబుతాను. తహసీల్దారు వద్ద వారు అప్పుకొరకు దరఖాస్తు పెట్టుకుంటే, తహసీల్దారుగారే స్వయముగా రిజిష్ట్రారుకు వ్రాసి సర్టిఫికేట్‌ను తెప్పించుకోవలసిందిగా చెప్పాము. దీనివలన అప్పు తీసుకొనువారు తిరగవలసిన

పనిగాని, యితర చిక్కులకు లోనుగావలసిన అవసరం కాని ఏమీ ఏర్పడదని మనవి జేస్తున్నాను కనుక దీనిని గురించి ఆక్షేపణ వుండదని నమ్ముచున్నాను.

ఖాస్రా ఫారములగురించి ఒకప్రశ్న వేసినారు. ఆవిధంగా ఎందుకు చేయవలసి వచ్చిందో నేను చెబుతాను. ఆంధ్రప్రదేశం ఏర్పడకముందు, తెలంగాణా ప్రాంతములో ఒకసారి కమ్యూనిస్టులు కొంత అలజడి చేసినారు. వారు హత్యలు మొదలైనపనులు చేసి తమ బలముతో ప్రజలను ఆకర్షించుకున్నారు. తామే పరిపాలన చేస్తున్నట్లుకూడ వారు గ్రామాలలో చెబుతూండేవారు. కాంగ్రెసుప్రభుత్వం పేదవారికి భూములను దక్కనివ్వరని వారు ప్రచారమును చేసినారు. అందువలన, ఈ ప్రచారమును ప్రజలు నమ్మకుండుటకుగాను మేము వుద్దేశపూర్వకముగా భూమిలేనివారు రిజిష్టరు చేయకుండగనే ఖాళీభూములను స్వాధీనము చేసుకొని సాగుచేసుకొనవచ్చునని, ముంతఖిల్లు కావచ్చునని అప్పటి నియమములద్వారా అవకాశమును కలిగించాము. దీనివలన లక్షలాది ఎకరములు పేదవారి స్వాధీనము అయినవి. ఆవిధంగా ఖాస్రా ఫారములు తయారు చేయమన్నాం. ఏ ఏ భూములలో ఎవరెవరు వున్నారో వారిపేర్లతో ఖాస్రా ఫారములు తయారైనవి. తరువాత, ఆంధ్రప్రదేశం ఏర్పడింది. శ్రీ కళా వెంకటరావుగారు రాగానే ఏమన్నారంటే—ప్రభుత్వానికి రిజిష్టరీఫీజు, స్టాంపుల వలన రావలసిన ఆదాయం పోయింది. దాదాపు 60, 70 లక్షల రూపాయల ఆదాయము ప్రభుత్వమునకు రాకుండాపోయింది; అందువలన ఎవరెవరైతే ఆవిధంగా ఆక్రమించుకుని, కొనుక్కున్నవారు వున్నారో వారు తాము ఆ భూములను సక్రమముగా కొనుక్కున్నట్లుగా నిరూపించుకుంటేనేగాని, ఆ భూములు వారి స్వాధీనము చేయవద్దు అని సర్క్యులర్ పంపించారు. **Tenancy Act** వస్తుంది, తమ భూములు ఎక్కడ ప్రభుత్వం లాక్కుంటుందో అని పెద్దపెద్ద భూస్వాములు అప్పుడు పేదవారి కనేకమందికి తమ భూములను యిచ్చివేసినారు. పరిస్థితులు యీవిధముగా వున్నవి, యీ సర్క్యులర్ వలన అనేకమంది పేదజనులు భూములనుండి తొలగించబడే ప్రమాదమేర్పడుతుందని వారిదృష్టికి తీసుకరాగానే, వారు వెంటనే పొరబాటు అయిందని stay order యిచ్చినారు. అందువలన గౌరవసభ్యులు తెలిపిన ఆక్షేపణ సరియైనదికాదని మనవిచేస్తున్నాను. చట్టమునకు వ్యతిరేకమైతే అయింది, తరువాత చూసుకుందామని మొదట మేము ఆవిధముగా చేసినమాట నిజమే. ప్రజలలో వున్న ఆ చెడు అభిప్రాయమును పారద్రోలవలయుననెడి వుద్దేశముతో మేము ఆ విధముగా ధైర్యముతో చేసినాము.

అది పొరబాటే. అయితే అప్పుడు తయారుచేసిన ఖాస్రా ఫారములో ఎవరెవరి పేర్లు అయితే వున్నవో—వారు స్టాంపు ఫీజు చెల్లించి రిజిష్టరు చేయక

పోయినప్పటికి—వారికి సక్రమంగానే ఆ భూములు అమ్మబడినట్లు ఎంచుటకు గాను ఒక Validation Bill తయారుచేయబడింది. అది కేంద్రప్రభుత్వమునకు పంపించబడింది. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు వారితో యీ విషయమై సంప్రదించుట జరిగినది. వారు అప్పుడు అంగీకరించారు. తరువాత మొన్న వారు—మీరు ఎలాగూ సీలింగు బిల్లు తెస్తున్నారు గదా! దానిని తీసుకువచ్చిన తరువాత దీనిని అసెంబ్లీలో ప్రవేశపెట్టవలసింది అని వ్రాశారు. మేము వారికి ప్రత్యుత్తరము వ్రాస్తున్నాము. అది బహుశా అంగీకరించబడుతుంది. శాసనసభలోకి వస్తుంది. ఏది ఏమైనప్పటికి stay order యివ్వడం జరిగింది. అందుకు వ్యతిరేకంగా ఎక్కడయినా ఏమైనా జరిగితే గౌరవ సభ్యులు దానిని ప్రభుత్వోద్యోగుల దృష్టికి గాని, ప్రభుత్వము దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

హక్కె మాలిఖానాగురించి వారు కూడా అంగీకరించారు. నేను యిది వరకే మనవిచేశాను. మరల చెప్పవలసిన అవసరంలేదు.

తరువాత, మరొక విషయమును చెప్పినారు. మైనరు యిర్రిగేషనుకు సంబంధించి వున్న 200 ఎకరాలు వుంటే అది రెవిన్యూవారి కిచ్చారని, కాని వారివద్దకు పోతే వారు P. W. D. కు పోవలసిందిగా చెప్పారని, P. W. D. వారు రెవిన్యూవారికి పోవలసిందిగా చెబుతున్నారని చెప్పారు. అయితే గౌరవ సభ్యులు కొంత పొరబాటుచేశారేమో అనుకుంటున్నాను. మొదటిది—200 ఎకరాల వరకు యింకా తెలంగాణాలో యివ్వలేదు. వంద ఎకరాల వరకే తీసుకోబడింది. అసలు రెవిన్యూనుండి ఎప్పుడు స్వాధీనం చేస్తారంటే, ఏ సోర్సు అక్కడ వుండెనో, ఆ విధంగానే దానిని బాగాచేసి, తరువాత రెవిన్యూవారికి స్వాధీనంచేస్తారు. అంతే గాని, తెగిపోయివుంటే తెగిపోయివున్నట్లుగా రెవిన్యూవారి స్వాధీనంచేయరు. అయితే పది ఎకరాలకు మించి అది బాగులేని పరిస్థితి వుంటే అది P. W. D. వారి స్వాధీనములో వుంటుంది. రిపేర్సు మొదలైనవి చేసి, మంచి పరిస్థితిలో వున్నట్లు తోచిన తరువాత దానిని రెవిన్యూవారి స్వాధీనము చేస్తారు. కనుక యీ విషయములో గౌరవ సభ్యులు కొంత పొరబాటుపడ్డారేమోనని నేను అనుకుంటున్నాను.

100 ఎకరముల కంటె తక్కువ భూమికి నీటినిచ్చే sources అన్నింటినీ బాగుచేసి రెవిన్యూవారి స్వాధీనం చేసిన తరువాత ఆవిధంగా 200 ఎకరాల వరకు కూడ రెవిన్యూవారి స్వాధీనం చేయాలనే proposal కూడ ఉన్నది. ఇందువల్ల ఆంధ్రలో వలెనే తెలంగాణాలో కూడ రెవిన్యూవారి స్వాధీనమవుతాయని నేను మనవి చేస్తున్నాను.

అడవులలో పశువులు మేసినట్లయితే cess తీసుకోవద్దని చాలమంది సభ్యులు చెప్పారు. ఇదివరకు cess చాల ఎక్కువగా ఉండేది. ఆంధ్ర ప్రదేశ్ అవతరించిన తరువాత శ్రీ తిమ్మారెడ్డిగారు కొన్ని సవరణలు తెచ్చి ఆ cess ను తగ్గించారు. అందువల్ల ఇప్పుడు నామమాత్రంగానే cess తీసుకుంటున్నారు. ఏడాదికి 2 cess లు, 4 అణాలు, 8 అణాలు— మహా ఎక్కువయితే ఒక రూపాయి తీసుకొంటున్నారు. ఇదేమీ పెద్ద cess కాదని మనవిచేస్తున్నాను.

"Rent Control విషయంలో కేసులను పరిష్కారం చేసే అధికారం రెవిన్యూ ఆఫీసరులకు ఉన్నది ; కాని అట్టి అధికారం కోర్టులకు ఇవ్వాలి." అని గౌరవసభ్యులు చెప్పారు ఇందుకు రెవిన్యూశాఖ సంసిద్ధంగా ఉన్నది. కాని, కోర్టులకుపోతే ఎన్ని చిక్కులు కలుగుతాయో గౌ॥ సభ్యులు ఆలోచించవలసి యున్నది. కోర్టులకుపోతే చిక్కులు ఏర్పడతాయి. రెవిన్యూ ఆఫీసరులకు అట్టి అధికారం ఇచ్చినట్లయితేనే కేసులు సులభంగా పరిష్కారమవుతాయనె ఉద్దేశంతోనే ఆవిధంగా చేయబడింది. **Revision appeal** మాత్రము కోర్టుకే ఉంచబడినది. ఇది ప్రజలకు చాల అనుకూలంగా ఉంటుందని భావించబడినది గౌ. సభ్యులు మళ్ళా అనుభవంగలవారితో ఆలోచించి కోర్టుకు యీ అధికారం ఇవ్వడం మంచిదనుకుంటే ప్రభుత్వదృష్టికి తేవచ్చు. అప్పుడు ఈ విషయం ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను. ఒకసారి కాదు, అనేకసార్లు ఆలోచించి యీ విధంగా చేశాము మొదటిలో **appeal** కు కూడా రెవిన్యూ అధికారులకే అధికారం ఉండేది. ఆ తరువాత, **appeal** కు అధికారం కోర్టులకు ఇవ్వబడినది. ప్రభుత్వోద్యోగులు లంచములు (రుష్వత్) తీసుకొంటారని చాలమంది గౌరవ సభ్యులు చెప్పారు. దీనిని గురించి ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు కాబట్టి నేను వారు చెప్పిన విషయాలే మళ్ళా చెప్పదలచుకోలేదు. ఒక కొత్తవిషయం మాత్రం చెబుతాను. అందరు కూడ రుష్వత్ తీసుకోకూడదనే అంటారు. ప్రభుత్వం అంటుంద, ప్రజలంటారు, గౌరవ సభ్యులు కూడ అంటారు. తీసుకోమని ఎవ్వరూ అనరు కాని రుష్వత్ తీస్కోకుండా చేయడానికి ప్రభుత్వం బుద్ధికి గోచరించిన సాధ్యమైన విధానాలనన్నిటినీ ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నదని గౌరవ సభ్యులు కూడ అంగీకరిస్తారని నేననుకొంటున్నాను. గౌరవ సభ్యులు దానికంటె ముందుకుపోయి ఆలోచిస్తే అది వేరు విషయం. వారు ఆలోచించి ప్రభుత్వానికి సూచించినట్లయితే సాధ్యమైనంతవరకు అమలుచేయడానికి ప్రభుత్వం వెనుదీయదని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను. లంచగొండితనమును తగ్గించడములో ప్రభుత్వంకంటె ఎక్కువ బాధ్యత గౌరవ సభ్యులకున్నదని నేను స్పష్టపరచుచున్నాను. అసలు లంచగొండితనమనేది రెండు విధాలుగా ఉంటుంది. ఉద్యోగులు తమ అధికారాలను దుర్వినియోగ

పరచి, ప్రజలను పీడించి తీసుకునే లంచం మొదటిరకము. ఇక ఉద్యోగులను పెడదారిని పట్టించి, తమ స్వార్థమును నెరవేర్చుకోడానికి ప్రజలే ఉద్యోగికి లంచమిచ్చే విధానం రెండవది. ఎవరికైనా ఒక **permit** కావలసివచ్చి ఉద్యోగస్తునిదగ్గరకు వెడితే 'నాకు ఈవేళ తీరుబడిలేదు, రేపురా, ఎల్లుండిరా' అని త్రిప్పి 10 రూపాయలు ఇస్తే permit ఇవ్వడం జరిగితే అది ఆ ఉద్యోగి తన అధికారాలను దుర్వినియోగపరచి లంచం తీసుకొన్నట్లవుతుంది. ఇక రెండవది, ప్రభుత్వపు అడవినుంచి వెల లేకుండానే కర్ర కొట్టుకుపోయి ఉపయోగించుకోవాలనే దురుద్దేశంతో ఆ అటవీశాఖ ఉద్యోగిదగ్గరకు ఏ రాత్రి సమయమందో వెళ్ళి 'ఇదిగో నీకు 100 రూపాయలు ఇస్తాను, రాత్రి పోయి కర్ర కొట్టి తెచ్చుకుంటాను' అంటే ఆ ఉద్యోగి 100 రూపాయలు తీసుకొని ఉపేక్షించినట్లయితే ఇది ఉద్యోగిని పెడదారినిపెట్టే లంచ మిచ్చినట్లవుతుంది.

ప్రభుత్వోద్యోగులు తమ అధికారాలను దుర్వినియోగంచేసి లంచాలు తీసుకోవడమును ప్రభుత్వము ఏవిధముగనైన మాన్పగలుగుతుంది కాని ప్రజలే తమ స్వార్థం కొరకు ఉద్యోగిదగ్గరకు అర్ధరాత్రి వేళ పోయి డబ్బు జేబులో వేసి, సాక్ష్యం లేకుండాచేసి కట్టెలు కొట్టుకుపోతే దానిని పట్టుకోవడమెట్లా? ఎవరో కట్టెలు కొట్టుకుపోయారనుకుంటాముగాని ఉద్యోగికి లంచము ఇచ్చినందువల్ల ఇట్లా జరిగిందని ఎవరికి తెలుస్తుంది? సాక్ష్యం ఎక్కడ ఉంటుంది? లంచగొండితనము నెవరు నిర్మూలించగలరు? ఈ ప్రభుత్వమే కాదు, బ్రహ్మాండమైన ప్రభుత్వం వచ్చినా, బ్రహ్మదేవుడే వచ్చినా, ప్రజలే తమ స్వార్థంకొరకు ఉద్యోగులకు లంచాలు ఇస్తుంటే- దానిని అరికట్టు సాధ్యంకాదని నేననుకుంటున్నాను. దీనిని చాలవరకు ప్రజలే సరిదిద్దాలి. గౌరవసభ్యులు అందుకు బాధ్యతతో ప్రయత్నాలు చేయాలి. వారు ప్రజలలో "ఈవిధంగా చేసినట్లయితే రాష్ట్రానికి నష్టం వస్తుంది కాబట్టి అట్లు చేయవద్దు" అని ప్రబోధం చేయాలి. ప్రజలలో మంచివర్తన అలవడునట్లు చేయాలి. ఏ ఉద్యోగైనా దుర్మార్గంగా నడుస్తుంటే పై అధికారులకు చెప్పి, తగు చర్యలు తీసుకొనునట్లు చేయుట గౌరవసభ్యులదై యున్నది, అంతేకాని, స్వార్థం కొరకు ఉద్యోగులను పెడమార్గం పట్టించినట్లయితే దేశానికి ద్రోహం చేసినట్లే అవుతుంది. అందువల్ల ప్రజలకు ప్రబోధంచేసి, వారిలో మంచిప్రవర్తన ఉండేటట్లుచేస్తేనె లంచగొండితనమనేది పోతుంది; లేకపోతే పోదు. నాలుగు సంవత్సరాలనుంచి ఫారెస్టు డిపార్టుమెంటు, ఎక్సైజు డిపార్టుమెంటు నా క్రింద ఉన్నాయి. ఇతరశాఖలలోకంటే ఎక్కువ లంచగొండితనం ఫారెస్టు, ఎక్సైజ్, పోలీసు శాఖలలోనే ఉన్నదనే విషయముతో నేనుకూడ అంగీకరిస్తాను. ఫారెస్టు, ఎక్సైజ్ శాఖల రెంటిలోనూ కూడ ఉద్యోగులు తమంతట తామే తమ అధికారాలను దుర్విని

యోగపరచి లంచం తీసుకోవడమనేది చాలవరకు పోయిందని నేను మనవిచేస్తున్నాను. ప్రజలు తమ స్వార్థంకొరకు లంచమిచ్చువిధానము ఇంకనూ పోలేదు దీనికి ఉదాహరణ ఏమంటే prohibition ఎంత గట్టిగా ప్రయత్నం చేస్తున్నా కేసులు ఎక్కువవుతూనే ఉన్నాయి. దొంగసారా తీయడం, దొంగతనంగా త్రాగడం మానలేదు. దీనికి కారణం ఏమిటి? ప్రజల దురభిప్రాయమువల్ల వారి ప్రయత్నంవల్లనే యీ నేరాలు ఎక్కువవుతున్నాయి. అక్కడవుండే పోలీసువానికి 4 రూపాయ లివ్వడం, త్రాగడం, పోలీసు పై అధికారులకు చెప్పకపోవడం జరుగుతోంది. పోలీసువారిమీద ఒత్తిడి తెస్తే ఈ సంవత్సరం 20 వేల కేసులు ఉంటే వచ్చే సంవత్సరం 50 వేల కేసులు అవుతాయి. ఆ వచ్చే సంవత్సరం కేసులు లక్షలసంఖ్యకు పెరుగుతాయిగాని తగ్గడంలేదు. 25 మంది సభ్యులలో 20 మంది సభ్యులైనా లంచములను గురించి విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వంకంటె ఎక్కువ బాధ్యత గౌరవసభ్యులకున్నదని నేను చెబుతున్నందుకు నన్ను క్షమించి, వారి ధర్మాన్ని నెరవేర్చవలసినదని సవినయంగా మనవిచేస్తున్నాను.

*శ్రీ జె. ఆనందరావు (మెట్పల్లి): ఒక స్వార్థపరుడు అర్ధరాత్రి సమయంలో ఫారెస్టు ఆఫీసరు దగ్గరకు వెళ్ళి 100 రూపాయలు యిచ్చి జంగిల్ అంతా కొట్టుకు పోతుంటే ఆ అధికారి తన కర్తవ్యనిర్వహణలో అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు కాదా? అది ద్రోహం కాదా?

మిస్టర్ స్పీకర్: దానికి జవాబు చెప్పారు. ఇద్దరూ బాధ్యులే అని చెప్పారు. ఒక అధికారియే బాధ్యులు కారు, ఆ విధంగా చేయకండి అంటారు. బాధ్యులుకారనే ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి: ప్రభుత్వం ప్రయత్నంచేస్తూనే ఉంది. గౌరవ సభ్యులు గోపిడి గంగారెడ్డిగారు లంచగొండితనం గురించి చెప్పిన తరువాత ఆదిలాబాదుజిల్లోలో మాల్ గుజారీ సస్పెండు చేసినప్పటికిని దానిని ఉద్యోగులు వసూలు చేస్తున్నారు అని చెప్పారు. అంటే ప్రభుత్వంవారు ధర్మం సక్రమంగా నెరవేర్చారనే అర్థం. ఉద్యోగులు ఎవరైనా అందుకు వ్యతిరేకంగా చేసినట్లయితే దానిని ప్రభుత్వదృష్టికి తెస్తే తప్పకుండా వారిపై చర్యతీసుకుని వసూలుచేయకుండా చేస్తారని మనవిచేస్తున్నాను. 'మజారియా మౌసులా' పద్ధతి తీసివేసి టౌటన్ హామ్ సిస్టము పెట్టారని వారు చెప్పారు. టౌటన్ హామ్ సిస్టము నాకు కూడా తలనొప్పిగా కనబడ్డదండి. ఏదో పద్ధతి అని ఇంగ్లీషువాని పేరుపెట్టి మంచి సిస్టము అని అంటున్నారు కాని నా అనుభవంవల్ల, రెండు సిస్టములు పరిశీలించినమీదట, అతి సులభమైనది ఉపయోగకరమైన సిస్టము హైదరాబాదులోని పాత సిస్టము అనిపించింది. టౌటన్ హామ్ సిస్టము ఉపయోగం నాకు

కూడా కనబడలేదు నేను బాధ్యతగల ఉద్యోగులతో ఈ విషయం అనేకసార్లు చర్చించాను. వారుమాత్రం అంగీకరించలేదు. ఇదే బాగుంటుందని అంటున్నారు. నాకు ఎంతో విజ్ఞానం ఉందనికాదు. గౌరవసభ్యుని వలెనే నేనుకూడా పాత సిస్టము బాగా ఉందనే అనుకుంటా. ఈ విషయం ఇంకా చర్చించి, టౌటన్‌హామ్ సిస్టము మంచిదికాదని అనుకుంటే పాత సిస్టమునే అమలులో పెట్టడానికి నేను మాత్రం ప్రయత్నిస్తాను. అయితే ఇది నా అధికారంలో ఉన్నవిషయం కాదు. నేను అనుకున్నట్లు పాత సిస్టము మంచిది, ఇది చెడ్డది కాకపోతే—

మిస్టర్ స్పీకర్ : తమ అధికారంలో లేకపోతే ఎవరి అధికారంలో ఉంది? కాబినెట్ అధికారంలో ఉన్నదా ? ఉద్యోగుల అధికారంలో ఉన్నదా ? ఉద్యోగుల అధికారంలో లేదుకదా—

శ్రీ కె. వి. రంగారెడ్డి : ఉద్యోగుల అనుభవంవల్ల వారి సలహాను తీసుకుని మంత్రిమండలి లెవెలులో ఈ విషయం ఆలోచించి. ఏది మంచిదైతే ఆ విధంగా పరిష్కారం చేస్తాము. నా వ్యక్తిగత అభిప్రాయంమాత్రం మనవి చేసాను. పూర్వకాలంలో ఏదైనా - ఎవరిమీదనైనా - షికాయత్ చేస్తే తక్షణం విచారణ జరిగేది, పరిష్కారం అయేది. ఇపుడు అట్లా జరగడంలేదని వారు అన్నారు. అది సరియైనది కాదని మనవిచేస్తున్నాను. పూర్వకాలం ఎట్లా ఉండేది నాకు తెలుసు. నా జీవితం అంతా ప్రభుత్వపరిపాలనలో మంచిచెడ్డలు చూడడంలోనే జరిగింది. అప్పటికంటె ఇప్పుడే చాలా చురుకుగా జరుగుతున్నాయి. అపుడు ఎవరైనా బాగా ధైర్యంతో తప్పు చేసేవారు. "నా బంధువు ఈ ఉద్యోగంలో ఉన్నాడు, ఆ ఉద్యోగంలో ఉన్నాడు, నేను ఏమిచేసినా నాకు ఏమీ కాదు" అనే ధైర్యంతో తప్పు చేసేవారు. ఇపుడు తప్పు చేసేవారుకూడా చాలా భయపడుతున్నారు. ఇపుడు తొందరగ విచారణ జరుగుతోంది, తొందరగా పరిష్కారం జరుగుతోంది. ఇంతకంటె తొందరగా జరుగకూడదనే భావం నాదికాదు. ఇంతకంటె ఇంకా తొందరగా జరుగవలసిందే. ఎవరిపైనైనా విచారణ జరగడానికి ఆయనను సస్పెండు చేసినపుడు ఆరు మాసాలలో విచారణ జరుగకపోతే ఆయన స్వయంగానే బహర్ అయిపోతాడు అని నియమాలున్నాయి. నేరస్థుని తప్పువలననే ఆరు నెలలలో విచారణ జరుగకపోతే తప్ప, ఆరు నెలల్లో విచారణ పూర్తిచేసి తీర్పు చెప్పాలని, ఇంక మేము పొడిగించము అని కఠినంగా మందలిస్తున్నాము. అందుచేత - సాధ్యమైనంత తొందరగానే జరుగుతున్నాయి. కొన్నిచోట్ల గ్రామాలలో ఉండే రిజిష్టర్లు మరాఠీలో ఉన్నాయి. వాటిని తెలుగులో మార్పించాలని కూడా ఒక ఆక్షేపణ చెప్పారు. ఇంతకుపూర్వమే చెప్పాను - నిన్ననే ముదనూరుకు పటేల్, పట్వారీ కాన్ఫరెన్సుకు వెళ్ళివుంటిని. ఇపుడు మరాఠీలో దస్తరాలన్నీ ఉన్నాయి, తెలుగు

నేర్చుకోవడానికి ఐదు సంవత్సరాలు గడువు ఇచ్చారు. ఈ ఐదు సంవత్సరాలలోనే తెలుగు చదువుకొని దస్తరం వ్రాయడానికి సిద్ధం అవుతాము కనుకనా. మా పిల్లలు దస్తరం వ్రాసేవరకు ఈ అవకాశాన్ని పొడిగించాలని వారు గోలపెడుతున్నారు. గౌరవసభ్యులు చెప్పినదానికంటె ఇటువంటి విషయాలలో వారి మాటకే ఎక్కువ విలువ ఇవ్వవలసి ఉంటుంది ఎందుకంటే అనుభవించేవారు వారు వారి తరఫున ప్రాతినిధ్యం వహించి చెప్పేవారు గౌరవసభ్యులు; అంతేకాని అనుభవించేవారు కారు. అనుభవించేవారు చెప్పేమాటలకు కొంత ప్రాధాన్యం ఇచ్చి, వారి పిల్లలు పెద్దలయేవరకు అవకాశం ఇవ్వకున్నా, 5 సంవత్సరాల తరువాత ఆరుసంవత్సరాలో, మరికొంతకాలమో, కొంత సమయం ఇచ్చి దస్తరాలు తెలుగులోనికి మారిస్తే బాగుంటుంది కాని ఆంధ్ర ప్రదేశ్ వచ్చింది కనుక మరాఠీలో ఉండరాదు, రేపు సాయంత్రానికే తెలుగులోనే ఉండాలంటే తప్పు అని నేను మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్యగారుకూడా మాట్లాడారు. వారు రివెన్యూబోర్డు విషయమై ఎక్కువగా చెప్పి ఉన్నారు. కలకత్తాలో ఉన్న ప్రకారంగా మార్చాలని అన్నారు. చాలా విషయాలు చర్చించారు. రెవెన్యూబోర్డును ఎత్తివేయాలా అనే సమస్య ప్రభుత్వం ఎదుట ఉన్నది. ఇక్కడ అధికారులను ఇతరరాష్ట్రాలకు పోయి అక్కడ ఏవిధంగా జరుగుతున్నది, దేనివల్ల లాభం జరుగుతున్నది, దేనివల్ల నష్టం జరుగుతుంది, ఇక్కడ జరుగుతుండే పద్ధతులకు ఏమి తేడాలున్నాయి విచారించి రిపోర్టు చేయాలని అన్నాము. దానిమీద వారు విచారించి రిపోర్టు ఇచ్చారు. బోర్డు ఉన్నరాష్ట్రములుకొన్ని, లేనిరాష్ట్రములుకొన్ని వున్నాయి. ఆ రిపోర్టు ప్రభుత్వపరిశీలనలో ఉంది. ఈ విషయం పరిష్కారం చేసేటప్పుడు గౌరవసభ్యులేసూచనలు ఇచ్చారో ఆసూచనలనుకూడా దృష్టిలో ఉంచుకుని పరిష్కారం చేయబడుతుందని వారికి మనవి చేస్తున్నాను. అనంతరామన్ కమిటీగురించికూడా వారు సెలవిచ్చారు ఆ విషయం ఇంతకుముందే మనవి చేశాను. తహశీలు ఆఫీసులను re-organize చేయవలసిందని అన్నారు. అవసరం ఉంటే తప్పకుండా ప్రభుత్వం చేస్తుంది పని చురుకుగా అవడానికి, తక్కువమందితో ఎక్కువపని అవడానికి ఏ పద్ధతి అవలంబించాలో ఆ పద్ధతినే ఎల్లప్పుడూ ప్రభుత్వం చేస్తుంది. వారు వివరాలు చెప్పలేదు. వివరాలను పంపితే, వారు పంపిన వివరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. పటేల్ పట్వారీలకు ఫారమ్ ఇవ్వలేదని అన్నారు. ఈ మధ్యనే ఇచ్చామని మనవి చేశాను. వారికి 6 రూపాయలు గ్రానీ ఎలవన్సు ఇవ్వాలని అన్నారు. గుంటూరు గ్రామోద్యోగులు పనిచేయడానికి నిరాకరించారని అన్నారు. ఆ విషయంకూడా మనవి చేశాను. నేను ఒక స్టేటుమెంటుకూడా ఇచ్చాను. మరల వివరములు చెప్పవలసిన అవసరం లేదు. ఒక్క

మాటమాత్రం చెబుతాను. ఇతర ప్రభుత్వోద్యోగులు తమ ఇండ్లు వాకిళ్ళు విడిచి ఏ స్థలానికి వేస్తే అక్కడకు పోయి పనిచేయవలసిన బాధ్యత ఉన్నది. అంతే కాకుండా ఏ ఇతరవృత్తిని వారు చేసే అవకాశం లేదు పటేల్ పట్వారీలు ఏ వృత్తినైనా చేసుకోవచ్చును. రాత్రి సెలవులేకుండా వేరే ఊరు పోయే వీలులేదుకాని పగలు అంతా ఇష్టంవచ్చిన పనులు చేసుకుని సంపాదించుకునే వీలున్నది. వారికి వీరికి చాలా తేడా ఉంది. కనుక గ్రానీ ఎలవన్సు వారికి లేదు. గుంటూరు జిల్లానుంచి వారి ప్రతినిధులు వచ్చినపుడు వారితో చెబితే దాదాపు వారు అంగీకరించారు. తిరిగి వెళ్ళి పనిలో చేరుతామనికూడా వారు ఒప్పుకున్నారు. కనుక వారికి కరువుభత్యం రు 6 లు పెంచే వీలులేదని వారితో మనవి చేస్తున్నాను.

పొగాకు పెట్టిన భూముల శిస్తులగురించి శ్రీ సుబ్రహ్మణ్యం ఏమో చెప్పినారని దానికి వ్యతిరేకంగా అమలుజరిగిందనీ వారు చెప్పినారు. ఈ విషయమై రికార్డులో యేమీ లేదు. వారి సమక్షములో ఏమి చెప్పినారో తెలియదు. అయినప్పటికిని మాల్ గుజారీ రాష్ట్రప్రభుత్వమునకు, కేంద్రప్రభుత్వమునకు సంబంధం ఉంది. కనుక మాల్ గుజారీకి సంబంధమైన విషయాలు ప్రభుత్వము వైపునుంచి వారికి ఏవైనా అవకాశాలు కలిగించవలసిఉంటే న్యాయమైన విషయాలు ఉంటే తప్పకుండా ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : శ్రీ సుబ్రహ్మణ్యంగారు వచ్చినప్పుడు వారు "మీకు పొగాకు అమ్ముడుపోయింది, డబ్బు యిమ్మన్నారు." "కాదు, అమ్ముడుపోలేదు" అని మేము చెప్పాము. సుబ్రహ్మణ్యంగారు చెప్పినదానిని **contradict** చేశారనికాదు. "శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు వచ్చారు, అమ్మకం జరిగిపోయింది. అంతా ఏర్పాటు చేశారుకదా ఎందుకు పన్నులు చెల్లించరు" అనగా "అది అమ్ముడుకాలేదు కనుక మీరు తీసుకోండి, డబ్బు ఇవ్వండి" అని అడిగారు.

మిస్టర్ స్పీకర్ : అట్లా ఏ ప్రభుత్వమైనా నడుస్తుందా ? సరుకు అమ్ముడు కాకపోతే మీరు తీసుకోండి అనవచ్చునా ? పన్ను చెల్లించడానికి దానికి సంబంధం ఏమిటి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : సైము ఇవ్వమని అడిగాము.

శ్రీ కె. వి. రంగారెడ్డి : అయినప్పటికిని ఇప్పుడు ఆ 'మాల్' పోయింది. 'మాల్ గుజారీ' పోయింది. ఇప్పుడు దానిప్రశ్న లేదు.

తరువాత రాజకీయబాధితులు చనిపోతే వారి వారసులకు భూమిని ఇవ్వాలని చెప్పినారు. నియమముల ప్రకారం ఇచ్చే అవసరముంటే తప్పకుండా

చేస్తాము. నియమములు లేకుంటేమాత్రం ప్రభుత్వం దానికి యేమీ చేయజాలదు. ఆ నియమములను కూడా సవరించే అవసరంఉంటే దానినికూడా సవరించడానికి ఆలోచిస్తాము. శ్రీ మాధవరావు దేశపాండేగారు ఉపన్యాసము చేశారు. వారు అనంతరామన్ కమిటీగురించి చెప్పారు. దానినిగురించి ఇంతకు ముందే జవాబు చెప్పాను. మదునూరులో 16 గ్రామాలలో సంగంధారా ఉందని శలవిచ్చినారు. నేను పటేల్ పట్వారిలతో కలెక్టరుతో విచారించాను. మొత్తంమీద చాలా ఎక్కువ ఉన్నది. వారు 16 గ్రామాలగురించి చెప్పారు. కాని ఇంకా ఎక్కువ గ్రామాలలో వివరాలతో కూడిన ఒక తఖ్తా నాకు ఇచ్చినారు. సర్ఫఖాస్ గ్రామాలలో, పేష్కారీ గ్రామాలలో, సర్కారీ గ్రామాలలో ఎట్లాఉందో తెలిపే వివరములతో ఒక తఖ్తా ఇచ్చినారు. సర్కారీ గ్రామాలలో ఉండేదానికంటె ఒకటికి 1½ రెట్లు పేష్కారీ గ్రామాలలో ఉంది. మదునూరు పేష్కారీగ్రామం. దానికంటె ద్విగుణం సర్ఫఖాస్‌గ్రామంలో ఉన్నట్లు తఖ్తాలో ఉంది. అయితే అనంతరామన్ కమిటీతో అవన్నీ పరిష్కారం అయిపోతాయి. దీనిని మళ్ళీ settlement చేసే అవసరంలేదు. ధారాలు ఎక్కువ ఉన్నవి పరిష్కారం అయిపోతవి. దానితో తృప్తిపడవలసినదని మనవిచేస్తున్నాను శ్రీ మాధవరావుగారు యీ మధ్య జారీచేయిబడిన నెం. 1724 జి. ఓ. వల్ల లాభం లేదనీ దాని ప్రకారం pending cases విచారించబడవనీ అన్నారు. వారు ఆ విధముగా తప్పు అర్థంచేసుకున్నారు. అట్లా కాదు. Pending cases చేరవని ఎందుకు మనవిచేయవలసివచ్చిందంటే శ్రీ కళా వెంకటరావుగారి కాలంలో జారీ చేసిన నెం. 1424 G. O. లో pending cases చేరుతున్నవని వారు చెప్పినారు. Pending cases లో చేరుతున్నవాటిని రద్దుచేయాలన్నారు. దానిని సవరించడానికి శబ్దములు pending case లో చేరవని మేము పెట్టవలసివచ్చింది. కాని రెండింటినీ కలిపి చదివితే 14 వ నంబరు సర్క్యులరు ప్రకారం ఏ భూములైతే పంచబడ్డాయో వాటిని అట్లాగే ఉంచవలసినదనీ 14 వ నంబరు సర్క్యులరు ప్రకారంగానే వారి పట్టాలు పరిష్కారం చేయవలసినదనీ దాని అర్థం. అందువల్ల నష్టం కలుగలేదు. లాభం కలిగించడానికే సవరణ తీసుకువచ్చాము. రెండూ కలిపి చదివితే సరియైన అర్థం వారికి తెలుస్తుంది. వతనుదార్లను తీసివేయడానికి ఏమీ ప్రయత్నం చేయడంలేదన్నారు. దానిని గురించి చెప్పాను. బలూతదారులకు సరియైన ప్రతిఫలం యివ్వడం లేదన్నారు. వతనుదార్ల సమస్యతోనే బలూతదార్లు, సేత్ సింధీలు మొదలగువారందరి సమస్య ఒకేసారి తస్వీ అయిపోతుంది. మైఫూస్ కౌలుదార్ల ఖబ్జా ఖాయంగా ఉంచవలెనన్నారు. మైఫూస్ కౌలుదారుల సమస్య ఆంధ్రలో లేదు. తెలంగాణాలో మాత్రం ఉంది. తెలంగాణాలో వారి ఖబ్జా తొలగించకూడదని కఠినమైన నియమము లున్నవి. తొలగించినట్లయితే మళ్ళీ భూమి ఇప్పించడానికి తహశీల్దారుకు

డిప్యూటీ కలెక్టరుకు అధికారం ఇచ్చినారు. వారు పరిశీలన చేసినతరువాత revision హైకోర్టులో చేసే అవకాశం పెట్టినారు. అవి జరుగుతూనే ఉన్నాయి. అనేక కేసులు పెడుతున్నారు. అవి పరిష్కారం అవుతున్నవి కాని ఒకరు భూమి నుండి తొలగించినతరువాత తొలగించబడ్డవారు ఏమీఅనకుండా ఇంట్లోకూర్చుంటే మాత్రం ప్రభుత్వానికి స్వప్నం రాదు. ఖానూను కాగితాలమీదనే ఉండిపోతుంది. వారికి నష్టం కలిగేపోతుంది. ఖానూన్‌లో ఒక సిద్ధాంతంఉంది. [illegible] ఎవరైతే ఏమీ చేయకుండా ఊరుకుంటారో వారికి ఖానూన్ ఏమీసహాయము చేయజాలదు అనే సూత్రం ఉంది. దానిని కొంచెం ఆలోచించవలెనని మనవిచేస్తున్నాను. మదునూరు సబ్-తహశీల్‌లో అమలా మొదలైనవి లేవన్నారు. నాకు కూడా తెలుసును. చాల తక్కువ ఉన్నది. ప్రభుత్వము దానిని పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తున్నదని నేను మనవిచేస్తున్నాను. తరువాత, గోదావరిలంకలలో ఉండేవారు కష్టపడుతున్నారు. వారి కష్టాలను తొలగించవలసిందని చెప్పారు అది నిజమే. వరదలవలన వారు నష్టపడుతున్నారు. వారి కష్టములను తొలగించడానికి ప్రభుత్వము సర్వవిధములా ప్రయత్నము చేస్తున్నది. ముందు అటువంటికష్టములు కలుగకుండా ప్రభుత్వము చేస్తున్నదని మనవిచేస్తున్నాను. వారిని, వాళ్లను మెట్టస్థలాలకు మార్చడానికి ఎక్కడైతే అవసరమో అక్కడివారిని మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. భూములను సర్కారువారు తీసుకున్నప్పుడు ప్రతిఫలం ఇవ్వాలన్నారు దానికి చట్టమే ఉన్నది. ఎక్కడైనా తీసుకున్న భూములకు ప్రతిఫలం దొరకకపోతే ప్రభుత్వదృష్టికి తెస్తే ప్రభుత్వం వారికి ప్రతిఫలం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను. తరువాత శ్రీ జి. లచ్చన్నగారు మాటలాడారు. వారు తమ లెవెల్‌కంటె చాల క్రిందికి వచ్చి దూషించారు. అయితే నేను వారివలెనే నేను ఉండే స్థాయికంటె క్రిందికిపోయి దానికి ప్రత్యుత్తరం ఇచ్చేటందుకు నేను సిద్ధంగా లేను. వారికి భగవంతుడు మంచి ఆలోచన కలిగించవలెనని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఇంతకంటే జవాబు ఇవ్వదలచలేదు. శ్రీకాకుళం జిల్లాలో చాలా ఇండ్లు తగులబడిపోయాయన్నారు. నిజమే. నేను హోం మంత్రిగా ఉన్నప్పుడు ప్రతిదినము ఇండ్లు తగులబడిపోయినట్లు రిపోర్టులు వస్తూండేవి. ఇప్పటికీ నాకు ఒక కాపీ వస్తున్నది. ఎప్పటికీ కాలకుండే విధం ఆలోచించవలెను గాని అగ్నిమాపక స్టేషన్లవల్ల ఏమవుతుంది ? హైదరాబాదు ప్రక్క ఊరిలో యిండ్లు తగులపడిపోతూ ఉంటే యింజను వచ్చే లోపల దగ్ధం అయిపోతుంది. దానివల్ల లాభంలేదు అనే అభిప్రాయంతో ఉంటిని. నేను ఆ అభిప్రాయం హోంమంత్రిగారితో చెప్పాను. వారు ఊరు ఊరుకి ఒక అగ్నిమాపకదళం పెట్టినా యీ నష్టంనుండి విముక్తిరాదనే అభిప్రాయంతో ఏకీభవించారు. అయినప్పటికీ సాధ్యమైనంతవరకు అన్ని తాలూకాల

లోను అగ్నిమాపక స్టేషనులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు గత సంవత్సరం కొన్నిస్టేషన్లు పెట్టినాము. ఈ సంవత్సరం బడ్జెటులో కూడా కొంత సొమ్ము కేటాయించి ఉండవచ్చు. తరువాత **Low Income Group** ఇండ్ల గురించి చెప్పారు. దాని విషయం ఒక portfolio తో ఒక మంత్రిగారు ఉన్నారు. ఆ సందర్భములో ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మనవిచేస్తున్నాను. బకాయిల డబ్బు ప్రభుత్వం వసూలు చేసినారంటున్నారు వారు ఒకప్పుడు మంత్రిగా ఉండికూడా బకాయిలన్నీ వసూలుచేయవద్దనడం నాకు ఇంకా అర్థం కాలేదు. బకాయిలు ఒక సంవత్సరం వసూలుచేయవద్దంటే వచ్చే సంవత్సరం కూడా డబ్బు రాకుండాపోతుంది. బకాయిలు తప్పకుండా వసూలుచేస్తారనే భయం ఉంటేనే ఎప్పటిదప్పుడు చెల్లిస్తారు. మాఫీ అవుతుందంటే చెల్లించరు. ఈమధ్య తక్కావి $1\frac{1}{2}$ కోట్ల రూపాయలను ప్రభుత్వము మాఫీచేసినది తరువాత అన్నదమ్ముల పంపకం కేసు ఒకటి నా దగ్గరకు వచ్చింది. తమ్ముని భూమిమీద ఏడు వేలరూపాయల తక్కావి ఉన్నది. దానిలో సగము ఇవ్వవలెనని తమ్ముడు అడిగితే అన్న ఈ విధముగా అన్నాడు—"తక్కావి సర్కారు యిచ్చిన డబ్బు మళ్ళీ చెల్లించబడుతుందా ? మాఫీ అయిపోతుంది. నేను ఎందుకు చెల్లించాలి ?" నాకు ఆశ్చర్యమైనది. మాఫీ చేసినందువల్ల ప్రజలలో యీ విధమైన అభిప్రాయిములు కలిగాయి. ప్రభుత్వము డబ్బు మాఫీ చేసేది ప్రజల శ్రేయస్సుకొరకు కాదు. దానివల్ల ప్రజలకు నష్టం కలుగుతుందనే అభిప్రాయం నాకు కలిగింది.

బకాయీలు మాఫీ చేస్తామనే అభిప్రాయము ప్రజలలో కలుగనివ్వక పోవడమే రాష్ట్రానికి శ్రేయస్సు అని మనవిచేస్తున్నాను. జిల్లాపరిషత్తుకు అధికారాలు ఇవ్వలేదని అన్నారు. అది తప్పు. ఇస్తున్నారు. అధికారాలు కొంచెము చూసి ఇవ్వాలని నా వ్యక్తిగత అభిప్రాయము. తాలూకా సమితులలో గాని, పరిషత్తులలో గాని అనుభవము కలిగినవారుండి మంచిగా పని చేస్తారనిమాత్రము నేను నమ్మను. గౌరవముగా తమ బాధ్యతలను గుర్తించినవారెప్పుడూ "ఈ వెట్టిపనులకు మనమెందుకు, పోదాములే, వాడు 'తూ', వీడు 'తూ' అని అంటూవుంటారు. పోవద్దు, ఇంటిలో కూర్చుందాము" అని కూర్చుంటారు. ఎక్కడ పనిలేక ఆవారాగా తిరిగేవాళ్ళే పోయి "నాకు ఓటు ఇయ్యి, నాకు ఓటు ఇయ్యి, నీ కాళ్ళు మొక్కుతా, నీ బానిసవుతా" అని ఓట్లు సంపాదించుకొని ఎన్నుకోబడ్డారు. అందరు అలా ఎన్నుకోబడ్డారని అనను. చాలామంది అలా వచ్చినవారే. వారు చేసే దౌర్జన్యాలు వెనుక పటేలు, పట్వారీలు కూడ చేయలేదు. ఇప్పుడే నా వద్దకు మిసలు (file) వచ్చింది. అధికారాలన్నీ సమితులకు, పరిషత్తులకు ఇవ్వాలని అన్నారు. నేను ముఖ్యమంత్రి గారితో ఆలోచించి తర్వాత సంతకము పెడతాను. ఇవాళ వారివద్దకు పోయి ఆలోచించి సంతకము పెడతాను. అయితే అధికారాలు ఇవ్వవలసిన అవసరము

చాలా ఉంది. అందుకొరకే వీటిని ఏర్పాటు చేసుకొన్నాము. కొంచెము ఆలోచించి ఏ సమితులకు ఇవ్వాలి, ఏ పరిషత్తులకు ఇవ్వకూడదు అని చూసి అధికారాలు ఇస్తే బాగుంటుందేమో అని అనుకొంటాను. అయినప్పటికి ఇప్పటికే చాల అధికారాలు ఇచ్చివున్నారు. "ఎవరికి ఇవ్వాలో, ఎవరికి ఇవ్వకూడదో; అని ఆలోచిస్తూవుంటే ఎప్పటికీకూడ వారికి పనిచేసేశక్తి రాదు, ఇచ్చేయండి" అని నెహ్రూగారుకూడ అన్నారు. కొంచెము నష్టమువచ్చినా సరే, కొంతమంది జైలుకుపోయినా సరే అధికారాలను ఇచ్చి అజమాయిషీ చేయండి అని ఇక్కడ ఒక ఉపన్యాసములో నెహ్రూగారు చెప్పారు. ఆ దృష్టి కూడ ఒకటి ఉంది. నెమ్మదిమీద ఇద్దామనే దృష్టి ఇంకొకటి ఉంది. మంచి దేదో చూసి దానిని అవలంబించవలె. Minor Irrigation Works ను కూడ ఇచ్చేందుకు proposals వస్తున్నవి. అవికూడ యిచ్చివేయబడుతవి. బంజర్ల విషయము చాల విపులముగా చెప్పారు. నేను చాల విపులముగా మనవి చేశాను. ఎంతమంది చచ్చారో చూపిస్తే అప్పుడు కరువు వచ్చిందని ప్రభుత్వము ఒప్పుకొంటుంది అని అన్నారు. మరెవరయినా అంటే ఒప్పుకొందును గాని వారు—మంత్రిపదవిని చేసినవారే—ఇలా అనడము నాకు చాల ఆశ్చర్యము కల్గించినది. ప్రజలు చస్తేనే కరువు వచ్చిందని ప్రభుత్వము నమ్మదు మంచి పరిస్థితులు ఉండవచ్చు. కలరా వచ్చి గాని, మరొక రోగమువల్లగాని చాలమంది చావవచ్చు. మనుష్యులు చచ్చుటకు, కరువుకు ఏమీ సంబంధము లేదు. ఆహారము దొరకకుండాపోవడమే కరువుగాని మనుష్యులు చచ్చేది కరువుకు కారణము కాజాలదు. సామాన్యముగా తక్కువపంట పండితే ప్రభుత్వము సహాయము చేస్తున్నది. మంత్రులుకూడ ప్రజలలోనివారే. వీరికికూడ ప్రజలతో సన్నిహితసంబంధము కావలసి యున్నది. ప్రజల ఆదరణ లేకుండా వుంటే వీరు మంత్రిపదవులలో యుండజాలరు. తరువాత గౌరవ సభ్యులు మునుస్వామి మాట్లాడినారు. బంచరాయి పంచడము గురించి చెప్పారు అదికూడ మనవి చేశాను. Political sufferers గురించి మనవి చేశాను. శిస్తుమాఫీ సందర్భములలో శిస్తు ఎంత ఇవ్వాలనే విషయమును ముందుగా ప్రకటిస్తే బాగా వుంటుందని సలహా ఇచ్చారు. ఆ సలహా బాగా వున్నట్లు కనబడుతోంది. పన్నువసూలు చేసేదానికి 15 రోజులు, 20 రోజులు ముందుగానే ఏరైతు ఎంత శిస్తు ఇవ్వాలనే వివరాలతో ఒక లిస్టును కట్టేందుకు ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. Political sufferers కు భూములిస్తే వారు court కు పోవలసివస్తున్నదని అంటున్నారు. ఇక్కడ మన గౌరవ సభ్యులే పరస్పర విరుద్ధమైన విషయాలను వ్యక్తపరుస్తున్నారు. ఎవ్వరిని బేదఖలు చేయవద్దని ఒకరు అంటారు Political sufferers కు భూములివ్వాలని ఒకరు అంటారు. Political sufferers కు ఇచ్చిన భూములను

ఎవరయిన ఆక్రమించుకొనివుంటే- వారిని బేదఖలు చేయకుండా వుండడ మెట్లా? బేదఖలు చేసేవాళ్ళను చేస్తాము. చేయనివాళ్లను చేయము. Political sufferer అవునో కాదో కాని land sufferer మాత్రము అవుతున్నాడు. ఈ విషయమే నాకు గోచరించే ఒక file లో వ్రాశాను. సాధ్యమయినంత వరకు తొలగించేదానికి ప్రయత్నము చేస్తున్నాను.

తరువాత లక్ష్మీనారాయణగారు మాట్లాడారు. మాల్ గుజారీ సిస్టమ్‌ను మార్చాలని అన్నారు కాని ఏవిధముగా మార్చాలో సూచనలు ఇవ్వలేదు. మంచి సిస్టమ్ ఏదయినా వారు సూచిస్తే ప్రభుత్వము తప్పకుండా ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. "బలూతాదార్ల ఈనాములు వారి స్వాధీనములో లేవు అని ఇతరుల స్వాధీనములో వున్నవని వీరుమాత్రము పనిచేస్తున్నారని అన్నారు. అది తప్పు. ఇదివరకు కొన్ని కేసుల విషయములో మేము తీర్పు చెప్పాము. బలూతాదార్ ఈనాము అంటే జీతముతో సమానమని అర్థము. జీతములేని వ్యక్తి వట్టిగనే పనిచేయడు కనుక జీతము క్రింద యిచ్చే బాధ్యత ప్రభుత్వముపై వుంటుంది. అటువంటి భూమి ఎవ్వరి స్వాధీనములోనున్నా తప్పకుండా తొలగించి ఇచ్చే అధికారము రెవిన్యూ అధికారులకు వుంటుంది. ఆ ప్రకారము ఇప్పిస్తున్నాము, ఒకవేళ ఎక్కడైనా ఆక్రమించుకొనివుంటే మా దృష్టికి తీసుకొనిరండి. తప్పకుండా ఇప్పిస్తాము. కమ్యూనిటీ భూమి పోతోందని ఇంకొక ఆక్షేపణచేసినారు అది ఎవరి స్వాధీనములోవున్నా సరే 1724 జి. ఓ. ప్రకారము తొలగించమని కఠినముగా నియమము చేయబడింది. ఒక వైపున కమ్యూనిటీ భూమి పోతోందని అంటారు. మరొక వైపున ఏ భూమినుంచి అయినా సరే తొలగించవద్దని అంటారు. అనడము సులభమే కాని దాని అమలు పరచుట కష్టముగా వుంటుంది. ఎంతవరకు ఆచరణయోగ్యమని ప్రభుత్వము దృష్టిలోవుంచుకొని సమంజసముగా అమలుజరుపుతుందని మనవిచేస్తున్నాను. గైరానులు పోతే పశువులు ఎక్కడవుండాలని కొందరు ప్రశ్నిస్తే మరికొందరు గైరానులు వుంచుకొని ఏమిచేస్తారు. ఆంధ్రలో గైరాను ఎక్కడుంది. గైరానులను పంచివేయాలని మరికొందరు అన్నారు. గైరాను భూములను 10% వుంచి మిగిలినవాటికి పట్టా లివ్వమని ఇదివరకే చెప్పాము. 10% కంటె ఎక్కువగా బీదవారు 1954 పూర్వము స్వాధీనముచేసుకొన్నట్లయితే వారికి కూడ పట్టా లివ్వమని నెం. 14 జి. ఓ. లో చెప్పాము. ఇక్కడనే పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు కలవారు వున్నారు. ప్రభుత్వము చేసిన నియమాల ప్రకారమే ప్రభుత్వము నడుస్తున్నది. కౌలుదారులను తొలగించితే వారికి ఖబ్జా ఇప్పించవలెననే అధికారములు తహశీలుదార్లకు, డిప్యూటీ కలెక్టర్లకు ఇచ్చారని, అది తప్పు అని అన్నారు. వారు ఖానూన్ తెలుసుకోరు. వారికి అధికారము ఎందుకు ఇవ్వాలి అన్నారు. కౌలుదారులను తొలగిస్తే కోర్టుకు

పొమ్మని చెప్పమనే అర్థమవుతున్నది. అది ఎంత సమంజసమో వారు ఆలోచించ వలసియున్నది. తొలగించబడిన బీదవారికి కోర్టుకుపోయి భూములను రాబట్టు కొనే శక్తి వుంటుందా అని ఆలోచించాలి. ఈ విషయాలన్నీ గుర్తించే తహశీలు దార్లకు డిప్యూటీ కలెక్టర్లకు అధికార మిచ్చాము

జాయింటు కలెక్టర్లకు స్వతంత్రమైన అధికారాలు ఉండవలెనని వారు సెలవిచ్చినారు. అది చాలా అవసరమైన విషయమే అనుకుంటాను ప్రభుత్వము యీ విషయమై ఆలోచిస్తున్నదని నేను వారితో మనవిచేస్తున్నాను బోర్డు ఉండవలెనని వారు సెలవిచ్చినారు. కాని ఇతర సభ్యులు బోర్డును తీసివేయవలె నన్నారు. అది తీసివేయవలెనా, ఉంచవలెనా, ఏమి చేయవలెను అనేది ఆలోచనలో ఉంది. కనుక దానివిషయం యిప్పుడు చెప్పవలసిన అవసరంలేదు వారు చెప్పిన విషయములను కూడ దానినిగురించి ఆలోచనచేసేటప్పుడు దృష్టి యందు ప్రభుత్వానికి వస్తుందని మనవిచేస్తున్నాను. పన్నులు ఎక్కువచేసినారని సెలవిచ్చినారు. దానినిగురించి మనవిచేశాను. బకాయలు 1,46,000 రూపా యలు యీ సంవత్సరం వసూలుచేసినారని నేను మనవిచేసి ఉంటిని. అది చాల అన్యాయమని వారు సెలవిచ్చినారు. ఆస్థిపాస్తులను జప్తుచేయవద్దని instructions ఇచ్చినాము. ఆస్తులను వేలంవేసి సాధ్యమైనంతవరకు వసూలు చేయ కూడదు. స్థితి ఉన్నవాళ్ల దగ్గరనే వసూలుచేయాలి, రానివాళ్లు ఉంటే వారకి అవకాశం యివ్వవలసినదని instructions యిచ్చాము. ప్రతిసంవత్సరం ఒక కోటి బకాయి పెరుగుతూ ఉంది. ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు బకాయిలు వసూలు అయిందంటే సంతోషపడవలసినదేకాని విచారపడవలసిన అవసరంలేదు. నేను ఒక విషయం సభవారి దృష్టికి తేదలచుకున్నాను. కరి నంగా వసూలు చేయడం తప్పుకాదు. ఒకకాలుకి పెద్ద వుండు పుట్టి కాలు కొట్టేస్తేనేకాని మనిషి చచ్చిపోతాడని తెలిసిన డాక్టరు ఆ కాలును కొట్టివేయక పోతే అతడు సరైన డాక్టరు కాడు. దుర్మార్గుడైన డాక్టరుగా ఎంచవలసి వస్తుంది. రోగి "అయ్యో నా కాలు కొట్టవద్దండి" అంటే డాక్టరు విన్నట్లయితే ఆ డాక్టరు చాల తప్పుచేసినవాడు అవుతాడు. ప్రాణ రక్షణకోసం కాలు కొట్టి వేయవలసిన అవసరం ఉంటే కొట్టివేయవలసినదే. బకాయిలు ఒకేసారి చెల్లించినట్లయితే రైతు సర్వస్వతంత్రుడుగా ఉంటాడు. లేకుంటే చప్రాసీ మొదలుకొని అందరికిని దీనుడుగా ఉండవలసివస్తుంది. ఎప్పుడూ నష్టమును అనుభవిస్తూ ఉంటారు. గౌరవ సభ్యులు ఎప్పుడూ అప్పులతో పీడితులు కానందువల్ల అనుభవము లేనట్లు ఉంది, అందువల్ల గౌరవసభ్యులు ఆవిషయం ఆలోచించవలెనని మనవిచేస్తున్నాను. బీదవారు కష్టపడకూడదనే సిద్ధాంతమును ప్రభుత్వము అంగీకరించే యీ ప్రయత్నం చేస్తున్నదని మనవిచేస్తున్నాను.

భూముల పంపిణీగురించి వారు శలవిచ్చినారు. హక్కోమాలికానా గురించి శలవిచ్చినారు. దానిని గురించి ఇదివరకే మనవిచేశాను. ఎక్సైజు ఆదాయము ప్రభుత్వమునకు పెరుగుతుంది. హక్కే మాలికానా తీసుకునేవారికి తగ్గుతుంది అన్నారు, ఇది తప్పు. బహుశా ఈ విషయం వారి దృష్టి లో లేదనుకుంటాను చెట్లు రెండు సంవత్సరములకు ఒకసారి గీయబడుతవి. ఈ సంవత్సరానికి చెట్లుగీస్తే ఆదాయము వస్తుంది. రేపటిసంవత్సరం ఏమీ రాదు. గీయని సంవత్సరం ఆదాయం వారు లెక్కపెట్టుకున్నారనుకుంటాను. మొత్తం ఆదాయంచూస్తే ప్రభుత్వఆదాయం ఎంత ఉందో అంత ఆదాయము హక్కే మాలికానా రైతులకు వచ్చేది పెరుగుతున్నది. పూర్వకాలంలో ప్రభుత్వము హక్కే మాలికానా ఇవ్వకుండా స్వయముగా వసూలు చేసు కుంటే బాగా బలవంతులకు ముస్తాజర్లు 20%–30% హక్కే మాలికానా ఇస్తూఉండేవారు. బీదవారికి నష్టం తొలగించడానికి హక్కే మాలికానా ప్రభుత్వానికి యిస్తేనే నంబరు వేయాలి, లేకుంటే లేదన్నారు. ప్రభుత్వము వచ్చిన తరువాత బీదవానికిగాని, ధనవంతునికిగాని ప్రతివానికి ఇవ్వబడుతున్నది. కనుక వారు చూడడములో వారికి పొరపాటు కలిగిందని నేను భావిస్తున్నాను. ముంతఖబీ కారవాయి వ్యవహారంలో ఆలస్యం అయితే అది తొలగించబడుతుంది. రసీదులగురించి వారు శలవిచ్చినారు. దానిగురించి ఇదివరకే మనవి చేశాను పశువులకొరకై భూములు విడిచిపెట్టవలెనన్నారు. దీనివిషయంలో ప్రభుత్వానికి కొంచెం కష్టంగానే ఉన్నది. ఒకవైపు జాయింటు సెలెక్టుకమిటీలో ఏమంటారంటే పశువుల మేతకొరకు ఏమీ ప్రత్యేకించకుండా అంత భూమికీ సీలింగు పెట్టాలంటారు. రెండోవైపు పశువుల మేతకు భూమి ఉండాలంటారు. పరస్పర విరుద్ధమైన అభిప్రాయములు వస్తున్నవి. ప్రభుత్వం ఈ రెండు అభిప్రాయములను దృష్టియందు ఉంచుకొని పరిశీలిస్తుంది. గౌరవసభ్యుల ఎదుట ఆ సమస్య ఉందికనుక అందరూ ఏవిధముగా పరిష్కారము చేస్తారో ఆవిధముగా అమలు జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. మనుష్యులు పెరుగుతున్నారు, పుట్టుక ఎక్కువైనది. కనుక ప్రతిశాఖలోకూడా దానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని వారు అంటున్నారు. నేనుమాత్రం ఎంతోమంది పుట్టడంవల్ల తిండి గింజలు తక్కువైనవని నమ్మేవాడనుకాను, వ్యక్తిగతంగా. ఎందుకంటే మనుష్యులవలె భగవంతుడు పొరపాటు చేసేవాడుకాదు. పురుషులను ఎంత మందిని పుట్టిస్తాడో, స్త్రీలను అంతమందినే పుట్టిస్తాడు. కోట్లకొలది ఉన్నప్పటికీ— ఎంతమందిని పుట్టిస్తాడో అంతమందికి సరిపడే ఆహారాన్నికూడా ప్రసాదిస్తాడు. కాని మనం మన కృత్యంవల్ల దానిని బీదవారికి దొరకకుండా చేస్తున్నాం అనే వారిలో నేను ఒకడను. అవసరం లేకుండినా నాలుగుసార్లు తిని అరుగకుంటే పరుపుమీద పొర్లుకుంటూ అరుగబెట్టు ప్రయత్నం చేస్తున్నాం. అందువల్ల బీదవారికి

సరిపోయే ఆహారంలో కొంతతక్కువ అవుతుందని నమ్మేవాళ్లలో నేను ఒకడను ప్రభుత్వం అన్ని రంగాలలో అందరికి సమానమైన సౌకర్యములు దొరకవలె ననే ప్రయత్నం చేస్తున్నదని మనవిచేస్తున్నాను. తరువాత హరిజనులకు భూమి ఇవ్వడమే లేదు. వాళ్ళు కష్టపడుతూనే ఉన్నారు అన్నారు. వారికి భూమి ఇవ్వవలసిన అవసరం ఎంతో ఉందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. తప్ప కుండా ఇస్తున్నారు. భేదం తెలుసుకోవాలంటే పూర్వంనుంచి వ్యవసాయం చేసే భూస్వామిదగ్గర నేడు ఎంత భూమి ఉంది ? హరిజనులదగ్గర ఎంత ఉందని చూస్తే అర్థంకాదు, పది సంవత్సరముల క్రితం హరిజనులక్రింద ఎంత భూమి ఉన్నది ? వారిక్రింద ఇవ్వాళ ఎంత భూమి ఉన్నది అని కంపేర్ చేస్తే తెలు స్తుంది. పూర్వంనుంచి సేద్యం చేస్తున్నవారితో సమానంగా క్రొత్తగా ఇస్తున్న వారు సమానం కావడానికి ఎంతోకాలం పడుతుంది పది సంవత్సరముల క్రితం హరిజనులక్రింద ఉన్న భూమికంటె ఇప్పుడు 100 రెట్లు వారిక్రింద ఉన్నదని గౌరవసభ్యులకు తెలుస్తుంది. ఆ విధముగా చూడవలసి ఉన్నది. ప్రభుత్వము హరిజనులనే జాతివారికే కాదు, భూమిలేని బీదలు కనుక, భూమిలేని పేద లందరికి సవర్ణు లనిగాని, జాతిమత భేదములు లేకుండా యిస్తున్నది ఒకవేళ హరిజనులకే ఇవ్వవలెనంటే పూర్వంనుంచి హరిజనులకు ఇవ్వకూడదు, సవర్ణు లకే ఇవ్వవలెనని ఏ పాపమైతే ఇంతవరకు జరిగిందో ఇప్పుడు సవర్ణులకు ఇవ్వ కూడదు అనడంలో ఆ పాపమే మళ్ళా చేసినవాళ్ళం అవుతామని నేను భావి స్తున్నాను. సవర్ణులను హీనంగా తీసుకువచ్చి హరిజనులను, పైకి తీసుకోరావా లనేది తప్పు. హరిజనులను, సవర్ణులను సమానంగా చేయవలెననే ప్రయత్నం చేయవలె. ఆ విధముగా ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. భూమిలేని బీదలు వారు హరిజనులుగాని, బ్రాహ్మణులు గాని, ఏ జాతివారుగాని వారందరికి సమానంగా ఇస్తుందని నేను మనవిచేస్తున్నాను. భూములు పంచలేదన్నారు. శ్రీ పి. చొక్కారావుగారు చాలా ఆశ్చర్యమైన మాట అన్నారు. ప్రభుత్వము వారు ప్రజలకు ఏ సౌకర్యములను కలిగించడంలేదు, ప్రజలందరు కాంగ్రెసు నుంచి దూరం అయిపోతున్నారని వారు అన్నారు. శ్రీ చొక్కారావుగారు ఏ పార్టీకి చెందినవారో నాకు తెలియదు. ఒకవేళ వారు కాంగ్రెసుపార్టీకి చెందనట్లయితే వారు సంతోషపడవలసినదే. కాంగ్రెసుపార్టీకి చెందినట్లయితే వారు ఏ అభిమానం అయితే కాంగ్రెసుమీద చూపించినారో అది పాటించ తగినదే. ప్రజలనుండి కాంగ్రెసు దూరం అయిపోతున్నదనే శాపత్రయం వారికేగాని కాంగ్రెసుమంత్రులకు, కాంగ్రెసుసభ్యులకు లేదని ఏ విధముగా అనుకున్నారో తెలియదు. కాంగ్రెసు కార్యకర్తలు, మంత్రులు ప్రజలతో సన్ని హితసంబంధం కలిగించుకుని అందరిని తమవలెనే పైకి తీసుకురావలెనని నిర్వి రామంగా పనిచేస్తున్నారని నేను వారికి నచ్చచెబుతున్నాను. సందేహం ఉంటే పరిశీలించవలసినదని కోరుతున్నాను.

పాత బకాయిలు వసూలుచేయడములో రైతులను అగౌరవపరుస్తున్నారని సభ్యులు చెప్పారు. నా నోటీసుకు అలాంటి విషయము ఒక్కటికూడ రాలేదు. ఒకవేళ ఏదైనా అగౌరవపరచిన వ్యవహారము ఉంటే, నా దృష్టికి తీసుకునివస్తే, నేను దానిని గురించి విచారిస్తానని అంటున్నాను. ఇదిగాక సభ్యులు మాట్లాడుతూ పెద్దపెద్ద భూస్వాములకు భూములను పంచుకునే అవకాశము యిచ్చి, భూములను పేదవారికి యివ్వటానికి మిగలకుండా ప్రభుత్వము చేస్తున్నదని అన్నారు. భూసంస్కరణలు ప్రవేశపెట్టడములో ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము భూస్వాములవద్ద ఎక్కువగ భూములు ఉండకూడదు అనే. ఈ సందర్భములో నేను ఒక్క విషయము చెప్పదలచుకున్నాను. పారంపర్యముగ అనుభవిస్తున్న భూములు ఎవరికైనా ఉంటే, వారిని అనుభవించకుండా చేసి, ఇంకొకరికి యిప్పించాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానిది ఎన్నడు కాదు అందరికీ భూములు ఉండాలనే ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యముకూడా. భూములు గలవారు పట్టాలు గలిగి ఉంటే వారి కుమాళ్ళకు వారి భూములను యిచ్చుకోవడములో తప్పు ఏమీ లేదు. గౌ సభ్యులు చెబితే చెప్పవచ్చు వారికి ఉండకుండా ఇతరులకు యివ్వమని ఏ ప్రభుత్వముకూడ చెప్పదు ప్రభుత్వము కూడ భూమి మిగలవలెననే ఆశిస్తున్నది తరువాత కలెక్టర్లు ముస్తకరులో ఉన్నప్పుడు ఆఫీసులోనే ఉండాలని సభ్యులు సూచించారు ఉండాలని చెప్పడము మంచిసూచనయే ముస్తకరులో ఉన్నప్పుడు ఆఫీసులో ఉండకపోవడము చాలా తప్పే ఇదివరకే అలాంటి ఆర్డర్లు ఉన్నవి. ఎక్కడయినా తప్పిదము జరుగుతూంటే, దానిని వారు సరేచేసుకోమని చెబుతాను.

తరువాత విశాఖపట్టణములో political sufferers కు భూములు ఇవ్వడములో మార్పులు తీసుకుని వచ్చామని సభ్యులు విమర్శించారు. అలాంటి మార్పులు ఏమీ చేయలేదని చెబుతున్నాను. వారికి ఉండేటటువంటి నిబంధనలు కొన్ని సవరించబడినవని చెబుతున్నాను. తరువాత అనంతరెడ్డిగారు మాట్లాడుతూ surcharge విషయములో పటేలు, పట్వారీలు లంచములు తీసుకుంటున్నారని అన్నారు. ఆ విషయాన్ని గురించి కూడ చెప్పాను. వారిలో ఉన్న inefficiency ను గురించి కూడ నేను ఇదివరకే చెప్పాను. ఈ విషయమును గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసినది ఏమీలేదు. ఒక 'కోటి ఇరవై వేలు వసూలు చేయటానికి వీలులేదు, దానిని ఎందువల్ల తక్షణమే మాఫీచేయరు? ఎందువల్ల విచారించలేదు' అని అడిగారు. ఈ విషయమును గురించి నిజపరిస్థితులు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారనుకుంటున్నాను. ఒక కోటి ఇరవై వేల మాట నిజమే కాని ఈ లోన్సును గురించి తెలంగాణాలో ఉన్న పరిస్థితులు వేరు, ఆంధ్రలో అలాంటివి లేవు. తెలంగాణాలో రుజుహాతీ బకాయి అని ఒకటి

పెట్టారు. తెలంగాణాలో దీనిని వసూలుచేయాలా, వద్దా? లేకపోతే అసలు దీనిని తీసివేయాలా అనే సమస్య ఉన్నది. అయితే ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత వారికి స్పష్టముగ ఉత్తరువులు యివ్వబడినవి. ఈరుజుహోతీ బకాయకు కారణము ఏమిటో విచారించి, తీసివేయాలంటే తీసివేయమని వ్రాయండి, వసూలుచేయాలంటేవసూలుచేయండి అని ఉత్తరువులు ఇచ్చాము. కాబట్టి విచారణకు తగిన డబ్బుఅంతాచేరి ఒకకోటి ఇరవై వేలుఅని అన్నారు. అయితే విచారణమాత్రము జరుగుతున్నదని మాత్రము చెప్పగలను. ఇంకా దీనిని గురించి పరిష్కారము చేయలేదు. వాళ్ళకు ఇచ్చే శక్తి లేదు. కాని తీసివేయవలెననే డబ్బు కాదని మనవిచేస్తున్నాను. నూరు రూపాయలవరకు ఎందువల్ల మాఫీచేశారని అన్నారు. అంతా మాఫీచేయమని చెప్పారు. ఇది ఎట్లా జరిగిందో చెబుతాను. తెలంగాణాలో బావులు త్రవ్వకోటానికి subsidy క్రింద అప్పులు ఇచ్చారు. ఆ అప్పులే ఇవి. వాళ్ళు ఇవ్వలేరు, అందువల్ల ఇది అంతా మాఫీచేయమని కోరుతున్నారు. మాఫీచేసే పద్ధతేవుంటే, ప్రభుత్వము అప్పులు ఇచ్చే అవసరమే లేదు. అందుకు తయారుగా లేదు. ఆ విధముగ చేయడము సరైన పద్ధతి కాదు. తగిన కారణములు ఏవైనా ఉంటే, మాఫీ చేయవచ్చు. లేకపోతే మాఫీ చేయడానికి వీలుండదు. ఆ విధముగ చేయడము తప్పు అని అంటున్నాను. ఇదిగాక పాత బావులకు కూడ డబ్బు ఇచ్చారని అన్నారు. ఆ రోజులలో పాతబావులకు కూడ subsidy ఇచ్చినమాట నిజమే. పాతబావులకు కొత్తరాయి తెచ్చి కట్టుతామని చెప్పి, పాతరాయినే తెచ్చి కట్టటానికి ఆరంభించారు. ఆ విధముగ బావులను తయారుచేసి ప్రభుత్వాన్ని మోసముచేశారు. అలాంటి కేసులు ప్రభుత్వము దృష్టికి రాగానే, ఆ డబ్బును వెంటనే వారివద్దనుంచి recover చేశాము. ఒక్క విషయము మాత్రము మనవిచేస్తున్నాను. నైజాము ప్రభుత్వముక్రింద బోంద, యాతం ఇలాంటివాటితో సేద్యముచేస్తే ధారా వసూలుచేస్తూ వచ్చారు. ఇప్పుడు వాటిలో సేద్యము చేయడములేదు అని అన్నారు. అది సరికాదు. ఆ information తప్పు అని అంటున్నాను. గౌరవ సభ్యులకు సరియైన information రాలేదని అనుకుంటాను. నైజాము హయాములో ఏమి జరిగిందో చెబుతున్నాను. ఆ కాలములో ఆ సొమ్మును వసూలుచేయవద్దని తీర్మానము చేశారు. Wet rates వసూలుచేయడములేదని, dry rates మాత్రమే వసూలు చేస్తూ వచ్చారని అన్నారు. కాని ఇది నిజముకాదు. నైజాము కాలములో wet rate వసూలుచేస్తూ వచ్చారు; కాని సభ్యులు చెప్పడములో ఒకదానికొకటి మార్చి, తలక్రిందులుగ చెబుతున్నారు.

తరువాత కాంప్రెసాపహానీ ఫారములు రద్దుచేశారని అన్నారు. ఆ విషయ మును గురించి మనవిచేసాను. తరువాత వెంకటస్వామిరెడ్డిగారు మాట్లాడుతూ తక్కావీ అప్పులద్వారా తెలంగాణాలోని రైతులకు relief ఇచ్చారని ఆంధ్రలో ఎందుకు ఇవ్వలేదని అడిగారు. దానికి కారణములు చెప్పమని కోరారు. దానికి కారణములు అనేకములున్నవి. తెలంగాణాలో Police Action కు ముందు నైజాము ప్రజలను ఆకర్షించటానికి తక్కావీ అప్పులు రైతులకు ఇవ్వాలని ఉత్తర్వులు చేశారు. ఆ అవకాశము తీసుకొని పటేలు, పట్వారీలు, ఉద్యోగస్థులు అందరూ చేరి, అనేకమందికి ఇచ్చినట్లుగా లెక్కలు వ్రాశారు. అందులో అసలు లేనివాళ్ళ పేర్లుకూడ వ్రాసి ఆ డబ్బునంతా అపహరించారు. ఇలాంటివి అనేకములున్నవి. అలాంటి చిక్కులవల్ల ఈ loans అన్నీ వసూలు కావడము కష్టమని మాఫీ చేయమని అన్నాము. దీనికి వేరే కారణము ఏమీలేదు. ఆంధ్రలో ఇలాంటివి జరగలేదు గనుక, అక్కడ ఈ ప్రసక్తే ఉద్భవించదు. ఒక్క రూపాయకి రూపాయ వడ్డీ తీసుకుంటున్నా రని అన్నారు. ఆవిధముగ తీసుకోలేదు. ఒకవేళ అలాంటివి ఎక్కడైనా ఉంటే, దానిని ప్రభుత్వము దృష్టికి తెస్తే, విచారిస్తాను. బావులకు తక్కావీ అప్పులు యింకా ఎక్కువగ యివ్వాలని అంటున్నారు. ఇచ్చిన లోన్సుకూడ సరిగా refund చేయడములేదు. అవసరమైనచోట్లలో ఎక్కువగానే యిస్తు న్నాము. అందువల్ల ప్రస్తుతము ఉన్న నియమములను సవరించే అవసరము ఉండదు. తరువాత ఇంకొకవిషయమును గురించి కూడ సభ్యులు అడిగారు. ఈ తక్కావీ అప్పులు ఇచ్చేది ఒక్కసారిగా కాకుండా అంచలవారీగా ఇవ్వ కూడదా, అది రైతులకు ఉపయోగకరముగ ఉంటుందిగదా అని అన్నారు. మరి కొంతమంది అంతా ఒక్కసారే యివ్వడము మంచిదని అన్నారు. నా ఉద్దేశ్యములో అంచలవారీగా యిచ్చేబదులు ఒక్కసారిగా యివ్వడము మంచిది. అంచలవారీగా యిస్తే, రైతులకు అది యింటిఖర్చులక్రింద ఖర్చు అయిపోయి తరువాత బాధపడే పరిస్థితులు ఉంటాయి. ఒక్కసారిగా యిస్తే, ఆ రైతు బావికి కావలసిన material అంతా ఒక్కసారిగా కొనుక్కొని బావిని తయారుచేయించుకునే అవకాశము ఉంటుంది. కాబట్టి అంచలవారీగా యిచ్చే పద్ధతి మంచిదికాదు. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వమునుంచి యిచ్చే డబ్బు ఆలస్యము జరగకుండా యివ్వాలని అన్నారు. ఆలస్యముగ యిస్తూ ఉంటారుగనుక, ఒక్కసారి యివ్వడమే మంచిదని అన్నారు. నా అనుభవమునుబట్టి ఒక్కసారి యివ్వడమే మంచిదని అంటున్నాను.

శ్రీ కె. రాజమల్లుగారు మాట్లాడుతూ పనులలో చాలా ఆలస్యములు జరుగుతున్నవని అన్నారు. దీనికి నేను చెప్పేది ఏమిటంటే— ఇచ్చేటటువంటి

దరఖాస్తులు ఆలస్యముగ యిస్తూ ఉండవచ్చు అందువల్ల ఆలస్యము కావచ్చు. తరువాత పేదవారిని భూములనుండి తొలగిస్తున్నారని ఒక గౌరవసభ్యుడు అన్నారు దీనికి నేను సమాధానము యిదివరకే చెప్పాను. 14 వ నెంబరు సర్క్యులర్ ప్రకారము భూములు యివ్వదలచుకొన్నవారికి ప్రాజెక్టుక్రింద యివ్వనని చెప్పారు. ఇది సాధ్యముకాని విషయము కారణము ఏమిటంటే, ప్రాజెక్టు క్రింద భూములు ఆయకట్టులో చేర్చబడును వాటికి పేదవారు ఖరీదు పెట్టుకొనవలసి వస్తుంది. అందువల్ల పేదవాళ్ళకు allot చేసే భూములు ప్రాజెక్టు క్రింద యివ్వటానికి వీలు కాదు అని ప్రభుత్వము నిర్ణయించింది. ఒకవేళ యిస్తేకూడ కొన్నాళ్ళు పోయిన తరువాత లద మార్చుకోటానికి చూస్తారు. ఆ ఉద్దేశ్యముతోనే అక్కడ కోయుచున్నారని అంటున్నాను. అందువల్ల ప్రాజెక్టు క్రింద యివ్వటానికి వీలుండదు. ఆ భూములు యిస్తే ప్రభుత్వానికి ఆదాయము రాదు. నష్టము వస్తుంది ప్రభుత్వానికి నష్టము లేని భూములనే యివ్వదలచుకున్నది అందువల్ల వారు చేసే ఆక్షేపణ సరైనది కాదు.

శ్రీ బసవ మానయ్య నామీద ఆరోపిస్తూ పెద్ద ఉపన్యాసము చేశాడు ఆంధ్రమహాసభ యిక్కడ జరుగుతున్నప్పుడు నేను అది కావాలి; ఇది కావాలి అని ఎన్నో విషయములు చెప్పినట్లు, మంత్రిపదవి వచ్చిన తరువాత అవి అన్నీ మరచిపోయినానని, చెప్పినవాటికి వ్యతిరేకముగ చేస్తున్నానని ఆరోపించాడు. ఇక్కడ కూర్చున్న గౌ. సభ్యులకందరికీ అప్పటి పరిస్థితులు పూర్తిగా తెలియక పోవచ్చు. దానిని గురించి స్పష్టముగ చెబుతున్నాను. ఆనాటి నైజాము కాలములో ఉండే దౌర్జన్యాలు అంతరించాలని చెప్పినవారిలో నేను ఒకడిని. అందుకు నేను ఒప్పుకుంటున్నాను తరువాత మద్యపాననిషేధము కావాలని కోరాను. జాగీర్ల abolition కావాలని బిల్లు తెచ్చాను. 1936 వ సంవత్సరములో జాగీరు భూములన్నీ పేదవారికి పంచిపెట్టాలని జాగీరు రైతులసంఘము అని ఒకటి ఏర్పాటుచేసి, దానికి అధ్యక్షునిగా ఉన్నాను. తరువాత అంటరానితనము పోవాలని నేనే ప్రయత్నించాను. ఆ విషయములోకూడ బిల్లును తెచ్చాను. ప్రభుత్వములో బంధువులకు ఉద్యోగాలు యివ్వడమువల్ల యితరులకు అన్యాయములు జరుగుతున్నవని ఆందోళన వచ్చింది. అందుకోసము అది జరగకుండా Public Service Commission కావాలని ప్రభుత్వాన్ని అర్థించాను. గట్టి ప్రయత్నము చేశాను దీనికికూడ బిల్లు పెట్టాను. అక్రమమైన అధిక పన్నులు జాగీర్దార్లు వసూలు చేస్తూ వచ్చారు. అవి రద్దుకావటానికి బిల్లును ప్రవేశపెట్టటానికి ప్రయత్నించాను.

శావుల క్రింద wet rate ఉండకూడదని దానికికూడా బిల్లు చేశాను. చిన్నపిల్లల వివాహము నిషేధించవలెనని దానికొక బిల్లు పెట్టినాను. దాని

కొరకు ఆంధ్రమహాసభ ద్వారా కూడా ప్రయత్నం చేసినాను, నేను అప్పుడు **Legislative Council** లో మెంబరుగా ఉండినప్పుడు బిల్లుకూడా పెట్టినాను ప్రజలందరికి ప్రభుత్వములో జోక్యము ఉండవలెనని, ప్రజలకు తెలియకుండా ప్రభుత్వము నడిపించడం తప్పనికూడా నేను వాదిస్తూవచ్చాను. స్త్రీలకు హక్కులు కావలెననేదాంట్లో అప్పుడు నేను బిల్లు పెట్టాను. ఇంక ఇటువంటివి ఎన్నో నేను చేశాను ఇవన్నీ మేము చేశామా, లేదా అని గౌరవసభ్యులను అడుగుతున్నాను. **Abolition of Jagirs** అయిపోయింది, అంటరానితనము నకు అప్పుడే చట్టము చేసిపారేశాము ఆంధ్రప్రదేశ్ కాకముందే. ఎవరైనా ముట్టకూడదని అంటె ఒక ఏడాది కఠినశిక్ష విధించాలని ఆ చట్టములో పెట్టాము **Public Service Commission** కు సంబంధించిన చట్టముకూడా మేము చేసివేశాము. అక్రమమైన పన్నులు తీసుకోకూడదని, అటువంటిది నిషేధించి, బావులక్రింద తరిపన్నులు తీసుకోకూడదని కూడా చట్టము తీసుకొనివచ్చాము. చిన్నపిల్లలకు పెండ్లి నిషేధించే చట్టాన్నికూడా అంగీకరించాము. ప్రజలకు ప్రభుత్వంలో అధికారాలు ఇవ్వడంకూడా జరిగింది. ముందు అసెంబ్లీలో మెంబరుగా వకీళ్ళ తరఫున ఒకరుమాత్రమే ఎన్నుకోబడుచుండిరి. తక్కినవా ళ్ళందరు **nominated** గా తీసుకొనబడుచుండిరి ఇప్పుడు అది **election** గా చేయవలెనని చట్టము అయిపోయింది. ఈవిధంగా మేము ఎన్నో విషయాలలో పోరాడి వాటికి సంబంధించిన చట్టాలుచేసి అమలులో పెట్టడం జరిగింది. కాని ఒక్కటిమాత్రం జరగలేదు. మద్యపాననిషేధము మాత్రము అమలుజరగ లేదు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. మద్యపాననిషేధము ఉండవలెననేవారిలో నేనుకూడా ఒకడిని. కాని ఎంతవరకైతే ప్రజలందరు కూడా దానిని ఆమోదిం చరో, అంతవరకు అది అమలులోకి రాదు. **A. I. C. C.** సమావేశము ఢిల్లీలో జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారి ఆజ్ఞపైన ఒకసారి నేను, ఈ విషయములో అన్ని రాష్ట్రముల యొక్క అనుభవము తెలుసుకొనిరమ్మంటె, అన్ని రాష్ట్రములకు పోయి అక్కడ మంత్రులతో మాట్లాడినాను. వారు "మీరుతొందరపడి మద్యపాన నిషేధచట్టము తీసుకరాకండి, ఇంక బాగా ఆలోచించండి, చూడండి, ప్రతిచోట కూడ ఇది **fail** అవుతున్నది. ఇప్పుడుఆంధ్రప్రాంతములో ఉన్నదిగదా, దాని అనుభవము అక్కడ ఎట్లాఉన్నదో ఇంకా బాగచూడండి, తొందరపడకండి" అని నాకు సలహా ఇచ్చినారు. ఆ సలహాలన్నీ పోనివ్వండి, ఇప్పుడు ఈ విషయము తెలంగాణా రీజినల్ కమిటీ అధికారాలలో చేరిపోయింది. ఆ రీజనల్ కమిటి గనుక మద్యపాననిషేధము పెట్టవలెనని ఒక తీర్మానం తీసుకొనిరానివ్వండి, ప్రభుత్వము దానిని పెట్టుటకు సిద్ధంగా ఉన్నది. కాని మీరు **prohibition** పెట్టవద్దు అంటే ప్రభుత్వము ఏమిచేస్తుంది ? గౌరవసభ్యులే చెప్పండి. ఈ మద్య పాన నిషేధము విషయములోతప్ప ఆ కాలములో ఎన్ని విషయాలలో మేము

పోరాడినా మో అవన్నీకూడా సంపూర్ణంగా అమలులోకి వచ్చినాయని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. నేను మరచిపోయినది ఏదైనా ఉంటే, అది నా దృష్టికితెస్తే అదికూడా జరిగేటట్లు గట్టిగా ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ బసవ మానయ్య : మంత్రిగారి దృష్టికి తెమ్మన్నారు. ఇంకేమైనా ఉంటే, కనుక అధ్యక్షులవారు అనుమతి ఇస్తారా ?

మిస్టర్ స్పీకర్ : ఇక్కడకాదు, వారి Chamber లో చెప్పండి. కావాలంటె నాకు మెమొరాండా ఇవ్వండి. అది వారికి పంపిస్తాను.

శ్రీ కె వి. రంగారెడ్డి : రాజేశ్వరరావుగారు ఒకమాట చెప్పారు. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 'Land Reforms తెస్తాము, తెస్తాము' అని వాయిదా వేసుకొని వెళ్ళిపోయారు. అదేవిధంగా సంజీవయ్య గారు కూడా వాయిదా వేస్తూ వేస్తూ వెళ్ళిపోతారేమో అని చెప్పారు. అది సరియైన విషయంకాదు. ఇప్పుడు ఈ Land Reforms సమస్య అసెంబ్లీలో ప్రవేశపెట్టబడింది. దీన్నిగురించి Joint Select Committee వారు అన్ని జిల్లాలలో tour చేసి, ఆ విషయం ఆలోచిస్తున్నారు. వచ్చే నెల 11 తారీఖునుంచి 16 వ తారీఖువరకు ఇక్కడ కూర్చొని దానిని సంపూర్ణంగా పరిష్కారం చేయాలని నిర్ణయించినారు. అది తప్పకుండా జరుగుతుంది. ఈ విషయంలో ఏదో కాలహరణం చేయాలనే అభిప్రాయం సంజీవరెడ్డిగారికి లేదు.

మిస్టర్ స్పీకర్ : సంజీవరెడ్డిగారు పైకి పోయినారు. కాని సంజీవయ్య గారు ఇంకొక 5 సంవత్సరములు ఉంటారు కాబట్టి చిక్కులేదు. మరేం ఫరవాలేదు.

శ్రీ కె వి. రంగారెడ్డి : ఈ విధంగా ప్రభుత్వము కాలహరణం చేస్తున్నదని గౌరవసభ్యులు అనుకోవడం తప్పని నేను మనవిచేస్తున్నాను. తరువాత ఇప్పుడు 3,600 కు సీలింగు పెట్టితేనే భూమి దొరకలేదు. ఇక 5,400 లకు సీలింగు పెడితే భూమి ఎక్కడ దొరుకుతుందని అంటున్నారు. వంద రూపాయలకు సీలింగుపెట్టినా, భూమి దొరకదని నా అభిప్రాయము. ఎందుకంటే, ఒక ప్రక్క చట్టాలు వస్తూఉంటే, ఇంకో ప్రక్క ప్రజలు ఆ చట్టాలకు దొరకకుండా తయారై పోతున్నారు . అది ఎవరి తప్పు ? ప్రభుత్వము తప్పు కాదు. కనుక దొరికే భూమి ఎట్లయినా దొరుకుతుంది. దొరకని భూమి ఎట్లాగు దొరకదు. ఇప్పుడు 40 లక్షల ఎకరాల భూమి ఉన్నదని అన్నారు. అది సరియైనదో కాదో తెలియదు. నలభై లక్షల ఎకరాలు దొరికినట్లయితే, అది మహోఘనకార్యం అని అనుకొంటాను. ప్రభుత్వము భూమి ఎంత ఉన్నప్ప

టికి కూడాను, అది సాధ్యమైనంత త్వరలో పంచే ఏర్పాట్లుచేస్తామని మనవి చేసినాను. దీని తరువాత, ఈ land reforms వస్తే దానివల్ల వచ్చేదంతా కూడా పంచిపెడతామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ప్రభుత్వము మాత్రం పేదవారికి భూమి దొరకకూడదు అనే ఉద్దేశంతో పనిచేయడంలేదు. సాధ్యమైనంత భూమి మిగిలించి బీద ప్రజలకు పంచిపెట్టాలనే ఉద్దేశంతో పని చేస్తున్నది ఇది నమ్మవలెనని మనవిచేస్తున్నాను. అనంతరామన్ కమిటీ గురించి ఇదివరకు మనవిచేసినాను. వతన్దార్ల గురించి చెప్పినారు. అది కూడా మనవి చేసినాను. Taxes విపరీతంగా పెంచబడుతున్నాయని చెప్పినారు. ఆ విషయం కూడా మనవిచేసినాను తరువాత షెక్‌సిందీల ప్రతిఫలము గురించి కూడా ఇదివరకే మనవిచేశాను. Agricultural Income Tax పెట్టాలన్నారు. దాని వలన ఎంత అపాయమో అది కూడా చాలా విపులంగా మనవి చేసినాను. గౌరవ సభ్యులు ఇంకా ఏమన్నారంటే ప్రభుత్వము ముందు ఏమి చెప్పినా, చెవిటివానిముందు శంఖు ఊదినట్లేనని అన్నారు. ఆ విధంగా ఎందుకు అన్నారో తెలియదు. వారు విషయాలు చెప్పకముందే మేము ఆలోచిస్తున్నామని చెప్పుచున్నాను. Tenancy Commission, Tenancy Act క్రింద ఏవైతే పరిష్కారం చేసిందో, అవి సరియైనవి కావని High Court తీర్పు చెప్పినమాట నిజమే. దానిని validate చేసేకొరకు మేము ఇప్పుడు ముసాయిదాలో provision పెట్టాము కనుక అవన్నీకూడా valid అవుతాయని నేను మనవిచేస్తున్నాను. బడ్జెట్‌కంటె పూర్వమే land reforms తెస్తామని చెప్పారు, ఇంతవరకు తేలేదు అని చెప్పారు. అందులో ప్రభుత్వముతప్పు ఏమీలేదు. గౌరవసభ్యులదే తప్పు అని చెప్పుతున్నందుకు క్షమించాలి. ఏవో పంచాయితీ ఎన్నికలు ఉన్నవని, ఇప్పుడు వద్దు అని వారే చెప్పారు. ఆ విధంగా గౌరవసభ్యులు ఆ సమావేశము మార్చవలెనని కోరినందున తప్పనిసరిగా మార్చవలసివచ్చినందున ఆలస్యమైంది గాని లేకపోతె అది ఈ session లోనే వచ్చివుండేది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : తరువాతకూడ ఆ programme ప్రకారమే పెట్టమని చెప్పాము, ఆలస్యం చేయమని చెప్పలేదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి: పంచాయితీసమితుల ఎన్నికలు వస్తున్నాయి గనుక వాయిదా వేయవలసిందని వారు కోరడంలోకూడా తప్పేమీ లేదు.

గౌరవసభ్యులు ఇంకొక విషయం ఏమన్నారంటె, మంత్రులుమారితే circulars కూడా మారుతాయి అన్నారు. Ministers మారితే circulars మారడం లేదు గాని, పరిస్థితులు మారితే circulars మారుతాయి. కళా

వెంకటరావుగారు ఏమనుకొన్నారంటే, అక్కడ ఒక విధానము, ఇక్కడ ఒక విధానము ఎందుకు, రెండు ప్రాంతాలకు ఒకటేవిధానం రావలెనని, ఈ భూమి పంపకం విషయంలో 14 నంబరు circular ను cancel చేసి G O. 1424 ను చేసియుండిరి.

కాని ఇక్కడి పరిస్థితులనుబట్టి అది చాల గందరగోళము కలిగించింది అని వారి దృష్టికి తెస్తే అంగీకరించారు. అందువల్ల మార్చవలసి వచ్చింది. అంతేనేగాని మినిష్టరుగారి ఇష్టప్రకారం సర్క్యులర్స్ మార్పు చేస్తూ కొత్త సర్క్యులర్స్ తీసుకు రావడం జరగలేదు

ఈనాం చట్టం ఎందుకు అమలులో పెట్టకుండ ఉంచారని ఆక్షేపించారు. నేను చెప్పినాను కేంద్ర అధ్యక్షులు అంగీకరించలేదు. కొన్ని మార్పులు చేయవలసి వచ్చింది. ఆ మార్పులు చేసేలోగా ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరిగి నందున ఆంధ్ర, తెలంగాణాలలో ఒకటే చట్టము తెస్తే బాగుంటుందని ఒక బిల్లు తయారు చేసినాము. దానికి కేంద్రప్రభుత్వం అంగీకారము కావలసి యున్నది. ఆ బిల్లును వచ్చే సమావేశములో ప్రవేశపెట్టుతాము.

గౌ. సభ్యులు చెప్పిన విషయము లన్నింటికి సమాధానము చెప్పినాను. ఒక గిద్దరు సభ్యులు ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా నిందించారు దానికి నేను ప్రత్యుత్తరము యివ్వనని మనవి చేశాను. గౌరవసభ్యులందరూ చర్చించి మంచి సలహాలు యిచ్చినందుకు, నేను చెప్పినది శాంతముగా వినినందుకు, అధ్యక్షులవారు నాకు ఇంత సమయము ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సమాప్తము చేయుచున్నాను.

*Sri Vijaya Bhaskara Reddy(Emmiganoor-General):* I wish to bring to the notice of the hon. Speaker a very important statement made by the Hon. Deputy Chief Minister. He has made a statement as regards the Panchayat Samithi President and others who are elected.

మిస్టర్ స్పీకర్: గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు చాల అనుభవజ్ఞులు. ఈ విషయాలన్నీ బాగా తెలిసినవారు. ప్రతి విషయం బాగా తెలిసేట్లు చెప్పారు. హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. అయితే వారు Blocks మొదలగు సంస్థలకు ఎన్నుకోబడినవారినిగురించి చెప్పే సందర్భంలో*** అనేమాట వాడినారు. అది కొంచెము అనుచితంగా ఉన్నట్లు కనబడుచున్నది

*Sri Vijaya Bhaskara Reddy:* That should be withdrawn or expunged.

*** Expunged as ordered by the Hon. Speaker.

మిస్టర్ స్పీకర్ : *** అంటే *** అని అర్థమా ?

శ్రీ రావి నారాయణరెడ్డి (భువనగిరి) : Vagabond అని అర్థము.

శ్రీ కె. వి. రంగారెడ్డి : తమ తమ పనులు బాధ్యతతో చేసుకొనేవారు ఈ ఎన్నికలలో వోట్లు అడుగుటకు ప్రవేశించలేదు. ఇతర పనులు లేనివారు ఎక్కువ అవకాశము చిక్కించుకుని ఎలెక్షన్సులో వచ్చారు. కొందరు యింత వరకు బాధ్యతతో పనిచేసినవారు కారు అని చెప్పాను కాని అందరివిషయములోను చెప్పలేదు అటువంటివారిని చూచి యివ్వాలని చెప్పాను.

*Mr. Speaker :* Anyhow, you can kindly withdraw that.

(*PAUSE*)

*Mr. Speaker:* The hon. Minister withdraws that.

*Sri Vijaya Bhaskara Reddy:* Mr. Speaker, Sir, will this be expunged from the proceedings ?

*Mr. Speaker:* Oh, Yes.

*Sri Ravi Narayana Reddy :*. Naturally.

*Mr. Speaker :* Now, I shall put the Cut Motions to vote.

*DEMAND No. I - Land Revenue - Rs. 3,29,69,000*

*Mr. Speaker* : The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For collecting surcharge on sugarcane crop in famine areas where production is decreased very much.

The motion was negatived.

*Mr. Speaker* : The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For not amending Survey and Boundaries Act to permit persons to whom notices have not been served personally to appeal.

The motion was negatived.

*** Expunged as ordered by the Hon. Speaker.

Sri Rajagopal Naidu demanded a poll and the House divided.

Ayes: 25 Noes: 70

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For not finishing settlement operations in 600 estates in Chittoor District.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For conducting operations of consolidation of holdings compulsorily.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For forcing the peasants of Ragimanipenta village in Chittoor Taluq to pay the arrears of land revenue without explaining how much of arrears accrued in their name.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For not issuing pass books to the peasants having details of their properties, particulars of land revenue to be paid etc.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For not issuing No. 18 receipts to the peasants.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

To discuss the arrogance of village officers in not furnishing the property particulars when asked by the peasants.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

తెలంగాణా ప్రాంతములో 1954, 55 కాలము నుండి కౌలుదారుల స్వాధీనములో వున్న భూములు మరియు భూస్వాముల నుండి భూములను కొన్న రైతాంగం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖాస్రాపాహణీలో నమోదు అయిన ప్రకారం ఆ భూములపై పట్టా హక్కును ప్రభుత్వం గుర్తించనందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

భూసంస్కరణలను ప్రభుత్వం 'వాగ్దానంచేసిన ప్రకారము అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఒక చట్టంను రూపొందించక తిరిగి మరికొన్ని మాసాలు సెలక్టు కమిటీకి అవకాశము తీసుకొనిగూడ నేటివరకు చట్టంచేసి భూమిలేని పేదవారికి పంపకం చేయనందుకు.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

ప్రభుత్వ భూములగు బంచరాయి, పోరంబోకు, ఖారిజుఖాత, చెరువులో దట్టు, నది గర్భము మొదలగు భూములను భూమిలేని పేదవారు గత 15 సంవత్సరాలనుండి సేద్యంచేస్తూ ప్రభుత్వం విధించుతున్న తావానులను చెల్లించుకుంటూ వస్తున్న రైతాంగం పేర నేటికి పట్టా హక్కును గుర్తించక బేదఖలాలు చేయుటకు నోటీసులు జారీ చేసినందుకు.

The motion was negatived.

Sri K. Ramachandra Reddy demanded a poll and the House divided.

Ayes: 25 Noes: 70

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణా ప్రాంతములో భూమిశిస్తు వసూళ్ళ సందర్భమున మరియు గ్రామాధికారులు ప్రతిఫలము లేకుండ హరిజనులతో చాకిరి చేయించుకుంటు

న్నప్పటికి ప్రభుత్వంకు తెలిసివుండికూడా ఏలాంటి చర్యలు గైకొని వెట్టిచాకిరి ఆపనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

తెలంగాణా ప్రాంతము గ్రామాధికారులగు పటేళ్ళు, పట్వారీలను వంశ పారంపర్యముగా యీ పదవులలో ఉంచబడుతున్నందున, యీ వారసత్వ హక్కును రద్దుచేయుటకుగాను

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

తెలంగాణా ప్రాంతములో సేతు సింధీలు మరియు నీరడీలకు నెలసరి జీతం 6 రూపాయలకు బదులు 20 రూపాయలు ప్రభుత్వం చేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామాదులలో భూమి శిస్తు రైతాంగమునుండి వసూలు చేసినట్లు సర్వే నెంబరు, ఎకరాలు, ఖాత నెంబరు, ఎకరాన ఎంతరకం, మొత్తం ఎంత చెల్లించిన దిగా ఒక అచ్చు డూప్లికేటుగావుండే రశీదులుంచే పద్ధతిని ప్రభుత్వం ప్రవేశ పెట్టనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణా ప్రాంతములో గ్రామాధికారుల పదవులలో మాలి పటేలు పదవిని రద్దు పర్చనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూమిశిస్తు పప రైతులు ప్రభుత్వంకు చెల్లించవలసిన శిస్తు భక్తాలను గ్రామ చావడిపై అంటించడానికి గ్రామ పట్వారీలకు సరియైన సూచనలిచ్చి అమలు చేయించనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండ జిల్లా, రామన్నపేట తాలూకాలో కోటమర్తి గ్రామంలో 270 ఎకరాల మాగాణీ భూమి పర్శ్వె కాల్వక్రింద సేద్యం చేయబడుతుంది. దానికి ఎకరా యితర పర్శ్వె కాల్వల క్రింద సేద్యం చేయుచున్న భూమికి వానాకాలం 5-00 వేసంగి 2-50 వసూలు ప్రకారం చేయక ఎకరాన 12-00, 15-00 చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

లోగడ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం రు. 10 భూమిశిస్తు చెల్లించే రైతాంగంను యీ భూమిశిస్తునుండి మినహాయించటానికి ప్రకటించిన పాలసీని నేటి వరకు గూడ అమలు పర్చనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తక్కావి బకాయీలు చెల్లించవలసిన పెద్ద, మధ్య తరగతి రైతాంగంకు కిస్తుల వారీగా చెల్లించే అవకాశము యివ్వక ఆస్తులను వేలములో వేయడము దీనివలన రైతాంగం గ్రామాలను వదలిపెట్టి పట్టణాలకుపోయే పరిస్థితిని ప్రభుత్వం కల్పించినందుకు.

**The motions were negatived.**

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూసంస్కరణలు సమగ్ర రూపంలో తెచ్చుటకు వెనుకాడుతున్న ప్రభుత్వ ధోరణిని మార్చుకోనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రు. 3600 నికరాదాయంగల గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే భూసంస్కరణల బిల్లు తీసుకురాకపోవడమును గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

లావునీ భూముల సాగుదారులకు భూములు పట్టాలు చేయుటకు ఒక గడువు నిర్ణయించి పూర్తిచేయుటకు బదులు ప్రజా ఒత్తిడిమీద ఆధారపడి చర్యలు తీసుకొనే ధోరణిని విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నాగార్జునసాగర్ ఆయకట్టు ఏరియాలో లావునీ భూముల సాగుదారులకు నామమాత్ర విలువ నిర్ణయించి ఆ భూములు పట్టాచేయకపోవడంవల్ల జరుగుచున్న ఇబ్బందులను దూరం చేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూమి శిస్తు విధానంలో వ్యవసాయ ఆదాయమును బట్టి గ్రేడెడు పద్ధతి అమలు జరుపకపోవడం గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రైతాంగముమీద అదనపు పన్నులు వేసే వైఖరి చేపట్టినందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

పది రూపాయలలోపు శిస్తుపున్న సన్నకారు రైతాంగము భూమి పన్నులు రద్దు చేయకపోవడం గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రక్షిత కౌలుదారులను భూస్వాములు కోర్టులచుట్టూ త్రిప్పి భూముల నుండి తొలగించుటను అరికట్టకపోవడంను గురించి

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణా జిల్లాలలో సాదా ఎగ్రిమెంట్సుమీద రైతులు కొనుగోలు చేసుకున్న భూములకు లీగలు రూపం ఇవ్వకపోవడంవల్ల పెద్ద అన్యాయంకు ఆస్కారం కలిగించుచున్న పాలసీని గురించి .

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

వ్యాపార పంటల శిస్తు విధానం మార్చుకోనందుకు, సదరు చట్టంను రద్దుచేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఈ సంవత్సరం నల్లగొండ జిల్లాలో వేరుశనగపంట పోయినప్పటికి వ్యాపార పంటల శిస్తు రద్దుచేయకపోవడంను గురించి.

The motions were negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

పేద రైతాంగము మీద రోజురోజుకు పన్నుల భారాన్ని పెంచుతూ ఆదాయాన్ననుసరించి పన్ను విధించి, తద్వారా పేదరైతులకు పన్ను భారము తగ్గించు విధానము అవలంబించనందుకు.

The motion was negatived.

Sri G. Yellamanda Reddy demanded a poll and the House divided.

Ayes: 25 Noes: 70

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs, 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంవత్సరాలనుంచి బంజరుభూములు, బంచ రాయి భూములను, భూమిలేని నిరుపేదలు అనేక సంవత్సరాలుగా సాగుచేయు చున్నారు. వారి విషయమై విచారించి అర్హులందరికి పట్టాలిచ్చుటకు బదులు, వారందరిని ముందు భూములనుంచి వెంటనే తొలగించవలసిందని జి ఒ. పంపించి నందుకుగాను.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఆంధ్రప్రదేశ్‌లో నున్న సాగుకు లాయకైన బంజరు (బంచరాయి) భూములను యింతవరకు ఒక పద్ధతి ప్రకారము పేద సాగుదార్లకు పంచి, ఆహారోత్పత్తిని పెంచుటకు ప్రభుత్వము యింతవరకు సక్రమమైన పద్ధతి అవలం బించనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఇంతవరకు రాష్ట్రములో సరైన భూసంస్కరణలు, 5 గురు కల కుటుం బానికి రు. 3,600 నికరాదాయము వచ్చునట్లు ఉంచి (సీలింగుపెట్టి) తక్కిన భూమిని పేద వ్యవసాయ కార్మికులకు పంచనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా నేరేడుపల్లి గ్రామములో మురుగుమ్మి వాగుమీద ఆనకట్టకట్టి గ్రామ పడమరగానున్న 80 ఎకరాల భూమిని సాగులోకి తెచ్చు విషయమును గూర్చి.

The motions were negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For the failure of the Government to come to a decision regarding the abolition or retention of the Board of Revenue.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రైతువారీ గ్రామములలోని యీనాము ఖండ్రికలలోని రైతులకు రక్షణ యిచ్చు నిమిత్తం తగు రీతిని శాసనము తీసికొనిరావడములో జాప్యము జరుగుచున్నందుకు.

The motions were negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూమి గరిష్ఠ పరిమితి నిర్ణయించుటలో సాలుసరి నికరాదాయము రూ. ౩,600 గరిష్ఠ పరిమితిలో భూసంస్కరణములు తేవడములో కమిటీలమీద కమిటీలను వేసికొనిపోవుచు సమస్యను పరిష్కారముగాకుండ నానబెట్టుచున్నందులకు, కౌలుదారులకు రక్షణ కల్పించడములో కూడా సంగ్రహమైన చట్టం తేకుండ జాప్యము చేయుచున్నందుకు బంజరు భూములు పంపక విధానము స్తంభించిపోయినందుకు, రాజకీయ బాధితులకు పేదలు చేయుచున్న భూములను పేదలను భూములనుండి తొలగించి రాజకీయబాధితులకు భూమి ఇచ్చుచున్నందుకుగాను అసమ్మతి తెలుపుటకు.

The motion was negatived.

Sri Vemayya demanded a poll and the House divided.

Ayes: 25 Noes: 71

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పురిడిగ్రామ సర్వే నంబరు 740 బ్రిటీషు ప్రభుత్వమువారు పురిడి హరిజనులకు ఇచ్చివుండగా ఈ ప్రభుత్వము వారు సదరు భూమిలో కొంతభాగము రాజకీయ బాధితులకు ఇచ్చినందులకు అసమ్మతి తెలుపుటకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా పడగండ్ల గ్రామములో షుమారు 50 ఎకరములు బంజరుభూమిని సుమారు 9 సంవత్సరముల క్రిందటినుండి గండ్లవీడు హరిజనులకు ఇవ్వవలసినదిగా ఉత్తరువులున్నను సదరు ఉత్తరువులు ప్రభుత్వము అమలుపరచక, సదరుభూమిని ఆక్రమించుకొని ఉన్న భూస్వామిని భూమినుండి తొలగించక జాప్యముచేయు విధానమునకు అసమ్మతి తెలుపుటకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పెదపుత్తేడు మజరామలింగపురము యానాదులకు ఇండ్ల స్థలమునకు పట్టాలు ఇచ్చికూడ చాలాకాలమైనను పేదలు రాళ్ళ, చెట్ల క్రయములు చెల్లించియున్నను వారికి భూమిమీద రాళ్ళునాటి వారివారి ప్లాట్లు వారికి చూపక సంవత్సరాల పర్యంతము జాప్యము జరుపు చున్నందులకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

వ్యవసాయం నిమిత్తము, గ్రాంటుగా యివ్వబడిన బావులు సరిగ త్రవ్వించకపోయి వారివద్ద పైకం వసూలు చేయనందుకున్నూ, బాగుగ బావుల త్రవ్వినవారినుండి, డిమాండ్లు యిచ్చి వసూలు చేయుచున్నందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

శిస్తు వసూళ్ళు క్షామపరిస్థితులు దృష్టిలో పెట్టుకొన్న పేదరైతుల నానాయిబ్బంది పెట్టి శిస్తులు వసూలుచేయ పెద్ద భూస్వాములవద్ద క్రమముగ వసూలు చేయకుండుటవల్ల అసమ్మతిగాను.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములో భూసంస్కరణబిల్లు తక్షణమే శాసనముచేసి అమలుజరిపి జమీందారులనుండి లభించే భూమిని పేదప్రజలైన వ్యవసాయ కూలీలకు పంపకంచేసి అధికపంటలు పండించే వనరులు కల్పించి వారి జీవనస్థాయి పెంచకున్నందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలోని గ్రామాలలో పట్టాభూములలో వెనుకబడిన కులాలవారు కట్టుకున్న ఇండ్లస్థలాలకు గూడా శిస్తులు వసూలు చేస్తున్న వాటిని అపుచేయవలసిందని దరఖాస్తులు పెట్టుకున్నా యింతవరకు అపుచేయించనందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలో సిరికొండ గ్రామములో రాళ్లగోశ్లై కాశి వారు పోరంబోకు భూమిలో 10 సంవత్సరములనుండి యిండ్లు కట్టుకొని మాకు యీ భూమి శిస్తును రద్దు చేయవలసినదని తహశీలుదారుగారికి దరఖాస్తు పెట్టుకున్నా యింతవరకు నిలుపుదల చేయనందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలో హరిజనులు దున్నుకునే బంచరాయి భూములకు పట్టాలు యివ్వకుండా ఏ తారతమ్యము లేకుండా తొలగిస్తున్నదాన్ని గురించి.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలో గ్రామాలలో పటేలుపట్వారీలు వెనుకబడిన కుటుంబాలు సేద్యముచేసిన బంచరాయి భూములకు లంచాలు పుచ్చుకుంటున్నది విచారించనందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

హరిజనులు, వెనుకబడిన కులాలవారు సేద్యముచేసిన బంచరాయి భూములకు పటేలుపట్వారీలు అధిక తావానులు వేసి వసూలుచేస్తూ సక్రమ రసీదులు కూడా యివ్వకుండా అట్టి డబ్బు ప్రభుత్వానికి రాకుండా దుబారా చేస్తున్నదానిగురించి.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామాలలోని గ్రామాధికారులు సేద్యముచేసిన బంచరాయి భూములకు తావానులు, శిస్తులు చెల్లించనప్పటికి అద్దెభూములు సేద్యముచేస్తున్నట్లు నమోదు చేయకుండా గత పది సంవత్సరాలనుండి ప్రజల డబ్బు దుర్వినియోగము చేస్తున్నందున.

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలో గతంలో లావునీ కమిటీలు బంచరాయి పోరంబోకు భూములను సిఫార్సుచేసినవాటికి గూడా యింతవరకు పట్టా హక్కులు యివ్వకుండా వాటిని కొన్ని రికార్డు కూడా చేయకుండా ఉన్నందుకు నిరసనగా.

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామాలలో శిస్తు వసూలు సందర్భంలో రైతుల సౌలభ్యము కొరకు శిస్తుబందీలను ప్రకటించకుండా గ్రామాధికారులు తమ యిష్టమువచ్చిన రీతిగా వసూలుచేసికొని సక్రమమైన రసీదు యివ్వనందులకు

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలోని హరిజనులకు అలాటుచేసిన యిండ్ల స్థలాల భూములు భూ యజమానులు అమ్ముకుంటున్నారని తహశీలుదారులకు దరఖాస్తులిచ్చి మొరపెట్టుకున్నా నిర్లక్ష్యముచేస్తూ భూకామందులపై చట్టరీత్యా చర్య తీసుకోనందులకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలో హరిజనులకు యిండ్లస్థలాల కొరకై భూమి అలాటుచేసిన నాగారం, కర్విరాల, చిననెమిల, ధర్మాపురం, చీదెళ్ళ, ఆత్మకూరు, చివ్వెంల, కోమటికుంట, తుమ్మల, పెనుగొండ, సిరికొండ లాంటి గ్రామాలలో యింతవరకు ప్లాట్సు చేయుచు హరిజనులకు స్వాధీనం చేయనందులకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

కేంద్రప్రభుత్వము 1948 లో కనీస వేతనాల చట్టము పాస్ చేసినా రాష్ట్రప్రభుత్వము యింతవరకు అమలుజరపనందున నిరసించుతూ వ్యవసాయ కార్మికులకు రక్షణలు అమలుచేయించి వారి జీవనప్రమాణం పెంచనందులకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామాధికారులు మరియు తహసీలు ఆఫీసులలో గ్రామ తలాగీలకు వేతనము సకాలంలో అందించనందులకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

బంచరాయి భూములను నూటికి ఐది పర్సెంటు అని, యీ పర్సెంటు ఉన్న గ్రామాలు మరియు గ్రామాలను విచారించకుండా సేద్యముచేసిన బంచరాయి భూములనుండి పేద రైతులను తొలగించటం, పంటలు జప్తుచేయించుచున్నందున.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ల్యాండు అక్విజిషన్ చట్టాన్ని సవరించి హరిజనులకు యిండ్ల స్థలాల భూమిని తీసికొనుటలో ప్రభుత్వము నిర్లక్ష్యము చేస్తున్నందులకు నిరసనగా.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములోని బలవతా యీనాముభూములను రద్దుచేసి ఎవరి భూముల వారికి పట్టాలు యిచ్చి, యీ ఈనాము పేరుమీద గ్రామాలలోని వివిధకులాలకు జరుగుతున్న నిర్బంధ బానిసత్వమును తొలగించనందులకు.

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణాలో 1948 లో వెట్టి చాకిరీ రద్దుచేసి ఎవరైనా ఆ విధంగా వెట్టిచాకిరీ చేయించుకుంటే శిక్షలు వేయవలననే సర్క్యులర్‌ను ప్రభుత్వము సక్రమంగా యింతవరకు అమలుజరుపనందులకు.

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs, 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామపటేలు, పట్వారీలు హరిజనులచేత నిర్బంధంగా భూములు సర్వే చేసే సందర్భంలో గొలుసు లాగుటకొరకు వంతులవారీగా యిద్దరు, ముగ్గురు రాళ్లకు సున్నము వేయుటకు చాకలివారిని, దఫ్తరం మోయుటకు మంగలి వారిని వెట్టి చేయిస్తున్నందుకు నిరసనగా.

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామాధికారులు శిస్తు వసూలు సందర్భంలో హరిజనులను వంతుల వారీగా ఏ పనులు చేసుకోకుండా రైతులను పిలిపించుటకు గ్రామములో గాని, లేక చుట్టుపట్ల శివారు గ్రామాలలోనికి పంపి నిర్బంధంగా వెట్టిపనులు చేయిస్తున్నందున.

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండ జిల్లాలో ప్రభుత్వభూములను ఇంకను పేదరైతుకూలీలకు పూర్తిగా పట్టా యివ్వనందుకు, వేలాది రైతు కూలీలను ఇంకను బేదఖలీ ప్రమాదంలో ఉంచినందులకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ప్రభుత్వ భూములను అధికారం లేకుండా ఆక్రమించుకుని సాగుచేసే వారిని తొలగించాలని లోగడ ప్రభుత్వము ఒక ఆర్డరు జారీచేసి, చాలా కాలంగా అభ్యంతరంలేని భూములను సాగుచేసుకుంటూన్న పేదప్రజలను భూములనుండి తొలగిస్తూన్నందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ప్రభుత్వభూములను సాగుచేసుకుంటూన్నవారి విషయములో పూర్వము హైదరాబాద్ ప్రభుత్వము జారీచేసిన 14 వ సంవత్సరం సర్క్యులరును ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము అమలు జరపనందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

25-7-58 తేదీన ప్రభుత్వము జారీచేసిన 1406, 1407 జి. ఓ. ల్లో చాలా కాలంగా పేదప్రజలు సాగుచేసుకుంటూన్న ప్రభుత్వభూములను మినహాయించకుండా నిషేధజాబితాల్లో చేర్చి సాగుదార్లను తొలగించడానికి పూనుకున్నందుకు.

The motion was negatived.

*Mr. Speaker* : The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

చాలా కాలంగా పేదప్రజలు—హరిజనులు—సాగుచేసుకుంటూన్న ప్రభుత్వ భూములనుండి సాగుదార్లను తొలగించి ఆ భూములను రాజకీయబాధితులకు యిస్తూన్నందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఫీల్డు లేబరు సొసైటీలు చాలా కాలంగా లీజుమీద సాగుచేసి పట్టాలు యిప్పిస్తామనిచెప్పి లంచాలు తీసుకునే ఉద్యోగులకు అవకాశములు కల్పిస్తున్నందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ప్రభుత్వ పోరంబోకు భూముల్లో యిండ్లు వేసుకొని చాలా కాలంగా నివసిస్తూవున్న పేదప్రజలను అనేకవిధాల బాధలకు గురిచేస్తూ యింతవరకు పట్టాలు యివ్వనందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గోదావరి లంకభూములను రైత్వారీశిస్తుకు రెట్టింపు సొసైటీలు ఎక్కువ భాగం యీ అధికరేటును చెల్లించలేక బకాయిలు పడుతున్నాయి బకాయిలు పడిన సొసైటీలకు లంకభూములు యివ్వడములేదు. అందుచేత యీ అధిక రేటును రైత్వారీరేటుకు రెట్టింపురేటుకు తగ్గించి యివ్వనందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

లంకభూములను సాగుచేసే సొసైటీలు మార్చి 10వ తేదీ లోపల పన్నులు చెల్లించలేకపోవడమువల్ల కూడా లంకభూములను సొసైటీలకు లీజుకు యివ్వడములేదు. అందుచేత పన్నులు చెల్లించేగడువును ఏప్రిల్ నెలాఖరుకు పొడిగించనందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

లంక భూములను వేలములో పాడుకునే వ్యక్తికి ఆ లంకల్లో వ్యాపార పంటలుకూడా పండించుకునేందుకు యిచ్చే అవకాశాన్ని ఫీల్డు లేబరు సొసైటీలకు లీజుకు యిచ్చే లంకల్లోకూడా యివ్వకుండా అదనంగా వ్యాపారపన్ను విధిస్తూన్నందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

100 ఎకరములకు పైబడి వున్న లంకభూముల్లో 3 వ వంతు భాగాన్ని సొసైటీలకు యివ్వకుండా పశువుల మేత పేరుతో వేలానికిపెట్టి భూస్వాములు పంటలు పండించుకోడానికి ప్రభుత్వము అవకాశమిస్తూన్నందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For not assigning lands to the landless poor who have occupied and done reclamation on the lands within the Rallapadu Project ayacut area.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

To impress upon the Government to abolish the Revenue Board and not to substitute it by Divisional Commissioners.

The motion was negatived.

*Sri Vavilala Gopalakrishnayya :* I press for a division, Sir.

The House divided.

Ayes : 25 Noes : 70

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

బల్వంతా యినాందార్లైన హరిజనులకు, తాము చేసుకొను ఇనాములను రద్దుపరచి, వారికి పట్టాలు ఇవ్వనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

బంచరాయి, పోరంబోకు మరియు కార్ఖానా భూములు వ్యవసాయ కూలీలు, పేదరైతులు మరియు హరిజనులు సేద్యం చేసుకొను భూములకు పట్టాలు యివ్వనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఆహార వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నను, అట్టి ధరలను పెరుగుట ప్రభుత్వం అరికట్టలేక పోయినందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఖమ్మంజిల్లా, తాలూకా బూర్గంపాడు, రుద్రమ్మకోట వరదలవల్ల నష్టపడినందున, తమకు తక్కావి అప్పులు ఇవ్వవలసినదిగా పెట్టుకొన్న దరఖాస్తులు మంజూరి ఇవ్వక జాప్యం చేయుచున్నందులకు.

The motions were negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

తెలంగాణాలో నున్న అధిక పన్నులను తగ్గించి ఆంధ్రతో సమానము చేయకపోవటము గురించి చర్చించుటకై.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

హరిజనులకు యిండ్లు కట్టుకొనుటకై భూవసతి కల్పించకపోవుటము గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

భువనగిరి తాలూకాలోని కొలనుపాక హరిజన యిండ్ల స్థలముకు సంబంధించిన కేసు యింకా పరిష్కారము కాకపోవుట గురించి చర్చించుటకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూసంస్కరణల బిల్లును యింకా అసెంబ్లీ ముందుకు తీసుకరాకపోవడం గురించి చర్చించుటకై.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సేట్ సిందీల జీతాలు పెంచటము గురించి. మరియు నెలనెలకు వేతనాలు అందజేయకపోవుటము గురించి చర్చించుటకై.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

వశేలు పట్వారీలకు జీతాలు నిర్ణయించకపోవుటము, వారి స్వంత హక్కును రద్దుచేయటము గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

10 సంవత్సరాలనుండి బీద ప్రజానీకము సేద్యంచేయుచున్న పోరంబోకు బంచరాయి భూములకు యింకా పట్టాలు వేయకపోవుటము గురించి.

The motions were negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

మైనరు ఇరిగేషన్ స్కీము ఎడల ప్రభుత్వము ప్రధానంగా శ్రద్ధ తీసుకొని పని సాగించలేక విఫలత జెందినది. అందువలన అధికోత్పత్తిని పండించడములో రైతాంగానికి సక్రమంగా తోడ్పడనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో మాసాంపల్లిలో తెగిపోయిన చెరువును మరమ్మత్తుచేయడానికి లోగడ హైదరాబాదు ప్రభుత్వం సర్వేచేయించి సుమారు 80 వేల డబ్బు కూడ మంజూరు చేసినది. కాని యీ ప్రభుత్వము నేటివరకు దాన్ని అమలు పెట్టనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో ఎన్నారం గ్రామంలో తెగిన చెరువును మరమత్తు చేయడానికి హైదరాబాదు ప్రభుత్వం సర్వే పూర్తి

చేసినది. డబ్బుకూడ మంజూరి అయినది. కాని నేటివరకు యీ ప్రభుత్వము ఆ చెరువు మరమ్మత్తును మొదలుపెట్టనందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో భీమలింగం కత్వ మూసి నదికి సగం దగ్గరవుంది. యీ భీమలింగ కాల్వను విస్తృతపరచి వెలిగొండనుండి అయ్యారు గ్రామానికి సర్వే చేయబడింది. కాని ఇంతవరకు పని ప్రారంభించ నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో బికేరునదినుండి ప్రస్తుతము మోత్కూరు గ్రామ చెరువులోనికి కాల్వవుంది. ఈ కాల్వ ఆనకట్టను పెంచి కొండగడ, పాటిమట్ల కంచనపల్లి, అడ్డగూడూరు గ్రామాల చెరువులోనికి సర్వే చేయబడింది. గ్రామాలనుండి డిపాజిట్ 4 వ వంతు ప్రకారం వసూలు చేయ బడిగూడ పని ప్రారంభించనందున

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకాలో ఆత్మకూరు గ్రామ చెరువు లోకి బికెరునుండి కాల్వ కావాలని 4 సంవత్సరాల క్రితం సుమారు 4 వేల డబ్బుకూడ ప్రజలు డిపాజిట్ కట్టారు. ప్రభుత్వం నేటివరకు ప్రారంభించనందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో కొటమర్తి గ్రామ చెరువు లోకి బికేరునదినుండి లోగడ కాల్వ తీయబడివుంది. తిరిగి దానిని సర్వేచేసి మరమ్మత్తుచేయుటకు.

To reduce the allotment of Rs. 3,29 69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో చాడగ్రామ చెరువులోకి బిక్కేరునదినుండి కాల్వ కావాలని ప్రజలు దరఖాస్తు పెట్టారు. డిపాజిట్ కట్టబ డింది. సర్వే అయినది. కాని పని ప్రారంభించనందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో వెల్లెలి గ్రామానికి మూసి నదినుండి పిల్లకాల్వ తీయబడిన నీరు నష్టయి అవుతుంది. మూసినదికి ఆనకట్ట

కావాలని రైతులు కోరినమీద సర్వేచేయబడింది. స్కీము మంజూరు అయినది. నేటివరకు ప్రభుత్వం పని ప్రారంభించనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలో మేళ్ళచ్చు చెరువును సర్వే చేయించి మరమ్మత్తు చేసినయెడల 3 వేల ఎకరాల భూమి సేద్యంలోకి వస్తుంది. కాని ప్రభుత్వదృష్టికి అన్నివిధాల 5 సంవత్సరాలనుండి తెచ్చినా పరిశీలించి అమలులో పెట్టనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో మూసీనదినుండి సంగము గ్రామమునుండి గోకారం చెరువులోకి కాల్వ ఉంది. ఈ ఆనకట్టను అన్నివిధాల పెంచి సిరిపురం, ఎలంకి, రామన్నపేట మొదలగు గ్రామాలకు యీ కాల్వ కావాలని 6, 7 సంవత్సరాలనుండి ప్రభుత్వదృష్టికి తేబడినా పరిశీలించనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సాధారణముగా రాష్ట్రములో తెగిపోయిన చెరువులను తిరిగి మరమ్మతులు చేయు సందర్భమున పి. డబ్ల్యు. డి. శాఖకు చెందిన ఉద్యోగస్తులు చెరువులకట్ట ఎత్తులను తగ్గించడం, అలుగుకత్వాల ఎత్తును తగ్గించడమువలన తక్కువనీరు నిలుస్తుంది. దీనివలన చెరువులక్రింద లోగడ సేద్యములయ్యే భూమి పైవిధంగా తగ్గించడంవలన కొంత భూమి సేద్యంలోకి రాకుండా పోతున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సాధారణముగా సర్వేపార్టీ తగిన ఉద్యోగస్తులు లేనందున సకాలములో సర్వే చేయకపోవడము జాగుకు కారణము. అందుకుగాను తగిన ఉద్యోగస్తులను నియమించి సర్వేపనులను చురుకుగా అమలుపరచనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణా ప్రాంతములో గ్రామాదులను సర్వే సెటిలుమెంటు నేటి వరకు పూర్తిచేసి ఖాల్సా గ్రామాదుల భూమిశిస్తుకు సమానంగా చేయక జాగిరుదారులు వసూలు చేసేదానికి ఏదో కొంత తక్కువచేసి భూమిశిస్తు వసూలు చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సర్వే సెటిలుమెంటుకు తొందరగా పూర్తిచేయుట అవసరమైన ఉద్యోగస్తులను తీసుకొని సర్వే కార్యక్రమం జాగీరుగ్రామాలది పూర్తిచేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రెవెన్యూశాఖనుండి రైతాంగంకు లభించే తక్కావి అప్పులు సులభంగా రైతాంగానికి దొరికేవిధంగా రూల్సును యింతవరకు గూడ సవరించనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

హరిజనులకు ఇండ్లస్థలములు యివ్వడానికి మంజూరి చేయడంలో పండ్లతరబడి జరుగుతున్న జాగును జరగకుండ భూమికి సంబంధించిన చట్టంలో మార్పు తీసుకురానందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తాలూకాల స్థాయిలో గ్రామాలనుండి రైతాంగం వివిధ సమస్యల పరిష్కారము కొరకు పెట్టుకొనే దరఖాస్తులను తహశీలుదారులు పక్షపాతంలోనె నడుస్తు పండ్లతరబడి పరిష్కారం చేయకుండ రైతాంగంను ఆఫీసులచుట్టు త్రిప్పుకునే పద్ధతినిమాని పలాంటి కేసులైన మూడుమాసాలలో పరిష్కారంచేసే పద్ధతిని చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రెవెన్యూశాఖకు 100 ఎకరాల ఆయకట్టు యింతకులోపుగల చెరువు కుంటల మరమ్మతులను సకాలములో పనులను పూర్తిచేయక జాగుచేయడం వలన రైతాంగము తమ భూములను సేద్యంలోకి తేలేకపోతున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రైతాంగము భూమి శిస్తులు బకాయి వుంటే ప్రభుత్వం ఆస్తులనుగూడ వేలము వేసి బకాయిలు వసూలుచేస్తుంది కాని నైజాంనవాబుగారు పండ్లతరబడి భూమిశిస్తు బకాయి 1 లక్ష 25 వేలకుపైన ప్రభుత్వానికి చెల్లించవలసివున్నా ప్రభుత్వము వసూలు చేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

మాగాణి భూములకు 8 మాసాలు గ్యారంటీగా నీరు యిచ్చే చెరువుల క్రింది ఆయకట్టు భూములకే నీటిపన్ను వసూలు చేయడం 8 మాసాలకంటె తక్కువ నీరుయిచ్చే చెరువుల క్రింది మాగాణి భూములకు భూమిపన్ను మాత్రమే వసూలు చేసే విధానం మార్చనందుకు.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For the failure of the Government to bring in a piece of Legislation to amend the L. A. Act to speed up the Land Acquisition cases.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

1959-60 లో 3697 సర్వే ఉద్యోగస్థు లుంటే 1960-61 లో 1819 సర్వే ఉద్యోగస్తులున్నారు. 241+878 మందిని నిరుద్యోగంపాత వేసినట్లు బడ్జెట్‌లో చూపినందుకు అసమ్మతిని తెల్పుటకు.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములో గల బంజరుభూములను భూమిలేని పేదప్రజలకు పంపకం చేయు పథకాన్ని గురించి ప్రస్తావించనందులకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రెవిన్యూ బోర్డును రద్దుపరచి రెవిన్యూశాఖ పనిని సులభం చేయుటకు అవసరమైన చర్యలగై కొనకపోవటం గురించి చర్చించుటకుగాను.

The motion was negatived.

*DEMAND No. XII—District Administration and Miscellaneous —Rs. 4,16,33,000*

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for delaying the papers for a long time without making any decision.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Collector, Chittoor, for not sending revenue report regarding Kootalavanka Project in Chittoor Taluk.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not issuing Taccavi loans properly.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not protecting revenue forests in Chittoor District.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not scrutinising the pattas issued to the landless people in Chittoor Dist.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not repairing chavadis in villages.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not reporting the seasonal conditions correctly.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for not evicting the encroachments on pathways.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for not implementing their decision of introducing Telugu in at least Taluk administration.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for their failure in completing the distribution of waste land to the landless

The motion was negatived.

*Sri P. Rajagopal Naidu :* I demand a division, Sir.

The House divided.

Ayes : 25 Noes : 70

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

చేపలుపట్టుకొను హక్కును, చేపలుపట్టు సహాయ సంఘములకు సహకార శాఖవారు సిఫార్సు చేసినను రెవిన్యూశాఖ నిర్లక్ష్యము చేసేతీరు యిష్టంవచ్చిన రీతిగా చేయుచున్నందుకు అసమ్మతి తెలుపుటకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not making any efforts to eradicate corruption at the District level of administration.

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs, 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Govt. for appointment of Appointments Committee for the Zilla Parishads and Panchayat Samithis.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government about the policy of the Government in lack of coordination between district officials and delay in execution of works and running all the developmental works in time.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs, 4, 16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

తాలూకాస్థాయిలో 1085 మంది ఉద్యోగస్తుల ఉద్యోగాలను ఖాయం చేయనందుకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 3,29,69,000 under Demand No. I - Land Revenue".

"That the Government be granted a sum not exceeding Rs. 4,16,33,000 under Demand No. XII - District Administration and Miscellaneous".

"That the .Government be granted a sum not exceeding Rs. 1,29,86,000 under Demand No. XXXVII- Compensation to Zamindars".

The motions were adopted.

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్: ఇవ్వాళ ఆలస్యం అయినది కాబట్టి రేపు ఒక గంట చర్చకు అవకాశము యిద్దాము. ఇప్పుడు 12-15 గంటలు అయింది 1-30 వరకు కూర్చుందాం.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి: రేపటి demands కు time తక్కువ అవుతుందేమో ?

మిస్టర్ స్పీకర్: తరువాత చూద్దాం. ఇంకా కొన్నాళ్ళు పోయిన తరువాత మరీ ముఖ్యమైనవి ఏమైనా వస్తే చూద్దాం. లేకపోతే యిలాగే సర్దుకుపోదాం

## *DEMAND No. IV—Forests Department - Rs. 1,22,56,600*

## *DEMAND No. XXI– Fisheries - Rs. 35,90,900*

## *DEMAND No. XXII—Animal Husbandry - 1,43,30,000*

## *DEMAND No. XXXVIII—Capital outlay on Forests - Rs. 12,06,000*

*The Minister for Forests, Fisheries and Animal Husbandry (Sri M. Pallam Raju)* : On the recommendation of the Governor, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,22,56,600 under Demand No. IV - Forests Department"

"That the Government be granted a sum not exceeding Rs. 35,90,900 undar Demand No. XXI - Fisheries".

"That the Government be granted a sum not exceeding Rs. 1,43,30,000 under Demand No. XXII - Animal Husbandry."

"That the Government be granted a sum not exceeding Rs. 12,06,000 under Demand No. XXXVIII - Capital Outlay on Forests".

*Mr. Speaker :* Motions moved

శ్రీ ఎమ్. పళ్ళంరాజు: అధ్యక్షా, గవర్నరుగారి రికమెండేషన్‌ను అనుసరించి ఈ క్రింది demandను నేను ప్రతిపాదిస్తున్నాను. 4 వ demand అటవీ సంరక్షణ

---

A prepared speech (in English) of the Hon. Minister for Forests, Fisheries, and Animal Husbandry is printed as Appendix.

శాఖకుగాను రు. 1,22,56,000 లు కోరుతూ ఉన్నాను. 21 వ demand మత్స్య సంరక్షణ శాఖకుగాను రు. 35,90,000 లు ప్రతిపాదిస్తున్నాను 22 వ demand పశుసంరక్షణశాఖకుగాను రు. 1,66,000 లు సభ్యులను ఆమోదించవలసిందిగా కోరుతూ ఉన్నాను. ఈ సందర్భంలో అటవీశాఖ అవసరమును గురించి తమ ద్వారా సభ్యులకు మనవిచేసుకుంటున్నాను. అందరికీ తెలిసిన విషయమే. అడవులు లేనియెడల వర్షపాతం తగ్గిపోయి కాటకములు ఉత్పన్నమగుననే సంగతి ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. అందుచేత అటవీ సంరక్షణను ప్రతి ప్రభుత్వము తప్పకుండా సాగించవలసిన అవసరం ఉన్నదని వేరే చెప్ప వలసిన అవసరము లేదనుకుంటాను. అడవులవలన కలిగే ఉపయోగములను కూడ మనం ఎక్కువగా గుర్తుంచుకోవలసి ఉన్నది. గృహ నిర్మాణానికి కావలసిన కలప, వంటకు కావలసిన వంట చెరకు కూడ అడవులయందే సంపాదించుకొనుట జరుగుచున్నదని వేరే చెప్పవలసిన అవసరం లేదు. అంతే కాదు. మానవులకు ఉపయోగపడే వస్తువులలో ఎక్కువగా అడవుల యందే ఉత్పత్తి అవుతున్నవి. కరక్కాయ, కుంకుళ్ళు తోళ్ళను పదును చేయుటకు ఉపయోగపడే చెక్క మొదలైన వస్తువులన్నీ అడవులనుండే మనకు సంప్రాప్తం అవుతున్నవి. అంతేకాకుండా అడవులు నీడ నిచ్చుటచేత జంతుజాలములు ఎక్కువగా పెరగడానికి అవకాశం ఉన్నది. అడవులు పశువులను మేపుకొనుటకు చాల ఉపయోగంగా ఉన్నవి. అందుచేత అటవీ సంరక్షణ శాఖను ప్రభుత్వం తప్పనిసరిగా నిర్వహించవలసిన అవసరం ఉన్నదని సభ్యులకు వేరే చెప్పవలసిన అవసరంలేదు. అడవులు ఏ విధంగా ఉండాలి, ఎక్కువగా అభివృద్ధి పొందినటువంటి రాజ్యములలో ఏవిధంగా ఉన్నవి అనేదికూడ మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో 1,06,000 చ. మై. విస్తీర్ణం గలిగిన భూభాగం ఉండగా 24 వేల చదరపుమైళ్ళ భూభాగం మాత్రమే అడవులతో నిండబడి ఉన్నది. అందుచేత భారతప్రభుత్వం కోరిన విధంగా 33 శాతము అడవులు ఉండితీరాలనే నిబంధనను మనం నెరవేర్చుకునే పరిస్థితిలో ఉండలేదు 24 వేల చదరపుమైళ్ళ భూమే అడవులచేత ఆక్రమించ బడి ఉన్నది. అంటే 23% మాత్రమే ఉన్నది. అందుచేత అడవులను అభివృద్ధిచేసి దేశసంపదను పెంపొందించవలసిన అవసరం ఉన్నట్లుగానే కనిపిస్తున్నది. అందువలన అటవీశాఖను అభివృద్ధిపరచి అడవులవల్ల ఆదాయం వచ్చేవిధంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ప్రతి ప్రభుత్వమునకు ఉన్నది. ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రము వ్యవసాయదేశం కావడంచేత అడవులను ఎక్కువగా అభివృద్ధి పరచుకొని నదులలో నీరు ఎక్కువగా జలాశయములలోనికి వచ్చేవిధంగా చేసుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేసుకుంటున్నాను. ఈ ఖర్చుకుగాను రు. 1,22,60,000 demand ను ఏ cut motions లేకుండా pass చేయ

వలసిందిగా తమద్వారా సభ్యులను కోరుతున్నాను. అడవులవల్ల ప్రతి సంవత్సరము మనకు వచ్చే ఆదాయము 2 కోట్ల 60 లక్షల రూపాయలు అని ఈ సంవత్సర Budget లో సూచింపబడినది. అడవులలో ఉత్పత్తిఅయ్యే పదార్థములను, కలపను contractor లకు పాటకుయిచ్చి, ఆవిధంగా ఆదాయమును సంపాదించుట జరుగుతూఉన్నది.

దాదాపు ప్రతి వందఎకరముల భూమిని ఒక కూపుగా ఏర్పాటుచేసి, ఆ ప్రాంతములోనుండే వృక్షములు పరిపక్వమునకు వచ్చిన సమయములో ప్రతి సంవత్సరం కంట్రాక్టర్లు వేలం వేస్తారు. ఆ విధంగా కొంతభాగం మనకు ఆదాయంగా వస్తుంది. అంతేగాక, కొన్ని దట్టమైన అడవులలో ప్రభుత్వము ద్వారానే కలపను కొట్టించి, దానిని సక్రమముగా పదునుచేయించి అమ్మడం ద్వారా 15 లక్షల రూపాయిలవరకు ఆదాయం వస్తుంది అంతేగాక, వివిధ జిల్లాలలో కుంకుళ్లు, వంటచెరకు డిపోలను తెరచి ప్రభుత్వము అమ్మడముద్వారా 6 లక్షల రూపాయలవరకు ఆదాయం వస్తుంది. ఈ విధంగా 2 కోట్ల 67 లక్షల రూపాయిల వరకు మనం అడవులవలన సంపాదించుకోగలము. సంపాదనతో బాటు, ఆయా ప్రాంతాలలో అడవులు ఏవిధంగా నిర్వహించబడుతున్నవో కూడ సభ్యులకు మనవిచేయవలసిన బాధ్యత ప్రభుత్వమునకు ఉన్నది.

శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయగోదావరిజిల్లాలు, కర్నూలు, నల్లగొండ వగైరా జిల్లాలలో ఎక్కువ దట్టమైన అడవులు ఉండుటచేత ఆ ప్రాంతములో గృహనిర్మాణమునకు అవసరమైన మంచికలప లభించుచుండుటచేత ఆ అడవులను అభివృద్ధిచేయవలసిన అవసరం కనిపిస్తున్నది. అక్కడ వర్షపాతం ఎక్కువగానున్నది. అందుచేత ఆ భూమి వర్షపాతమువలన కొట్టుకుపోయి, తరిగి, భూసారం నశించకుండా యీ అడవులు కాపాడుతున్నవి. తత్ఫలితంగా అక్కడి భూములు సారవంతముగా నున్నవి. రాయలసీమప్రాంతపు జిల్లాలలో అడవులు నశించుటచేత, వర్షపాతం అసలు లేకపోవుటచేత భూములు సారవిహీనముగా నున్నవి. ఆ ప్రాంతములో వంటకు సరిపోయే కలప, వ్యవసాయ పనిముట్లకు కావలసిన కలపమాత్రమే లభ్యమవుతున్నది. కనుక అచట అడవుల పోషణ విధిగా, అభివృద్ధికరంగా జరుపవలసి ఉంది. అందుకు అటవీశాఖను పటిష్ఠవంతముగా చేయవలసిన అవసరము ప్రభుత్వమునకు ఉన్నదని మనవి చేస్తున్నాను.

వర్షపాతం ఎక్కువగా వుండే ప్రాంతములలో ఎక్కువ విలువగల 'ఎఱ్ఱ చందనం' వుత్పత్తి అవుతుంది. అది జపాన్, జర్మనీ వగైరా దేశములకు ఎగుమతి అవుతుంది. Musical instruments తయారుచేయుటకు యిది ఎంతయో వుపయోగకారి. కనుక, దీనిని సంరక్షించుకోవలసిన బాధ్యత

ప్రభుత్వమునకు వున్నది. దీనివలన కూడ మన ఆదాయము పెరుగుతుంది. అందువలన ప్రభుత్వము దీనవిషయములో ఎక్కువ శ్రద్ధను తీసుకుని ఎక్కువ మొత్తమును కూడ ఖర్చుపెట్టవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వము శ్రద్ధవహించవలసివచ్చేవాటిలో బంజరు భూములు కూడ వున్నవి. జమీందారీలు abolish అయి ఆ భూములు ప్రభుత్వము స్వాధీనమునకు వచ్చునపుడు అవి యన్నియు వృక్షములు కొట్టివేయబడి, సారవిహీనమైన పరిస్థితిలో చేరినవి. పైగా ఈ భూములపై ప్రజాబాహుళ్యమునకు కోర్కె ఎక్కువగా వుండుటచేత, ఆ ప్రాంతములు అడవులకు పనికిరాని కారణముచేత ప్రతివ్యక్తి అచట భూమిని కోరడం జరుగుతున్నది. లక్ష ఆరువేల ఎకరాలభూమి వుంటుండగా 35 వేల ఎకరాలవరకు అటవీప్రాంతాన్ని అభివృద్ధిపరచవలసివున్నది. అయితే అటవీశాఖ ఆధీనములోనున్న భూములను వ్యవసాయము నిమిత్తము ఈయవలసిందిగా దరఖాస్తు లనేకము వస్తున్నవి. అందువలన మంచిరకం కలప పెరుగని ప్రదేశములు వ్యవసాయమునకు లాయకీ అయిన ప్రదేశములు అటవీ శాఖనుండి రెవిన్యూ శాఖకు transfer చేసి, ఫలవంతమైన ప్రాంతములను చక్కగా అభివృద్ధిపరచవలసిన బాధ్యతను అటవీశాఖ పెంచుకోవలసిన అవసర మున్నదేమోననుకుంటాను. ఆవిషయము ముఖ్యమంత్రిగారితో ఆలోచిస్తున్నాను. వారికి కొంచెము తీరిక చిక్కగానే కాబినెట్ ముందు పెడతాను విషయములన్నీ పరిశీలించేందుకు ఒక కమిటీని వేయడానికి వారు సిద్ధంగా వున్నారని నేను మనవిచేస్తున్నాను.

తరువాత, మంచిజాతి టేకు, మద్ది, ఏగిస మొదలైన గృహనిర్మాణమునకు పనికివచ్చేజాతులను అభివృద్ధిపరచడానికి అన్నిజిల్లాలలోను ప్రయత్నములు జరుగుతున్నవి. ముఖ్యంగా టేకుని అభివృద్ధిపరచవలయునని ప్రభుత్వం భావిస్తోంది. గతరెండు మూడు సంవత్సరములలో 15 వేల ఎకరాలతో టేకి మొక్కలను నాటడంద్వారా యీ అభివృద్ధి ప్రారంభమైనది. అంతేగాక, వంట చెరకుకుగాను సముద్రప్రాంతములలోని 11 వేల ఎకరాల యిసుకనేలలో సరుగుడు మొక్కను నాటడానికి ఏర్పాట్లు జరిగినవి, సరుగుడుకంటె యూకలిప్టస్ వంటచెరుకుగా ఎక్కువ ఉపయోగకారిగా ఉంటుందని అటవీశాఖవారు నమ్మకము గలిగి ఉండుటచేత 700 ఎకరాల భూమిలో నిరుడు యూకలిప్టస్ మొక్కను నాటడం జరిగింది. అంతేగాక, మనకు డాలర్ సంపాదనకు ఉపయోగించే జీడిమామిడిని కూడా విరివిగా పెంచవలయునని అటవీశాఖవారు ప్రయత్నం చేశారు. గత రెండు సంవత్సరాలలో 24 వేల ఎకరాల సముద్ర ప్రాంతములో జీడిమామిడి మొక్కలను పెంచడం జరిగింది. ఈ వివిధ రకములైన అభివృద్ధి కార్యక్రమములను అటవీశాఖవారు నిర్వహించుట కొరకు,

ఈ శాఖకొరకు చాలా డబ్బు ఖర్చు అగుచున్నది కాబట్టి ఈ కోటి 22 లక్షల రూపాయిలు చాలవేమోనని నేను అనుకుంటున్నాను అయినప్పటికి, ఆర్థిక అఘాతమును దృష్టియం దుంచుకుని మనమీ ధనముతోనే కుదించి, పనులు జరుపుకొనవలసి యున్నది.

దీనిలో మరొక ముఖ్యమైన విషయ మున్నది. అడవులలో మనమెంత సంపదను పెంచుకున్నప్పటికి ఫలములు, కలప మొదలైన ఆ వస్తువులు దట్టమైన అడవులనుండి బయటకు తెచ్చుకొనుటకు రోడ్ల సౌకర్యము ఎంతయినా అవసర మున్నది. లేకపోయినచో ప్రజాబాహుళ్యమునకు అవి సక్రమముగా అంద జాలవు. అందువలన చక్కని రోడ్లు వేయుటకు ప్రయత్నిస్తున్నాము. ఇందుకు గాను భారతప్రభుత్వము కొంత సహాయము చేయుటకు సిద్ధముగా నున్నది. నల్లగొండ, నల్లమలై, గోదావరి, విశాఖపట్టణ జిల్లాలలో అటవీశాఖవారు రోడ్లు వేయు ప్రయత్నము చేసినారు. అందువలన నిరుడికంటె ఈ యేడు అటవీశాఖవారు డిపోలద్వారా ఎక్కువ కలపను ప్రజలకు అందించడానికి వీలు కలిగింది. ఈ సంవత్సరం బడ్జెటులో లేకపోయినా, మున్ముందు అయినప్పటికి రోడ్ల నిర్మాణముకొరకు తప్పక మన ప్రభుత్వమునకు సహాయము చేసేవిధంగా శాసనసభ్యులు ఒటు చేస్తారని నమ్ముతున్నాను. సమయము తక్కువగా నున్నది. ఇంకా ఒకటి, రెండు డిమాండ్లు ఉన్నవి కాబట్టి cut-motions సమయములో సమాధానము చెబుతాను కాబట్టి ఈ ప్రతిపాదనను, ఒక కోటి 22 లక్షల 66 వేల రూపాయిలు అటవీశాఖకు, 4 వ డిమాండుగా శ్రీ గవర్నరుగారి శిఫార్సును అనుసరించి pass చేయవలసిందిగా శాసనసభవారిని కోరుతూ ఈ అటవీశాఖను గురించి ఇంతటితో విరమిస్తున్నాను.

మత్స్యశాఖను గురించి అది ఎక్కువ అభివృద్ధిలో నున్నదని చెప్పుకో డానికి అవకాశాలున్నట్లు కనుపించడము లేదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్షా, ఒక **note type** చేయించి మా అందరకూ ఇచ్చారు. ఇప్పుడు ఉపన్యాసం...

శ్రీ ఎం. పళ్ళంరాజు : Note నిన్న మధ్యాహ్నమే రావడంచేతను, దానిని **translate** చేసుకోడానికి అవకాశం లేకపోవడంచేతను అన్ని విషయా లను క్రోడీకరించి ఇప్పుడు సంగ్రహంగా చెబుతున్నాను. **Note** లో అన్ని విషయాలను **cover** చేయుడం జరిగింది. నేను జవాబు చెప్పేటప్పుడు, **cut-motions** కు జవాబుచెప్పే సందర్భంలో సంపూర్ణముగా జవాబు చెబుతానని తమద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను.

మత్స్యపరిశ్రమలో ఎంతవరకు అభివృద్ధి చెందామనే విషయం కొంచెం ఆలోచనీయమై యున్నది.

**Inland fishing** విషయంలో అభివృద్ధికరంగానే ఉన్నామని చెప్పకోక తప్పదు. క్రిందటి సంవత్సరమే 2 కోట్ల విత్తనములను అన్ని చెరువులలోను వేయగలిగినాము. ఆంధ్రరాష్ట్రానికి కోస్తాప్రాంతం ఎక్కువగానే ఉన్నది. కోస్తా ప్రాంతంయొక్క విస్తీర్ణం 700 మైళ్ళు, అయినప్పటికి **deep sea fishing** అభివృద్ధి చేయలేకపోయామనేమాట వాస్తవమే. చాలసంవత్సరాల నుంచి అగ్రికల్చరల్ డైరెక్టరుగారు **expert** కాకపోవడమే దానికి కారణము అనుకొంటాను. **Expert** అయిన డైరక్టరును వేసుకోలేక పోయాము. కాని, ప్రభుత్వం బాగుగా ఆలోచించి గతసంవత్సరమే డిసెంబరు 6 వ తేదీన **expert**ను డైరెక్టరుగా నియమించుకోవడం జరిగింది. అందువల్ల ఇకనుంచి **deep sea fishing** విషయంలో అభివృద్ధికరమైన పనులు సాగించడానికి అవకాశం ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు దీనివల్ల వచ్చే ఆదాయం తక్కువగానే ఉన్నట్లు కనుపిస్తున్నది. ఈ శాఖ చాల **develop** కావలసి యున్నది. మత్స్య పరిశ్రమలో ఉండేవారందరికీ వలలు, బోట్లు ఉచితముగా ఇవ్వడానికి 32 లక్షల రూపాయల ఖర్చువరకు సూచించబడివున్నది. ఆదాయంమాత్రం 7 లక్షలే కనుపిస్తోంది. **Capital investment** ను మినహాయిస్తే సిబ్బంది ఖర్చు రవాణా ఖర్చులకు 9 లక్షల రూపాయిల ఖర్చు అవుతుంది. లోటు రెండు లక్షలు ఉన్నది, పల్లెవారందరికీ సౌకర్యాలు కలుగజేయుటలో ముందుగా వివిధ ప్రాంతాలనుంచి రోడ్లు వేయవలసి యున్నది. ఇందుకుగాను, దాదాపు కోటి రూపాయలవరకు ఇవ్వాలని భారతప్రభుత్వంవారు యిదివరకే అనుకొన్నారు. ఏ ఏ ప్రాంతాలలో ఏవిధంగా రోడ్లు వేయాలనే విషయమై సూచనలిచ్చే స్థితిలో మన ఆఫీసరులు లేనందు చేతనూ, మత్స్యశాఖ, అగ్రికల్చర్ అటవిశాఖలతో మిశితమై యుండి ఆ శాఖవారు **animal husbandry** మీదనే మొగ్గుచూపుతూ, మత్స్యశాఖను సరిగా చూడకపోవుటచేతను ఆలస్యం జరిగింది. ఇప్పుడు యీ శాఖకు ప్రత్యేకంగా ఒక డైరక్టరుగారు ఏర్పాటైనారు కాబట్టి కార్యక్రమం త్వరత్వరగా సాగుతుంది. శ్రీకాకుళం మొదలు నెల్లూరు జిల్లావరకూ వుండే సముద్రప్రాంతాలలో వుండే పల్లీయు లందరికీ రవాణా సౌకర్యాలు కలిగించడానికి అభివృద్ధికరమైన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నాలు జరుగుతాయని మీద్వారా సభ్యులకు హామీ ఇవ్వగలుగుతున్నానని మనవి చేస్తున్నాను.

మత్స్య పరిశ్రమపై ఆధారపడి జీవించేవారందరికీ **sea fishing** అలవాటు చేయడానికి కాకినాడలో ఇదివరకే ఒక కేంద్రం ఏర్పాటు చేశారు.

శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు) : అధ్యక్షా, House లో quorum లేనట్లుగా కనబడుతున్నది.

మిస్టర్ స్పీకర్ : ఉన్నదేమో, ఇప్పుడు చూడనక్కరలేదు.

శ్రీ ఎం. పళ్ళంరాజు : 1954 వ సంవత్సరంనుంచీ ప్రయత్నం చేయగా చేయగా ఇప్పటికి 40 మంది trainees వచ్చారు.

ఇంకా 20 మందిని తర్ఫీదు చేస్తున్నాము. వీరందరికీ మంచి బోట్లు, మెషినరీ కూడ ఇవ్వడం జరుగుతోంది. పట్టిన చేపలను అమ్మడానికి మార్గం ఉండాలి. చేపలు నిలవవుండే సరుకు కాదు కాబట్టి అవి పాడైపోకుండా జాగ్రత్తగా store చేయవలసియున్నది. విశాఖపట్టణంలో ఒక cold storage ని నిర్మాణం చేస్తున్నారు. 1954 వ సంవత్సరంనుంచీ మెషీనరీ వస్తున్నప్పటికి కూడ cold storage ఏ ప్రాంతంలో నిర్మించాలో తెలియకపోవడంవల్ల ఇంత వరకు ఆ పని కాలేదు. నిరుటినుంచీ ఆ పని జరుగుతోంది. త్వరలో పూర్తి అవుతుంది. ఈ plant ను instal చేసిన తరువాత పచ్చిచేప చాలకాలం నిలవ వుండేందుకు వీలుగా చేయవలసియున్నది. మత్స్యపరిశ్రమవల్ల జీవించేవారికి ప్రభుత్వం తగు సౌకర్యాలు చేస్తున్నది. రవాణా విషయంలో అడ్డంకులుండడం చేతను, పట్టిన చేపలకు సరైన ఖరీదు రాకపోవడంచేతను వారు కష్టదశలో ఉన్నారనే సంగతి మనందరికీ తెలిసినదే. ముందుగా రవాణా సౌకర్యాలు కలిగించాలి. నిరుటి సంవత్సరమే ప్రభుత్వం 2 motor vans ను ఏర్పాటు చేసింది. ఈ సంవత్సరం చేపలను మంచుతో కప్పి రవాణా చేయడానికి మరొక 8 vans ఇవ్వడానికి సంకల్పించబడిందని నేను మనవిచేస్తున్నాను. మత్స్యములను సక్రమంగా ఎండబెట్టి ఎగుమతిచేయడానికి సౌకర్యాలు చేసి, ప్రభుత్వం ద్వారానే వాటిని ఖరీదు చేయించగలిగినట్లయితే వారిని మధ్య దళారీలవల్ల కలిగే బాధలనుంచి తప్పించడానికి అవకాశం ఉంటుందనుకొంటు న్నాను. ఈ విషయమై మత్స్య పరిశ్రమయే జీవనంగాగలవారితో సంప్రదించి తగు ఏర్పాట్లుచేయడానికి ప్రభుత్వం పూనుకొంటుంది. ఈ డిపార్టుమెంటు నభివృద్ధిచేయడానికి ఇప్పుడు ప్రభుత్వం కోరిన 85 లక్షల రూపాయలను శాసన సభ సభ్యులు ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

నాగార్జునసాగర్ రిజర్వాయర్ వద్ద 100 చదరపు మైళ్ళు విస్తీర్ణంకలిగిన ఒక జలాశయం నిర్మాణమవుతున్నది. అదికూడ మనం తీసుకుంటే సంవత్సరానికి ఒక లక్షరూపాయలకు పైగా ఆదాయం వస్తుందని అంచనా వేయబడింది. ఈ సంవత్సరంలో దానిని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్నది. జలాశయాలలో ఉండే చేపలవల్ల సక్రమంగా ఆదాయాన్ని పెంపొందించడానికి ప్రయత్నం చేయబడుతోంది, నిన్నను, మొన్నను నేను డైరెక్టరుగారితో

మాట్లాడినదానినిబట్టి 4, 5 లక్షల రూపాయలవరకు ఆదాయం రాగలదనే ఊహా కలిగింది. ఈ బడ్జెట్‌లో ఆ సంఖ్య చూపలేకపోయినప్పటికీ revised budget లో 2, 3 లక్షల ఎక్కువ ఆదాయం చూపగలమని నేను ఆశిస్తున్నాను.

సాగరగమన ప్రాంతములో నదులు ప్రవేశించేచోట్లలో చేప విత్తనములు ఎక్కువగా తయారవుతాయి. వాటిని మత్స్యసంఘమువారి సంరక్షణలో ఉంచి జాగ్రత్తపరచడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాశయా, Technical side న మనకు ఎక్కువగ తెలియకపోవడంచేత inland fishing లో మాత్రమే ఎక్కువ అభివృద్ధిని పొందగలిగామని మీద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను. 80 వేల ఎకరాలకు నిండిన జలాశయాలలో inland fishing అభివృద్ధికర ఏర్పాట్లు జరుగుచున్నవి.

అందులో 22 వేల చెరువులు ఫిషరీస్ డిపార్టుమెంటు అధీనంలో ఉన్నవి. అందులో విత్తనాలువేసి పెంచి కావలసినవారికందరికి ఈ fingerlings సప్లయి చేయడంలో 2 కోట్ల పైచిలుకు సప్లయి చేయగలిగారు డిపార్టుమెంటువారు. తద్వారా ఏడులక్షల రూపాయిల ఆదాయం వచ్చింది. అందుచేత ఈ మత్స్య పరిశ్రమ విషయంలో ఇంకా మనం శ్రద్ధతీసుకోవలసిన అవసరం ఉంది. చేపలను సక్రమంగా ఎండబెట్టే ఏర్పాట్లకై ఇదివరకు ఎప్పుడో 31 fishing yards ప్రభుత్వం ఏర్పాటుచేసినది. కాని ఇప్పుడు ఉప్పుధరలు ఇదివరకు మాదిరిగా పూర్తిగా subsidise చేసి ఇచ్చేపరిస్థితి పోవడంచేత 31 లోని 25 yards మూసి వేయబడినవి. మరల ఈ మధ్య సగం సబ్సిడీతో ఉప్పును సప్లయి చేయడంచేత ఇంకొక 7 yards పనిచేయడం మొదలు పెట్టినవి. లక్షరూపాయలు ఇంకా ఎక్కువగా ప్రభుత్వంఖర్చుచేసి అయినా, మత్స్యభక్షకులైనవారి ఆరోగ్య రక్షణ కూడా ప్రభుత్వబాధ్యతే కాబట్టి curing yards అన్నిచోట్లా ఉచితంగా ఉప్పు సప్లయిచేసేవిషయంకూడ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దీని విషయంలో రివైజ్డ్ బడ్జెటులోతమముందు పెడతామని మనవిచేస్తున్నాను. ఈవిధంగా మత్స్యపరిశ్రమ విషయంలో ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. పాశ్చాత్యదేశాలలో, ముఖ్యంగా స్కాన్‌డినేవియన్ దేశమ్సులో deep sea fishing వల్ల వచ్చే ఆదాయంతో ప్రజాబాహుళ్యం అంతా జీవిస్తూ వుంటే ఇంత కోస్తా కలిగిన ఆంధ్రరాష్ట్రంలో తక్కువ ఆదాయం సంపాదించడం శోచనీయమే. మనకు భూభాగం నుంచే సంపూర్ణమైన ఆహారపదార్థాలు లభించడంచేతనో, దానియందు శ్రద్ధ తక్కువగుటచేతనో deep sea fishing లో మనకు అలవాటు లేకపోవటంచేతనో ఆదాయం తక్కువగానే చేసుకుంటున్నాము. ఒక దశాబ్దంలో కొన్ని కోట్ల రూపాయలు deep sea fishing వల్ల ఆంధ్ర రాష్ట్రానికి లభించగలదనే ఆశ నాకు కలుగుతున్నదని సభ్యులకు మనవి చేస్తున్నాను.

**Animal Husbandry** కి చెందిన XXI డిమాండును తమ ఆమోదానికి పెడుతున్నాను. అందుకొరకై రు 1,43,30,000 లు శాంక్షన్ చేయవలసిందిగా సభవారిని కోరుతున్నాను. మనరాష్ట్రం పంజాబురాష్ట్రం తరువాత పశు సంపదలో అగ్రస్థానం వహిస్తున్న రాష్ట్రం మన రాష్ట్రంలోని **live stock population** 2,93,13,000 ఉన్నట్లు క్రిందటి జనాభానుబట్టి అంచనా వేయ బడింది. అంటే భారతదేశంలో ఉన్న పశుగణంలో 9 వ వంతు మన రాష్ట్రంలో ఉన్నదన్నమాట. ఏది పశుసంపదను అభివృద్ధి చేసుకోవలసిన విధానం అనేది చూడవలసి ఉంది. పశుగణం రెండు కోట్లకు మించి, షుమారు మూడు కోట్ల వరకు ఉన్నప్పటికి, మనం అనుకున్న విధంగా, అంటే ఇతర దేశాలలో వున్న విధంగా, ప్రతి పశువు - గోవుకాని, గేదెకాని - పాడిని ఇవ్వలేని పరిస్థితి మన దేశంలో ఉంది. దేశం బీదతనంలో ఉండడంచేతనో, మన ఆవులకు గేదెలకు కావలసిన విధంగా పుష్టికరమైన ఆహారం ఇవ్వకపోవడంచేతనో, పశుజాతిలో మంచిరకం ఎంచి అభివృద్ధికరంగా చేయకపోవడంచేత మంచిజాతి క్రమంగా క్షీణించిపోవడంచేతనో ఈ రకమైన పరిస్థితి మనదేశంలో ఉంది. ఏది ఏమైనప్పటికి మనది వ్యవసాయ దేశం, మనది వ్యవసాయ రాష్ట్రం కావడంచేత పాడిని అభివృద్ధిచేయడం కోసమే కాకుండా వ్యవసాయానికి అనువగు పశుగణాన్ని కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం మన రాష్ట్రానికి ఉంది. అందుచేత **Animal Husbandry Department** వారు ఎక్కువ పాడిని ఇచ్చే విధంగానే కాకుండా భూమిని దున్నుటకుకూడా ఉపయోగపడే పశుగణాన్ని అభివృద్ధి పరచాలని రెండురకాలైన విధాలుగాను ప్రయత్నం చేస్తున్నారు. ఏ యార్కు షైర్, జెరిశీ ఆవునో తెచ్చినట్లయితే అది మన వ్యవసాయ సంబంధమైన ఏర్పాట్లకు ఎక్కువగా ఉపయోగించకపోవడంచేత, ఏ నెల్లూరు అబోతులతోనో ఒక విధమైన మిశ్రమజాతిని తీసుకువచ్చి మనకు అనువగు విధంగా పశుగణాన్ని అభివృద్ధిచేయాలని అనేకచోట్ల **breeding centres** ప్రభుత్వం ఏర్పాటుచేసి ప్రయత్నం చేస్తున్నది ఈవిధంగా డిపార్టుమెంటువారు పశుగణం అభివృద్ధి కొరకు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా మనది గోపూజచేసే దేశమైనప్పటికీ మనం గోవులను సక్రమంగా చూకడంలేదు. పశువులు వ్యాధికరంగా ఉన్నపుడు వాటిని గురించి తగుశ్రద్ధ తీసుకోవడం అవసరమనే అభిప్రాయంతో వాటికి వైద్యసహాయం చేయడానికై వెటర్నరి హాస్పటల్సును రాష్ట్రమంతటా ఏర్పాటుచేసి ఉన్నాము. తద్వారా పశువులకు వచ్చే రోగం నిదానం చేసి నివారణచేయడమే కాక—**curative** దృష్టిలోనే కాకుండా—**preventive** గా కూడా వాటికి వాక్సినేషన్ చేసి రిండర్ పెస్టు, దొమ్మ మొదలైన జబ్బులు రాకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాము. **Preventive measures** విషయంలో మనరాష్ట్రం అన్నిరాష్ట్రాలకంటె ముందుగానే ఉంది. 20

జిల్లాలలోను, మూడు జిల్లాలలో తప్ప మిగతా జిల్లాలలో సర్వేచేసి వైద్య సహాయం చేయగలిగామని చెప్పడానికి నేను చాలా గర్విస్తున్నాను. పశువులతో బాటు గొర్రెలను మేకలను కూడా అభివృద్ధిచేసుకోవలసిన అవసరం ఉంది. మనదేశంలోని అన్నిరాష్ట్రాలలోకంటె మన రాష్ట్రంలోనే ఎక్కువగా గొర్రెలు ఉన్నట్లుగా లెక్కలవల్ల తేలుతుంది. అదేవిధంగా కోడి జాతి కూడా యావద్భారతదేశంలోను ౧ వ భాగం మనరాష్ట్రంలోనే ఉత్పన్నం అవుతున్నట్లు కనిపిస్తున్నది.

కోళ్ళు, బాతులు వగైరాలను కలకత్తా, బొంబాయి ప్రాంతాలకు మనం ఎగుమతిచేయడంలో మనకు చాలా ఆదాయం వస్తున్నది. అది డిపార్టుమెంటు వల్ల జరిగినా లేకపోయినా రైల్వే స్టేషన్ల లెక్కలలో చూస్తే కొన్ని కోట్ల రూపాయల విలువగల కోళ్ళు, బాతులు ఇతర రాష్ట్రాలకు, బొంబాయి, కలకత్తా ప్రాంతములకు మనం ఎగుమతిచేస్తున్నట్లుగా కనిపిస్తున్నది. మంచి రకంగా కోళ్ళను పెంచడానికి **Farms** పెట్టి **Animal Husbandry** శాఖ వారు ప్రయత్నంచేస్తున్నారు అందుచేత ఈ విషయంలో కూడా తమరందరూ సహాయంచేసి దీనికి కావలసిన బడ్జెటు డిమాండును **pass** చేయవలసిందని కోరుతున్నాను. మన రాష్ట్రములో వైద్య సహాయమునకై 14 డిస్పెన్సరీలు ఉన్నవి, **Minor Veterinary Dispensaries** 20 పెట్టబడినవి. **Touring vans** వగైరా 60 ఉన్నవి, **Aid Centres** 50 ఉన్నవి. ఈ విధముగా శాఖ పనిచేస్తున్నది. ఇది సరిపోతుందనుకోను, అయినప్పటికి ఇది నిర్వర్తించే డాక్టరు ట్రెయినింగు అయినవారు కూడా ఎక్కువగా లేరు. అందుచేత రెండు సంవత్సరాల క్రితం ఆంధ్రరాష్ట్ర ప్రాంతంలో తిరుపతిలో ఒక కాలేజి పెట్టారు. హైదరాబాదులో ఇదివరకునుంచి యూనివర్సిటీ తరఫున ఒకటి ఉంది. తద్వారా ఇప్పటికి కావలసిన డాక్టరు గాని పశు పోషణ విషయంలో డైరీలు పెట్టడానికి సిబ్బందిగాని తర్ఫీదు అయినవారు ఎక్కువ లభించడంలేదు. అయినప్పటికి అందుకోసం **middle course** ఏర్పాటుచేసి హైదరాబాదులో ఒకటి, ఆంధ్రప్రాంతములో వాత్తేరులో ఒకటి పెట్టి మధ్యతరగతినుండి పశు సంరక్షణచేసే కోర్సు ఏర్పాటుచేశారు. దానివల్లకూడా త్వరితగతిని తగినసిబ్బంది ఇంకా రాదు. రాష్ట్రానికి కావలసిన విధముగా చేయడానికి ఇంకా చాలామంది **trainees** కావలసి ఉన్నారు. కాబట్టి దానికోసం ప్రభుత్వం ఇంకా ఆలోచనచేయవలసి ఉన్నదేమోనని నాకు కనిపిస్తున్నది. అందుచేత వెంటనే కాలేజీ పెట్టినప్పటికీ మూడు సంవత్సరాలవరకు వారు సంపూర్ణ పండితులై బయటకు రావడానికి వీలులేదు. రెండు మూడు సంవత్సరాలవరకు ఈ కొరత తీరని విధముగా ఉంటుందనుకుంటాను. అంతే కాకుండా మన రాష్ట్ర పశు సంపదవల్ల ఆంధ్ర రాష్ట్రము

నుండి నెయ్యి ఎగుమతిచేయడంచేత 3 కోట్ల రూపాయలు పై చిల్లర మనకు ఆదాయం వస్తుంది. అది గుంటూరు మొదలగు పెద్ద పట్టణాలనుండి, ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి కలకత్తాకు ఎగుమతివల్ల 2 కోట్ల రూపాయలు, బొంబాయి ప్రాంతమునకు ఎగుమతి చేయడంవల్ల ఒక కోటిరూపాయలవరకు లభిస్తుంది. ఈ విధముగా పాలను నేయిగాచేసి వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేయడమే కాకుండా ఇతరదేశాలమీద ఆధారపడి పాలపొడి తెచ్చుకోకుండా మనమే ఉత్పత్తి చేసుకునేవిధంగా ప్రభుత్వం బెజవాడ, హైదరాబాదు, సికిందరాబాదు పట్టణాలను ఒక యూనిట్‌గాచేసి ఒక Milk Supplying and Milk Powder Factory ని నిర్మాణం చేస్తున్నారు. దానికి మూడుకోట్లు వెచ్చింపబడనై యున్నది. దానికి U. N. E. S వాళ్ళుకూడా ఒక కోటి రూపాయలు సహాయము చేయనై యున్నారు. ఆ స్కీము యీ మధ్యనే మొట్ట మొదట మాత్రం ఒక pilot scheme గా నిర్మాణమై యున్నది. అందుచేత ఆ విధముగా మనం ఏర్పాటు చేస్తున్నాం అంతేకాకుండా పల్లెటూర్లలో ఉండే పాలన్నీ హోటళ్ళకి రావడంచేత పల్లెప్రాంతాలలో ఉండే ముందు పౌరులుగా రాబోయే బిడ్డలందరూ క్షీణిస్తున్నారు. అందుకుగాను ప్రతి 50 వేల జనాభా కలిగిన పట్టణంలోకూడా ఒక డైరీఫారంను పెట్టాలని ప్రభుత్వం సంకల్పమై ఉన్నది. దానికి మన భారతప్రభుత్వ పశుసంరక్షణ ఆహార మంత్రిగారైన శ్రీ పాటిల్‌గారుకూడా మనకు సహాయం చేయడానికి యీ విధంగా చేస్తే 60% aid యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. అందుచేతకూడా ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. ఈ సంవత్సరం ఎక్కువభూమి acquire చేయని పరిస్థితులలో ప్రభుత్వభూములలో డైరీ పెట్టడానికి, కాకినాడలో ఆలోచన జరుగుతున్నది. ప్రభుత్వము అప్పుడే ఏర్పాట్లన్నీచేసి ఈ 31 వ తేదీలోపల డైరీఫారం పెట్టి feeding farm కూడా పెట్టి, pig breeding, sheep breeding ఎక్కువ ఆదర్శప్రాయంగా చేయాలని ప్రయత్నం చేస్తున్నది. ఈ Animal Husbandry విషయంలో జరిగిన ఘనకార్యం ఏమిటంటే విశాఖపట్టణంలో పెట్టిన డైరీ ఫారం భారతదేశంలో ఉన్న అన్ని ఫారములకంటె బాగాఉందన్న పేరుమాత్రం సంపాదించుకోగల్గింది, అక్కడ ఉండే గేదెలన్నీకూడా ఢిల్లీనుంచి మనం తీసుకువచ్చి ఏర్పాటు చేసినప్పటికీ, మొన్న జరిగిన ప్రదర్శనలో పంజాబులో నుండి తెచ్చిన గేదెలకంటె ఇక్కడ పెరిగిన గేదెలు ప్రథమ బహుమానం పొందినవి. ప్రథమ బహుమానం పొందినందుకు Animal Husbandry Department ను కొంచెం అభినందించాలని తోచుచున్నది. ఇంక ఆర్థికాభావం చేత వారికి కావలసిన సొమ్మును ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాం, లేకపోయిన ఎడల తప్పకుండా Animal Husbandry Department మాత్రం ఇంకా ఎక్కువ results చూపి మన ఆంధ్రకి ఎక్కువగా భాగ్యము చేకూర్చగలుగు

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

for not afforesting the demanded hills in the reserve forests in Chittoor District.

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

For not completing working plans in many districts.

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

to criticise the Government for not developing zoological gardens.

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

for the failure of the Government to start forest industries like saw mill, lac production etc., in as many places as possible.

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

For the failure of the Government to start a research station in Chittoor district to conduct researches in forestry especially on fast growing species in eroded soils.

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

for not training personnel in soil conservation.

*Mr. Speaker:* Motions moved.

*Sri B. Dharmabhikshani :* Sir I beg to move :

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest department by Rs. 100

సాగులాయకీ భూములను ఫారెస్టు నుండి విడదీసి భూమిలేని పేదలకు పట్టాలపైన ఇచ్చి అధికాహారోత్పత్తికి పూనుకోక పోవడమును గురించి.

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

రిజర్వు ఫారెస్టు సరిహద్దులు గ్రామంచుట్టూ పశువులు నిలచుటకు వీలుగా మినహాయించుటకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడం గురించి.

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

రిజర్వు ఫారెస్టు ఏరియా నుండి వ్యవసాయ అవసర పరికరములు తెచ్చుకొనుటకు రైతులను ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,22.56,600 for Forest Department by Rs. 100

రిజర్వు ఫారెస్టు నుండి ఏ వృత్తి లేని వెనుకబడిన తరగతుల ప్రజలు ఎండుపుల్లలు తెచ్చుకొని జీవనోపాధి గడుపుకోకుండా ఫారెస్టు ఉద్యోగులు కలిపించే ఆటంకములను తొలగించుటకు.

*Mr. Speaker :* Motions moved :

*Si G. Yellamandareddy :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,22.56,600 for Forest Department by Rs. 100

నెల్లూరు జిల్లా రద్దయిన జమీందారీ ప్రాంతములో కనిగిరి, పొదిలి దర్శి కంచెపుల్లరుల పద్ధతిని యింతవరకు రద్దుచేయనందున.

To reduce the allotment of Rs. 1,22,56,600 for Forest Department by Rs. 100

రాష్ట్రములోను, జిల్లా స్థాయిలలోను వివిధ పార్టీల వారితోను సలహా కమిటీలు ఏర్పరిచి ఫారెస్టు విషయాలలో సరిగా యింతవరకు చర్యలు తీసుకోనందుకు.

*Mr. Speaker :* Motions moved :

*Sri Vavilala Gopalakrishnayya :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1.22,56,600 for Forest Department by Rs. 100

to impress upon the Government to allow forest areas where no regeneration was possible to the poor Harijans and Vimuktajati people for cultivation.

*Mr. Speaker* : Motion Moved.

To reduce the allotment of Rs. 1,43,30,000 for Animal Husbandry by Rs. 100

to criticise the Government for not providing permanent quarters to Palamaner cattle farm.

*Mr. Speaker :* Motion moved.

*Sri Mohammad Tahaseel :* Sir, I beg to move.

To reduce the allotment of Rs. 1,43,30,000 for Animal Husbandry by Rs. 100

ఏజన్సీ ప్రాంతాలకు ఆబోతులను, మంచిరకం ఆవులను, గొర్రెలను, మేకలను, కోళ్ళను విరివిగా సప్లయి చేయలేకపోవుచున్నందుకు.

*Mr. Speaker :* Motion moved.

(*Sri P. Narasingrao in the Chair*)

*శ్రీ మహమ్మద్ తహశీలు (భద్రాచలం జనరల్) : అధ్యక్షా, ఇప్పుడు అడవీశాఖా మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ డిమాండులో గత సంవత్సరముకంటె ఈ సంవత్సరము కాస్త ఎక్కువగా అడవుల నిమిత్తము కేటాయించిన మాట వాస్తవము. ఈ కేటాయించిన దానిలో దేనికి ఎంత కేటాయించినదీ చూసినపుడు అడవుల పెంపకానికి రు. 2,29.400 లు కేటాయించితే దానికి సంబంధించిన సిబ్బందికొరకు రు 4,51 500 లు వరకు కేటాయించడము జరిగింది అడవుల అభివృద్ధికోసము, వాటి రక్షణకోసము కేటాయింపును తక్కువచేసి, సిబ్బందికొరకు ఎక్కువ చేయడము ఏ విధముగానూ న్యాయముగా లేదు. అడవులను పెంచాలనే కాంక్ష ఉన్నపుడు వాటి పెంపకానికి ఎక్కువ డబ్బును allot చేయవలసిన అవసరముంది గత సంవత్సరము ఎంత ఖర్చు చేశారో ఏమో, వాటి లెక్కలు అయితేమాత్రము ఇక్కడ లేవు.

1958 వ సంవత్సరపు బడ్జెటులో సిబ్బందికొరకు allot చేసిన యావత్తు డబ్బు ఖర్చుచేస్తూ పోయారు. ఈ అడివి సంరక్షణకోసము allot చేసిన డబ్బులో సుమారు 9 లక్షల రూపాయలకు పైగా మిగిల్చివేయడము జరిగింది. వెల్లడి ప్రాంతాలలోని అడవులనుంచి మంచి ఫలసాయాన్ని తీసుకొనివచ్చి మనకు ఎక్కువ ఆదాయాన్ని చేసిపెట్టేటటువంటి ఫారెస్టురోడ్ల విషయములోనే ఒక లక్ష 50 వేల రూపాయలు ఖర్చు చేయకుండా మానివేశారు. అదేవిధముగా అడవుల పునర్నిర్మాణము నిమిత్తము ఒక లక్ష రూపాయలు ఏమీ ఖర్చుచేయకుండా తీసిపారేయడము జరిగింది. గోదావరివరదలకు గట్లు విరిగిపోకుండా ఉండేందుకు, ఈ అడవులు చెడిపోకుండా ఉండేందుకు 10 లక్షల రూపాయలు అప్పటిలో కేటాయిస్తే ఆ డబ్బును ఖర్చుచేయక, వాటికి వేసిన 22 స్కీములను

ఎత్తిపారేశారు. సిబ్బందికొరకు allot చేసిన డబ్బును ఖర్చుచేయడము జరుగుతోంది. ఇవాళ రిజర్వు ఫారెస్ట్సుయొక్క గొడవ చాల ప్రధానముగా ఉంది. లైనులు వేసేటపుడు ఫారెస్టు డిపార్టుమెంటువారు తమ ఇష్టమువచ్చినట్లు, తమ చిత్తమువచ్చినట్లు, ఎవ్వరితోను సంప్రతించకుండా ఆ లైనులను గ్రామాలకు ప్రక్కగానే కలిపివేయడము జరుగుతోంది. అన్ని ప్రాంతాలనుంచి వచ్చిన సభ్యులు ఇది చాల అన్యాయమని చెప్పడము జరుగుతోంది. దానికి పరిష్కారమార్గ ముందా అంటే ఉందికాని డిపార్టుమెంటువారు ఏమీ శ్రద్ధ తీసుకొనడము లేదు. రిజర్వు ఫారెస్టుకోసము లైను తీసేటప్పుడు ఫారెస్టు డిపార్టుమెంటు తరిఫున ప్రత్యేకముగా ఒక ఆఫీసరు నియమింపబడుతారు. ఆయన వచ్చి యెవ్వరితోను సంప్రదించకుండానే లైను వేసుకొని వెళ్ళిపోతాడు. తరువాత సెటిల్‌మెంటు ఆఫీసరు వచ్చి దానిని ఖాయం చేసుకొని పోవడము మూలముగా అనేక యిబ్బందులు కలుగుతున్నది. ఆ Working Officer లైను వేసుకొనేటప్పుడు ఆ గ్రామప్రజలతోను అక్కడున్న M. L. A. లతోను consult చేసినట్లయితే వారు సరియైన సలహాలు ఇస్తారు. దాని ప్రకారము లైను వేసుకొంటూపోతే బాగుంటుంది. నల్గొండజిల్లా హుజూరునగర్ తాలూకా రావిపాడు గ్రామములో గ్రామానికి మరీదగ్గరనుంచి యీ లైనును తీసుకొని పోయారు; పశువులు బయటకు వెడితే అ రిజర్వు ఫారెస్టులోకే వెళ్లాలి కాని ఇంక ఎక్కడా నిలబడడానికి ఆస్కారము లేదు. ఇక ముందయినా లైనులను వేసేటప్పుడు ఆ గ్రామ ప్రజలతో consult చేసి వేసే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. లక్షల కొలది రూపాయలు ఖర్చుపెట్టి ప్రాజక్టులు కడుతున్నారు ఆ ప్రాజక్టు క్రింద వున్న ఆయకట్టు అంతా ఇరిగేట్ అయితేగాని ఆ ప్రాజక్టు కట్టిన ప్రయోజనముండదు. వేములూరు ప్రాజక్టు వుంది. రు. 13 లక్షలు ఖర్చుపెట్టి దానిని కట్టారు. దానికింద వున్న 2000 ఎకరాలు భూమిని ఫారెస్టు అని చెప్పి వ్యవసాయము చేసుకొనడానికి ఇవ్వకుండా ఆటంకము చేస్తున్నారు దీని విషయములోకూడ శ్రద్ధ తీసుకోవాలని కోరుచున్నాను. పనికిరాని అడవులు చాల వున్నాయి ఫారెస్టు డిపార్టుమెంటువారు 'ఇదిమాది' అని చెప్పి వ్యవసాయము చేస్తున్న రైతులను రానీయకుండా చేస్తున్నారు. అడవుల పెంపకానికి పనికిరాని భూముల విషయములో మంత్రిగారు శ్రద్ధ తీసుకొంటామని చెప్పారు. దాని విషయములో కాలము వృధాచేయక తొందరలో ఆ భూము లన్నింటిని తీసుకొని బీదరైతాంగానికి ఉచితముగా ఇచ్చి వాటికి పట్టాలివ్వాలని మనవి చేస్తున్నాను. 'పుల్లరి' అని ఒకటి వుంది. గోవులను పూజించే మనదేశములో వాటికి సరియైన రక్షణ ఇవ్వలేకపోతున్నామని మంత్రిగారు ఇప్పుడే చెప్పారు. నేను వారిని మరోప్రశ్న అడుగుతున్నాను. గోవులు నోరులేని జంతువులు; అవి

మేత మేయడానికికూడ నోచుకోలేదా ? వాటికి ప్రత్యేకముగా పుల్లరి వసూలు చేయవలసిన అవసరము దేనికి ఏర్పడుతుందని వారిని ప్రశ్నిస్తున్నాను. పుల్లరి వసూలు చేయడములో ఇంకొక గమ్మత్తు వుంది. ఎద్దు వున్నాయనుకోండి జతకు వసూలు చేస్తారు. 'నాదగ్గర 5 ఎడ్లే వున్నాయి; అయిదింటికే పుల్లరి ఇస్తాను, ఎద్దు ఒకటింటికి అర్ధరూపాయి చొ. న అయిదింటికి అయిదు అర్ధలు రు. 2-8-0 లు ఇస్తాను' అంటే 'లేదు నీవు ఆరింటికి ఇవ్వవలసినదే' అని రు. 3 లు వసూలు చేస్తున్నారు. ఒక ఎద్దువుంటే జతకు వసూలు చేయడం చాల అన్యాయం. ఇది వైజాగ్ జిల్లాలో జరుగుతోంది. కాంగ్రెసు సభ్యులు కూడ చెపుతున్నారు. అందుచేత పూర్తిగా ఈ పుల్లరి అని చెప్పి వసూలు చేయడము తీసివేయాలి లేకపోతే ఎన్నివుంటే అన్నింటికే వసూలుచేయాలని మనవిచేస్తున్నాను. అడవులు నశించిపోతున్నవి. అడవులలో గడ్డి చాల తగ్గిపోతోంది. వ్యవసాయశాఖవారు ఒక కొత్త గడ్డిపేరు -ఆపేరు నావద్ద లేదనుకోండి- చెప్పారు. అది కోతకు 3 సారులు పనికివస్తుంది అని చెపుతున్నారు; దానిని ఇంకా విస్తారముగా పెంచే అవసరముందని మనవిచేస్తున్నాను. ఏజన్సీ ప్రాంతాలలో బాగా దట్టమైన అడవులున్నాయి. వెల్లడిప్రాంతాల నేకమున్నాయి. చిన్న చిన్న అడవులలో కూపులు తీస్తారు. ఆ కూపులద్వారా వంటచెఱకు సప్లయిచేయకుండా విడిచిపెట్టడమువల్ల వారి యిష్టమువచ్చినట్లు దొంగతనముగా తీసుకొనిపోవడము జరుగుతోంది. వెల్లడి ప్రాంతాలలోవున్న అడవులను సరియైన కూపులుగా తీసి పాట పెట్టి, సరియైన రేటుకు ఇచ్చే ఏర్పాటు చేయవలసిన అవసరముంది. నెల్లూరు జిల్లాలో ఏవిధముగా దొంగతనముగా కొట్టుకొనిపోతున్నారో శ్రీ కాసిం వెంకటరెడ్డిగారు నంబర్లతోసహా చెపుతున్నారు. ఫారెస్టు ఆఫీసర్లు ఏమీ సౌకర్యము కల్గించుకొనడములేదని జనరల్ ఉపన్యాసములో కూడ చెప్పారు. Cut motion కూడ ఇచ్చారు. ప్రస్తుతం వారు ప్రభుత్వపార్టీ కాబట్టి ఆ cut motion ను move చేయరనుకోండి. దానిలో వివరముగా వుంది. బాధ్యత కలిగినవ్యక్తి ఎవరైనా వచ్చినట్లయితే ఆ మోళ్ళన్నింటిని చూపిస్తానని సవాలు చేస్తూ ఉపన్యాసము చేశారు. 4, 5 రోజులు తరువాత వారికి ఎటువంటి సమాధానము రాలేదని చెప్పారు. దానివిషయములో ప్రత్యేకముగా ఒక ఉద్యోగిని నియమించాలి. లేకపోతే మంత్రిగారు అక్కడికి వెళ్ళినపుడు చూసి అక్కడ జరిగే అన్యాయాలను అరికట్టడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అదే విధముగ Virginia Tobacco మన రాష్ట్రములో పెరుగుతున్నది. అది ముఖ్యంగా గుంటూరు జిల్లాలో ఎక్కువగ పండుతున్నది. మా భద్రాచలము ఏరియాలో కూడ ఈ పొగాకును పండిస్తున్నారు. వారివద్దనుంచి

కూడ పుల్లరికూపులు చాలా తీస్తున్నారు. అవి confirm చేస్తామని ప్రశ్నల సందర్భములలో మంత్రిగారు చెప్పారు. అవి ఇంతవరకు confirm కాలేదు. అది ఆఖరుకు బుట్టదాఖలు అయినట్లుగా ఉన్నది. ఈ బడ్జెటు సెషను ప్రారంభం అయ్యేదాక నేను మా ప్రాంతములోనే ఉన్నాను. అప్పటివరకు confirm చేయ లేదు. ఆ ప్రాంతము ఇక్కడికి సుమారు రెండు మూడు వందల మైళ్ళ దూరము ఉన్నది అంత దూరమునుండి వాళ్ళు ఇంత దూరము మంత్రిగారివద్దకు వచ్చి ఆర్డర్లు తెచ్చుకోటానికి అవసరము ఏమివచ్చింది ? అలాంటప్పుడు అక్కడ ఉన్న ఆఫీసర్లే ఎందువల్ల శ్రద్ధతీసుకోకూడదు ? అలాగైతే ప్రభుత్వములో influence లేనివారు, తెలివిలేని అమాయకుల విషయము ఏమిటి ? ఇలాంటి అవకతవకలు జరగకుండా సరైన instructions యిచ్చి, వాటిని ఉద్యోగస్థులు సక్రమముగ ఆచరించేటట్లు చేయవలెనని కోరుతున్నాను. ముఖ్యంగా మా ఏజన్సీ ప్రాంత ములలో సామాన్యముగ జరిగే విషయములను గురించి మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను. ఏజన్సీ ప్రాంతాలలో plantation నాటటానికి అడవులు కొట్టటానికి కోయజాతివారిని, వ్యవసాయముమీద జీవించేవారిని అటవీశాఖ ఉద్యోగస్థులు నిర్బంధముగ తీసుకునివెళ్ళి వాళ్ళ పనులు చేయించుకుంటు న్నారు. "మేము రాము, మాకు పనులు ఉన్నవి" అని అంటే, కొట్టి తీసుకుని వెళ్ళుతున్నారు. అక్కడికి పోకపోతే, పోనివారిమీద ఏదో రకమైన కేసుపెట్టి బాధిస్తున్నారు. అందువల్ల వాళ్ళ పనులు మానుకుని అయినా సామాన్యముగ ప్రతి దినము పోవలసివస్తున్నది. వాళ్ళు చాలా పేదవాళ్ళు. వ్యవసాయము చేసుకుంటేనే గాని వారికి జీవితములు వెళ్ళవు. అలాంటివారిని నిర్బంధముగ తీసుకునిపోతున్నారు. వాళ్ళు ఏమిచేయలేక, ఎది రించలేక లొంగిపోవలసివస్తున్నది. వాళ్ళు చాలా అమాయకప్రజలు కావడము వల్ల ఎప్పుడు ఏ కేసు పెట్టుతారో అని భయపడుతున్నారు. నిజానికి వాళ్ళను నిర్బంధముగ తీసుకునిపోవటానికి అధికార్లకు హక్కు ఏమి ఉన్నదని అడుగు తున్నారు. వాళ్ళను పిలుచుకొనిపోయి పనులు చేయించుకున్నప్పటికినీ, వాళ్ళకు కూలిఇవ్వరు. అధికారులు పెట్టేబాధలకు ఓర్చుకోలేక గడచిన నవంబరు నెల 10 వ తేదీనుంచి అనేక గ్రామాలవాళ్ళు సమ్మెచేసి, వారు పనులుచేయటానికి నిరాక రించారు. వారికి పనులులేని కాలములో మాత్రమే వచ్చి పనిచేస్తాము, పనులు ఉన్న కాలములో రావటానికి వీలులేదు అని చెబుతున్నారు. నేను ఈ సంగతి తెలిసి ఫారెస్టు అధికార్లను అడిగితే, మమ్ములను ఏమిచేయమంటారు ? ఈ పనులు చేయించమని పైనుంచి ఆర్డర్లు వస్తున్నవి. అందువల్ల కోయవాళ్ళు తప్ప మాకు ఇతర మనుష్యులు దొరకరు. అందువల్ల యీ పనులు చేయించవలసి వస్తున్నది. చేయించకపోతే మాకు మాట వస్తుందని, మేము వీళ్ళను తీసుకునిపోయి ఆ పనులు పూర్తి చేయిస్తామన్నారు. నిర్బంధము చేస్తే తప్ప వాళ్ళు భయపడి

రాకుండా ఉన్నారనికూడ అన్నారు. అధికార్లు చెప్పినమాట నిజము కావచ్చు. ఉదాహరణ చెబుతాను. రామచంద్రపురం రేంజిలో ఒక కేసు పెట్టారు. అక్కడ ఉన్నవాళ్ళు కోయరైతులు. కల్లు గీచుకోటానికి వాళ్ళు కుండలు కొనలేక వెదురు గొట్టములు, బాగా లావుగా ఉండేవిచూచి తయారు చేసుకుని, కల్లు దింపుకొని అమ్ముకుంటున్నారు. వెదురు కొట్టుకున్నారని వారిపైన కేసు పెట్టారు. అడవిలో ఉండేవాళ్ళు, అడవి జాతివారు. అడవిలో బొంగులు కొట్టుకొనకపోతే, పేదవాళ్ళు కాబట్టి వారు కుండలు ఒక్కొక్కటి నాలుగు అణాలు పెట్టి కొనలేక, బొంగులు ఉపయోగించుకుంటూంటే, వాళ్ళు కేసులు పెట్టడము ఎంత అన్యాయమో ఆలోచించండి. నేను ఒక్కసూచన చేయదలచాను; మంత్రిగారు ఆమోదిస్తారనుకుంటాను. Highways Department లోను, Railway లోను Gang Coolies ఉన్నట్లుగా, వీళ్లనుకూడ అక్కడక్కడ Gang Coolies గా, అక్కడక్కడ centres పెట్టి, నియమించినట్లైతే ఫారెస్టుపనులు తేలికగా ఎప్పుడుకావాలంటే అప్పుడు చేయించుకోవచ్చు. ఫారెస్టు అధికార్లు ఎప్పుడుపిలిస్తే అప్పుడు వారివల్ల పనులు చేయించుకోవచ్చు. మంత్రిగారు ఈ సూచనగురించి ఆలోచించి అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. ఇక మీదటనుంచిఐనా వాళ్ళను నిర్బంధముగ పిలుచుకునిపోయి పనులుచేయించుకోవద్దని instructions పంపవలసిందిగా కోరుతున్నాను. వారిచేత పనులు చేయించుకోవచ్చు కూలి యివ్వవచ్చుగాని, నిర్బంధముచేసి తీసుకుని వెళ్ళటానికి హక్కులేదు అని అంటున్నాను. వాళ్ళచేత చేయించుకునే పనులు వివిధరకాలుగా ఉన్నవి. ఉదయమునుంచి సాయంత్రమువరకు పనిచేయాలి. ముష్టికాయలు ఏరాలి, Teak plantation చేయాలి. Teak seeds ఏరాలి. ఉస్తిగింజలు ఏరాలి. యూకలిప్టస్ చెట్లు నాటాలి. నారు పెంచాలి మొలచిన మొక్కలమధ్య కలుపు తీయాలి Reserve line పొడుగునా ఎప్పటి కప్పుడు line సవరించాలి. ఈ విధముగ అనేకరకమైన పనులు చేయాలి. ఇలాంటి పనులు ఎప్పటికప్పుడు చేస్తూ ఉండాలి గనుక Gang Cooly system ను introduceచేయడము మంచిది. అడవిప్రాంతములలో పూరి ఇళ్ళు తప్ప ఉండవు. ఇళ్ళుకప్పుకోటానికి గడ్డి అవసరం. ఆ గడ్డి తెచ్చుకోవాలంటే బండి ఒకటికి 10 అణాలు వస్తుంది. పర్మిటుకోసంపెట్టే కాగితంమీద రూపాయి స్టాంపు అంటించవలెనని అంటున్నారు. వాళ్ళకు వచ్చేది పది అణాలు అయితే, స్టాంపుకోసము రూపాయ స్టాంపుకొని అంటించవలెనట. వారి పేదతనముకు తోడు ఈ స్టాంపు ఖర్చుకూడ పెట్టారు. ఆ విధముగ స్టాంపు అంటించనవసరము లేకుండా చేయటానికి ఉత్తరువులు పంపవలసిందిగా కోరుతున్నాను. ఈ మధ్య ఫారెస్టు అధికార్లు కోయవాళ్ళచేత Timber నరికించడము, ఫారెస్టులో చెట్లు నరికించడము జరుగుతున్నది. దానివల్ల ఫారెస్టువారికి ఎంతో లాభము వస్తున్నదని వింటు

న్నాను. అంతటి లాభము వచ్చేటప్పుడు వాళ్ళకు కూలి అయినా సరిగా ఇవ్వరు. ఇదివరకు కంట్రాక్టుగా చెట్టుకు ఇంత అని ఇచ్చేవారు. ఇప్పుడు అదే టన రేటుక్రింద ఇస్తున్నారు. వాళ్ళు ఎక్కువ చెట్లు కొట్టి, ఎక్కువగ సంపాదించుకోటానికి వీలుంటుంది. చెట్టు ఒకటింటికి ఎంతసేపులో కొట్టగలడో చూద్దాము. దానిని ప్రాతిపదికగా పెట్టుకుని రేటును నిర్ణయించటానికి వాళ్ళకు తెలియకుండా హఠాత్తుగా D. F. O. గారు, Ranger వెళ్ళి వాళ్ళను పిలుచుకునిపోయి ఒక చెట్టు కొట్టించారు. అధికార్లు సంతోషిస్తారని అతడు తొందరగా నరికివేసినాడు. అన్ని చెట్లు అదే టైములో కొట్టగలరని వారి కష్టమునకు చాలినంత రేటు fix చేయకుండా, చాలా తక్కువరేటు fix చేసి ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయము. కొంతమంది దగ్గరచెట్లు తొందరగ నరకగలుగుతారు. దూరముచెట్లు ఉంటే, అవికూడ రెండు, మూడు మైళ్ళ దూరములో ఉంటే, అవి త్వరగా నరకలేరు కాబట్టి వారికి కష్టమునకు తగిన రేటు చొప్పున ఇవ్వాలంటున్నాను. ఒక్కొక్కప్పుడు వాళ్ళు చెట్లుకొట్టి దినమునకు 2, 3 రూపాయలుకూడ సంపాదించుకో గలవాళ్ళు ఉన్నారు. అట్లా కాకుండా రోజుకు 8 న. పై. రేటు ఏర్పాటు చేశారు. ఈ రేటు గిట్టుబాటు కాదు. Rates Control చేయటానికి చూస్తున్నారు. Rate ను Control చేయటానికి అధికార్లకు అధికారము లేదు. కనీసము ఇదివరకు ఇస్తూన్న 12 న. పై. రేటు చొప్పున ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

తరువాత మరొక విషయము ఉన్నది. అడవిప్రాంతములో పూరియిళ్ళు తప్ప పెద్దపెద్ద మేడలు, మిద్దెలు ఉండవు. అడవిలోనుంచి కఱ్ఱలు కొట్టుకుని ఇళ్ళు కట్టుకోవాలి. ఈ మధ్య unclassified గా ఉన్నదానిని classify చేశారు. దానివల్ల వాళ్లు చాలా బాధపడుతున్నారు. అందువల్ల ఇదివరకు మాదిరిగా unclassified గానే ఉంచమని కోరుతున్నాను.

శ్రీ ఎం. పళ్ళంరాజు : గౌరవసభ్యులు చెప్పేది గిరిజనుల విషయమా? లేక హరిజనులు, ఇతర కులములవారి సంగతికూడానా?

శ్రీ మహమ్మద్ తహశీల్ : గిరిజనుల విషయమే చెబుతున్నాను. కాని ఇతరులుకూడా పేదవారే గనుక, వారికికూడ యిది apply చేయాలనే మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. పళ్ళంరాజు : గిరిజనులు అయితే free గానే తెచ్చుకోవచ్చు, ఇతరులు అయితే డబ్బు కొద్దిగానైనా కట్టాలి.

శ్రీ మహమ్మద్ తహశీల్ : అధ్యక్షా, ఈ విషయము ఒక్క చెర్ల ప్రాంతమువారికి కూడ apply అవుతుంది. ఏజన్సీప్రజలందరి విషయము

చెబుతున్నాను. ఇదివరకు ఆ ప్రాంతపు ప్రజలకు అలాంటి సౌకర్యాలు యిచ్చేవారు. ఇటీవలనే దానిని తీసివేశారు. ఆ ప్రాంతములో ఉన్నవారు చాలా పేదవారు. వారు అందరు వెనుకబడినజాతికి చెందినవారే. అక్కడ సుమారు నూరురూపాయలు ఖర్చుచేస్తేనేగాని ఒక గుడిసె తయారుకాదు. వారు అంత డబ్బుపెట్టి ఇల్లు కట్టుకోలేరు. అందువల్ల గిరిజనులకు ఇచ్చే facilities ఇతరులకు కూడ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. వారు కోరే కలప ఏమిటంటే, చెన్నంగి, చిరుమాను, చంద్ర, కొరిసె, తెల్లమద్ది, విప్ప, వేప, నేరేడు, సోమి, కొండ తంగేడు, తునికి వీటన్నింటికి unclassified గా declare చేయాలంటున్నాను. చిరుమాను ఎందుకు పనికిరానిది. దానిని ఎందువల్ల classified గా declare చేశారో తెలియదు. ప్రభుత్వము ఈ విషయములో శ్రద్ధ తీసుకుని ఉత్తరువులు పంపుతారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ జి. గంగారెడ్డి (మథోల్) : అధ్యక్షా, అటవీశాఖనుగురించి మంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. మన రాష్ట్రములో ఎన్నోచోట్లలో అడవులు ఉంటున్నవి. అడవులమధ్య అక్కడక్కడ పేదవాళ్లు దున్నుకుని జీవిస్తున్నారు. ప్రభుత్వమువారు ఆక్షేపణచేసి వారిని తొలగిస్తున్నారు. అక్కడ చెట్లు చేమలు మొలవకపోవడమువల్ల, వ్యవసాయమునకు లాయకీగా ఉన్నందువల్ల, దున్నుకుంటున్నాము. మాకు ఆ భూమిని పట్టాకు యివ్వమని దున్నుకునేవారు అడుగుతున్నారు. కాని ప్రభుత్వము ఒప్పుకోవడములేదు. అలాంటిచోట్లలోకూడ చెట్లు పెంచి అడవిని వృద్ధిచేయాలని ప్రభుత్వము అనుకుంటున్నప్పుడు, ప్రభుత్వము reserve చేయవలెనన్న ప్రాంతము నంతటిలో ఎక్కడెక్కడ చెట్లు మొలవడములేదో ఆ చోట్లలో ముందు సర్వే చేయించవలెనని సలహా యిస్తున్నాను. చెట్లు మొలవనిచోట్లలో వ్యవసాయము చేసుకోనివ్వమని పేదప్రజలు అంటున్నారు. ఆ భూమిలో అడుగున రాయిఉండి పైన మట్టిఉండి ఉండవచ్చు. లేకపోతే మరొకకారణముగా అక్కడ చెట్లు కొట్టుకుని పోయినందున మరల మొలిచిఉండకపోవచ్చు. కాబట్టి చెట్లు మొలవని కారణములు ఏమిటోగూడ దర్యాప్తు చేయించవలెనని కోరుతున్నాను. ఒకవేళ ఆ భూమిలో చెట్లు మొలవవు, వ్యవసాయమునకు యివ్వవచ్చు అని ప్రభుత్వము నిర్ణయించేటట్లయితే, వ్యవసాయమునకు యిచ్చి ప్రభుత్వమునకు ఆదాయము సంపాదించవచ్చు. కాబట్టి ఆ అడవిప్రాంతములో ఎక్కడెక్కడ చెట్లు మొలవవో అక్కడ సర్వే చేయించడము, చెట్లు సంఖ్య ఎంత, ఏఏ రకము ఇలాంటివి details అన్నీ సేకరించాలని అంటున్నాను.

తరువాత మా తెలంగాణాకు సంబంధించిన అడవుల విషయము నాకు తెలిసినంతవరకు మనవిచేస్తాను. అడవులలో చౌకీదారు అని ప్రభుత్వముచే

నియమింపబడి అడవులలో చెట్లు కొట్టుకొనిపోకుండా కాపాడటానికి చౌకీదార్లు ఉన్నారు. ఈ చౌకీదారుడు చాటుగా ఇద్దరు పిల్లచౌకీదార్లను పెట్టుకుంటాడు. తన తరఫున చాటుగా డబ్బు వసూలుచేయటానికి ఆ పిల్లలను ఉపయోగిస్తూ ఉంటాడు. ఏదైనా పిటిషను, enquiry వస్తే, తమ తీసుకున్నట్లు రుజువు కాకుండా ఉండటానికి, తప్పించుకోటానికి ఈలాంటి విధానము అవలంబిస్తూ ఉంటాడు. ఈ విధముగ అడవులలోని కట్టె, కంప కొట్టుకొనిపోవడము జరుగుతున్నది. ఈవిధముగ జరుగుతూంటే, అడవి వృద్ధికావాలంటే ఎట్లా పెరుగుతుంది? ప్రభుత్వమునుంచి జీతం తీసుకుంటున్న చౌకీదారు ఈవిధముగ అడవిని కాపాడుతూ ఉంటాడు. ఈ చౌకీదారుకు అడవిలో ఎక్కడెక్కడ ఏఏ చెట్లు ఉన్నదో కూడ తెలియదు. చాటుగా డబ్బు వసూలుచేసుకోవడముతప్ప మరి దేనికి లేదు. ఈ పిల్ల చౌకీదార్లు బండికి రెండు రూపాయలు చొప్పున వసూలు చేసి పెట్టుతూ ఉంటారు. పై అధికార్లు అడుగుతారని, ఏదో కొంత అయినా లెక్కలు చూపించవలెను గనుక, దినమునకు ఒకటి, రెండు బండ్లు వచ్చినట్లుగా లెక్కలు వ్రాస్తూంటాడు. ఈ చౌకీదారుని ద్వారానే డబ్బు సంపాదించడము అధికార్లు పంచుకోవడము జరుగుతున్నది.

ఒక గౌ. సభ్యుడు : చౌకీదారు అడవి రక్షకుడా? లేక అడవి భక్షకుడా?

శ్రీ జి. గంగారెడ్డి : అడవిపోషకుడనే పేరు. ఈ విధముగ అడవిని కాపాడడము జరుగుతున్నది. ఎవరైనా చాటుగా పోయి చూస్తే వాళ్ళు చేసే అక్రమాలు అన్నీ బైటికి వస్తాయి. అడవికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామముల రైతులకు వ్యవసాయపనిముట్లు కావాలన్నా, కట్టె, కంపా కావాలంటే, అడవి శాఖాధికార్లకు దరఖాస్తు చేయాలి. వారి అనుమతి వచ్చినతరువాత, కొట్టుకొనిపోవాలి. ఇంతపని జరగటానికి ఆలస్యము అవుతుంది గనుక ఈ చౌకీదారునిద్వారా పనులు జరిగిపోతూ ఉంటాయి. అడవికి సంబంధించినంత వరకు, ఏగుత్తదారునికైనాగాని, రైతులకైనాగాని అడవిలో చెట్టు చేమ, కట్టె కంప కొట్టుకోమని అనుమతియిస్తే, దాని ప్రకారమే జరగవు. కానూన్‌లో ఉన్న షరతులు వేరు. జరిగే పనులు వేరు. కానూన్‌లో ఉన్న ప్రకారము అమలు జరగడములేదు. కాబట్టి అడవుల రక్షణ సరిగా జరుగుతున్నదా అని ఆలోచిస్తే, అది సరిగా జరగడములేదనే చెప్పవలసి యున్నది. మరొక విషయము మనవిచేస్తున్నాను. అడవులలో మేకలు మేయనివ్వకూడదు. మేయనిస్తే అడవులు చెడిపోతవి, అడవులు పెరగవు అని ఉద్దేశ్యముతో ప్రభుత్వము అడవులలో మేకలను మేయనివ్వకుండా ఉత్తరువులు ప్రభుత్వము ఇచ్చింది. ఇది తప్పు అభిప్రాయమని అంటున్నాను. అడవు

లకు చుట్టుప్రక్కన ఉన్న గ్రామాలలో సర్వసాధారణముగ మేకలను అడవులలోనే మేపుతూ ఉంటారు. అడవి చౌకీదారుకి లంచము యిచ్చి అడవులలో మేపుతూ ఉంటారు. మేకలను అడవులలో మేపటానికి తీసుకుని వెళ్ళి అధికార్లు వెళ్ళిన సమయములో వాళ్ళు ఆ మేకలను ప్రక్కన ఎక్కడికో తీసుకుని వరుండబెట్టుతారు. అధికార్లతో ఎవరైనా మావంటివారు వెళ్ళి చెబితే, ఇదేమి అన్యాయము అని అంటే, ఆ అధికార్లు ఏ జీపులోనో వెళ్ళి తనిఖీచేయగా, ఇంతలోకి వాళ్ళలోవాళ్ళు తెలుసుకొని ఆ మేకలను ప్రక్క దిబ్బన మేయించడము చేస్తూ ఉంటారు. అధికార్లు వెళ్ళి ఎక్కడ మేపుతున్నావు అని అడిగితే, ఈ దిబ్బమీద మేపుతున్నానని చెబుతాడు. కాని నిజముగ మేసేది ఆ అడవిలోనే. మేకలు అడవులలో తప్ప మేయవు. మేకలవల్ల అడవులు చెడుతాయి అనడం పొరబాటు. మేకలు మన దేశమునకు ఎంతో ఉపయోగకరముగ నున్నవి. మేకపాలు త్రాగుటకు, యింకా తినుపదార్థములకు ఉపయోగించబడుతున్నవి. తరువాత మేకల ఎరువు రైతులు పొలములలో వేస్తారు మేకలు మాంసమునకు, తోలు చెప్పులు వగైరాలు— ఈ విధముగ ఎన్నో విధములుగ ఉపయోగపడుతున్న జంతువు. దేశములో పశుసంపద ఏ విధముగ ఉపయోగిస్తున్నవో అదేవిధముగ మేకలుకూడ ఉపయోగపడుతున్నవి. గాంధీగారివంటి మహాత్ముడు మేకపాలు త్రాగేవారు. అలాంటప్పుడు మేకలు ఎక్కడ మేయగలవు? వాటియొక్క ఉపయోగము మనకు కావాలి. అయితే, అవి మేయటానికి అడవులలో మేయకూడదు అంటే అవి ఎక్కడ మేయవలెనో చెప్పమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మేకలు అక్కరలేదు అంటే, గాంధీగారితోబాటు వీటికికూడ స్వస్తి చెప్పవలసియుండెను. అలాగైతే ఇన్నాళ్ళు ఎందువల్ల ప్రభుత్వము ఊరుకున్నది? ఒక్కొక్క అడవిలోనికి పోయి చూస్తే గుత్తదారుడు అడవి కొట్టకుండా ఉంటాడు. దానిని cooping చేస్తారట ఎక్కడో ఒకచోట అడవి కాలిందని తెలిస్తే, అది ఏదో కారణమువల్ల కాలివుంటుందని తప్పు రిపోర్టులు అధికార్లు పంపిస్తారు. మొత్తముమీద అడవుల పరిపాలన ఏమాత్రము తృప్తికరముగ లేదు. ఆనాడు ఒక్క నైజాముప్రభుత్వములో ఒక్కరే రాజ్యము పలినప్పుడు ఏ లంచములు తీసుకున్నా, ఒక్కరే తీసుకునేవారు. ఇప్పుడు ప్రజారాజ్యము జరుగుతున్నది గనుక నూరుమంది పాలిస్తున్నారు. అప్పుడు అన్యాయపుపాలన ఒకవంతు ఉంటే, ఇప్పుడు దానికి నూరురెట్లుగా జరుగుతున్నది. అంటే ప్రజాప్రభుత్వముక్రింద ఈ అడవుల పరిపాలన అంత అధ్వాన్నపు స్థితికి వచ్చిందని చెప్పటానికి విచారపడుతున్నాను. ప్రజారాజ్యముకంటే ఒక్కరి రాజ్యము క్రింద ఉంటేనే మెరుగు అని అనిపిస్తున్నది. ఇలాంటి అన్యాయనులు ఎక్కడ చూడలేదు. కాబట్టి ఈ విషయములో మంత్రిగారు తగు శ్రద్ధ వహించి, అడవులు నాశనము కాకుండా చూస్తారని ఆశిస్తున్నాను.

పూర్వపు నైజాము ప్రభుత్వము ఉన్నప్పుడే ఈ జడవులు ఎంతో బాగా పెరిగియుండేవి బహుజాగ్రతగా భద్రపరచబడినవి. ఇప్పుడు ఎవరికి అందినంతవరకు, కలపగాని, కట్టెగాని, కొట్టుకునిపోవడం జరుగుతున్నది. ఆనాడు ఎంతో భద్రముగ జరిగిన పరిపాలన మరల మనము కళ్ళతో చూస్తామా అని అనిపిస్తున్నది.

తరువాత మత్స్యసంపదను వెంపొందింపజేయాలి. పశువుల సంపద వృద్ధిచేయాలని మన ప్రభుత్వము ఎంతో ప్రచారము చేయిస్తూన్నది. విదేశములనుంచి మంచిమంచి చేపలను తెచ్చి యిక్కడ చేపలతో cross చేయించితే మంచి రకపు చేపలు పెరుగుతాయని, ద్రవ్యము ఖర్చుచేస్తున్నారు. ఈలాంటి Technical Advice ను అధారముగ తీసుకుని ప్రభుత్వము కృషిచేస్తున్నది. అదేవిధముగ మంచి మేలురకపు ఆబోతులనుకూడ విదేశములనుంచి ఇతర ప్రాంతములనుంచి తీసుకుని వచ్చి మనకు యిక్కడ ఉన్న గోవులతో cross చేయిస్తే మంచి పుష్టికరమయిన పశువులు పుట్టగలవు అని అభిప్రాయ పడుతున్నాను. అలాగే మనుష్యుల విషయములోకూడ విదేశములలో ఉన్న మంచి తెలివిగలవారిని, మేధావులను, డబ్బు పెట్టి కొనుక్కొనివచ్చి, మన దేశములో ఎందువల్ల cross చేయించకూడదు ? ప్రభుత్వానికి ఈలాంటి ప్రయత్నము చేయటానికి అభ్యంతరము ఉంటుందా అని నాకు అనుమానముగ ఉన్నది. ప్రభుత్వమునకు ఇష్టమైతే మనుష్యులను కూడ కొనితెచ్చి cross చేయించడము మంచిదేమో ఆలోచించమని అంటున్నాను. దీనికి ఇష్టపడకపోతే చేపలను కొనడము ఎందుకు ? కాబట్టి ఈలాంటి ప్రయత్నములమీద ప్రభుత్వముయొక్క ధనము ఖర్చుచేయడము చాలా తెలివిహీనమైన పనే అని నా అభిప్రాయము. నా అభిప్రాయములో ఏ దేశములో పెరగవలసిన సంపద, పశువులు గాని, చేపలు గాని, మనుష్యులు గాని ఆ యా శీతోష్ణస్థితికి సరిపోయేటట్టు పెరుగుతాయి గనుక చేపలమీద వ్యయముచేయుట మంచిది కాదు. మన దేశములోని చేపల సంపదను ఆ విధముగ విదేశములలో ఉన్న మేలురకపు చేపలద్వారా వృద్ధిచెందించాలని ప్రభుత్వము అనుకుంటే, ఇక మానవజాతికి కూడ అలాంటి మార్గము కనిపెట్టినట్లయితే, ఆ విధముగనైనా మన దేశమునకు మేలు కలుగుతుందేమోనని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*Temporary Chairman (Sri P. Narasinga Rao)* : I now adjourn the House to 8-30 a. m. on Tuesday the 8th March 1960.

*(The House then adjourned till Half Past Eight of the clock on Tuesday, the 8th March, 1960.)*

*

## APPENDIX

*Sri M. Pallam Raju*: Mr. Speaker,

I rise to present the demand under grant No. IV Forests.

Andhra Pradesh is essentially an Agricultural State. It is needless to over emphasise the beneficial effects of Forests on the agrarian as well as agronomic economies of a Country. Not only do the forests prevent the huge reservoirs from being silted up; they also safeguard the fertility and moisture of the agricultural soil and check the dangers of erosion and shifting sands which occur in areas bereft of tree growth. By the systematic management and exploiltation of forests, the demands for fuel and timber are met and the grazing needs of the cattle are also fulfiled.

The National Forest Policy evolved by Government of India prescribes that 33⅓ percent of the total land area should be under forests. The total area of our State is 1,06,975 Square miles of which an area of 24,617 Sq. miles is under Forests. Thus the forests constitute, aboutx 23% of the total area of the State as against 33⅓% prescribed in the National Forest Policy. It is thefefore the aim of our Government of Andhra Pradesh, to adopt the policy laid down by the Government of India and to strive the increase the forest area in the state to come to the target fixed by the National Forest Policy.

With the abolition of the Zamindaris and Jagirs and the restoration of Panchayat Forests to the Forest Department, large tacts of maltreated and recklessly exploited forests have come under the control of the Forest Department, and it has become the task of the Government to rehabilitate these Forests. The preliminaries for the reservation of these areas namely demarcation, settlement, and survey of the areas are under progress by the Special Parties appointed for the purpose and the areas will be ultimately added to the Reserved Forests of the State.

*Systematic Management :*

The policy of the Government is to work the Forests to the best advantage of the community subject, however, to the silicultural principles. Attempts are continued to increase the potential value of the Forests by bringing suitable areas under teak. In coastal forest divisions, large scale planting of Causarina and Cashew is continued. The Reserve Forests, the Ex-panchayat Forests, the Ex-estate and Ex-Jagir Forests are continued to be managed under regular working plans and working schemes.

The cry for Forest land and agitation for dis-reservation for agriculture is ever on the increase. However the Government are considering the question of assignment of lands under cultivation in the ex-panchayat and ex-Estate Forests in all genuine cases.

*Our Forests and their Exploitation :*

The Forests in Srikakulam, Visakhapatnam, East Godavari, West Godavari, Kurnool, Adilabad, Khammam, Karimnagar, Nizamabad and Warangal Districts contain mainly timber. In Rayalaseema where the rainfall varies from 20″ to 30″, the Forests are capable of producing only fuel and small agricultural implements and provide grazing ground for the cattle. Teak, Maddi, Red sanders, and Sandalwood and other important species occur in our forests. Besides these bamboo is found in plenty. The Forests also contain important Minor Forest Produce like Tooki leaves, Soapnuts, Tamarind, Myrobalans and Tan-barks. The exploitation of the Forests is generally through the agency of the Contractors who buy timber, fuel and bamboo and Minor Forest Produce Coupes. Besides this, the Forest Department have taken up the following schemes departmentally to meet the demands for timber from the Railways, Post and Telegraphs, Department, Electricity Department and to supply bamboos for the manufacture of paper by the Andhra Paper Mills.

(i) Departmental extraction and sale of timber in Godavari Lower and Upper Divisions.

(ii) Departmental extraction and supply of bamboos to Andhra Paper Mills, Rajahmundry, from the Forests of Godavari Upper and Lower Divisions.

(iii) Departmental extraction and sale of timber in Jannaram Range of Mancherial Division of Adilabad District.

(iv) Departmental working of timber in Warangal Division.

(v) Departmental working of Casuarina coupes in Guntur Division.

(vi) Departmental collection and sale of soapnuts in Guntur and Kurnool Districts.

(vii) Departmental extraction of sandal in Chittoor, Anantapur, Giddalur and Tandur Division.

Through these Commercial undertakings the department has secured about 15 lakhs of additional revenue to the State. The total out turn of timber from the Forests under the control of the Forest Department per annum is 32,36,202 Cft. and 27,73,316 Cft. of fuel. The annual revenue during 1958-59 was 274 lakhs and the estimate of revenue during 1959-60 is 271 lakhs. The estimated revenue for 1960-61 is 267 lakhs. The detailed statement of revenue and expenditure for the years 1957-58, 1958-59, 1959-60 and 1960-61 is appended. It as the aim of the department to get sustained yield of revenue and to increase it in all possible ways without depleting the growing stock. This is possible only through the improvement of the quality and quantity of the crop. Systematic management and and scientific treatment are the objectives of the Working Plans. Such Working Plans cover already an area of 18,508 sq. miles roughly about 2/3 Forest area and the remaining area will be brought under proper working plans in due course.

*Measures taken to increase the revenue and achievements during the last year and proposals:*

The existing inferior types of forest area are being improved by introducing more valuable species and new forests are created by Forest regeneration operations undertaken in several divisions. The following are some of the very important species regenerated in the forests:

*Teak:*

An area of 1,200 acres is planted with teak annually in different districts of the State.

*Casuarina*:

An area of 1500 acres is planted annually in coastal districts of the State. During 1959-60 an additional area of 359 acres is being planted in Nellore North and South Divisions this bringing the total area regenerated with Casuarina to 1859 acres during the year.

*Cashewnut*:

Cashewnut is a dollar earner An area of 5000 acres was planted with cashew during 1958-59. During 1959-60 an area of about 9400 is planted and the plantation raised during the previous years have been maintained. Thus the total area regnerated with cashewnut plantations is 23,400 acres.

The plantations of 1957-58 are expected to begin yield in fruit from 1960 onwards and fetch and estimated revenue of Re. 1 lakh. Thus all the subsequent plantations also begin to yield in their fourth year and add to the revenues of the State.

*Eucalyptus*:

This very important fast growing fuel species is being raised in Chittoor West and Godavari Lower Division. An area of 272 acres was planted with Eucalyptus during 1958-59. It is porposed to undertake large scale regeneration of this species round about Hyderabad to meet the demand for fuel in the twin cities of Secunderabad and Hyderabad.

During 1959-60, an area of about 1000 acres is being raised with Eucalyptus and during 1960-61, 300 acres are proposed for planting in Nellore North and Nellore South Division.

The Department has also undertaken planting of Pine apple, Coffee, Pepper Wine, and other revenue fetching crops in the forests.

Afforestation of dry eroded lands is also being continued under Second Five Year Plan and an area of 2882 acres was taken up for afforestation with Miscellaneous species in Hyderabad, Tandur and Nalgonda Divisions during 1958-59.

A special Afforestation Division was created for afforestation of denuded hills outside Reserved

Forests in Andhra during 1959-60. 350 acres of denuded hills have been surveyed and taken up for clothing those with suitable tree species to prevent soil erosion and also preservation of fertility of the soil.

Besides the management of the Forests, as explained above, the Forest Department has also undertaken the improvement of communications in Agency areas and Nallamalies by laying out reads to open up these areas for exploitation under Second Five Year Plan. This acts as an ameliorative measure for the welfare of the hill tribes. The Construction of Quarters for subordinates in suitable places both in plain and agency areas has also been undertaken.

The Forest Department has also launched a new scheme for Establishment of Zoological Gardens at Hyderabad on most modern lines, for which a provision of Rs. 7.50 lakhs has been made for the current year and 3.00 lakhs for next year. A Director has been appointed with necessary staff in this regard and the scheme is in good progress.

*Activities Helpful to the Public : Hill tribes :*

The Hill tribes namely Chenchus, Koyas, Kondadoras, Ghonds and Yanadis that inhabit in our Forests are being taken care of by giving them various facilities like cultivation, timber and fuel for their domestic use and free grazing. The department has been incurring large expenditure on their rehabilitation every year. Forests provide grazing facilities to the cattle of the State on a nominal licence fee. Schools are run by the department to import education to the Chenchus boys. Bull loans are also given to them. Medical aid is also provided for them, by maintenance of a hospital at Pecheruvu and also by engaging a mobile medical van to visit the interior villages of Chenchus and attending the sick.

The Forest Department has undertaken the scheme of planting denuded hills is various districts of the State by contour trenching as an anit-erosion method. Ryots are given the concession of free removal of grass in head loads from the Forests. The concession of removal of green manure leaf from the reserved

forests is given at a nominal rate of 4 annas per cart load. The Government have also granted the concession of free removal of thorn material from the reserved forests throughout the state. To benefit the poor fuel sellers in the Estate areas the system of allowing them the removal of fuel in head loads and Kavadi loads from fuel coupes at 6 and 12 naya paisa respectively, is continued. Relief is provided to the poor victims of fire and flood by allowing them to remove building material from the forests.

*General:*

In an expanding economy the importance of Forests need not be over emphasised. They constitute the basis of the national wealth and they have therefore to be managed chiefly, in the interest of the nation as a whole and as such their organisation and development is one of the important functions of the Forest Department. In this regard, the basic policy is to attain national self sufficiency in the Forest resources. Forestry is a long term enterprise which the State only can undertake. The Forests constitute one of the main sources of income to the State Exchequer. A steady flow of funds is therefore essential to maintain the sustained forest operations and income therefrom. They have to be based on phased schemes which should not be underrated. Budget cut can therefore be made only at the expense and detriment to the continuity in Forest management.

As per the statement attached, the estimated revenue for 1960-61 is Rs. 2,67,00,000. The estimated revenue expenditure is 1,22,56,600. The percentage of expenditure against the Revenue is 45.25. According to the accepted principles in all the countries of the World 60% of the revenue is to go back to the Forest for all its protection, preservation, regeneration and development. As the percentage of expenditure is within the limit of 60% the department is fully justified for the estimated demand of Rs. 1,22,56,600. The demand may therefore please be voted.

# FOREST DEPARTMENT

## Statement of Revenue and Expenditure in "Andhra Pradesh Forest Department" for 1957—58 and 1958—59 and 1959—60.

| Year | Revenue Rs. | Expenditure Rs. | Percentage of Expenditure against the Revenue | Remarks |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1957-58 | 2,46,53,000 | 83,50,300 | 33.87 | According to the established and accepted principles in all Countries of the World 60% of the Revenue is to go back to the Forest in all its protection, preservation, regeneration and development The Department is fully justified for the expenditure shown in the statement. |
| 1958-59 | 2,74,07,500 | 93,36,500 | 34.06 | |
| 1959-60 | 2,70,84,000 | 1,15,77,600 | 42.75 (Revised Estimate) | |
| 1960-61 | 2,67,00,000 | 1,22,56,600 | 45.25 (Budget Estimate) | |